


జ్ఞాన యోగం

విచారణ

సకల సజ్జనానంద సద్గుణ సారం






సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

శ్రీగురుపరబ్రహ్మణేనమః

శ్రీకార్తవీర్యార్జునేనమః

సకలసజ్జనానంద సద్గుణసాగరము

ఇయ్యది

సంకీర్తన మనోరంజితం బగునట్లు

మలుగూరు

పాలపర్తి. శ్రీనివాసశాస్త్రులవారి పుత్రుడగు

వెంకటాద్రిశాస్త్రులచే

రచియింపబడి

పండితులచే పరిశోధితమై

శేషగూడు. ఎం. కృష్ణశాస్త్రులవారి సహాయముచే

మొదటి కూర్పు 2,000.

చెన్నపట్టణం.

సరస్వతీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1914

విషయసూచిక.





శ్రీరాములు.

సకల సజ్జనానంద సద్గుణసాగరము.

శ్లోకము॥ శ్రీరామంజనకాత్మజాకుచతటీ। శ్రీగంధపంకోల్లస।
ద్వక్షోవీథిముదారమాశ్రితముని ప్రాగమర్త్యవత్కల్పకం।
బ్రహ్మేశానముఖామరస్తుతమజం బ్రంహాండభాండాధిపం।
వందేంనలకన్యకానుతమహం వారాశిగర్వాపహం॥

ఓం బ్రహ్మణేనమః॥

(మనుష్యజన్మ).

శ్రీవిరాట్పురుషుడగు నారాయణుండు ప్రతియుగంబున దుష్టజన శిక్షణ శిష్టజన పరిపాలనార్థమై జననంబెత్తుట ఎల్లరకును దెల్లమె. వైకుంఠవాసుడగు దేవాదిదేవుండు జన్మములలో ఉత్తమంబగు మానుష జన్మంబునందే మహాసాహసకార్యములం జేసియున్నాడు.

మానుషజన్మములో సమానమైన జన్మములేదని ఎట్టి అసాధ్య కార్యములనైనను అవలీలగా సాధింపవచ్చునని జన్మములలో ఉత్తమంబైన ఈమానుష జన్మమే శ్రేష్టమైనదనియు, దేవత్వముచే రంభాది సురకామినులయందు సౌఖ్యమునొంది యాపుణ్యము సమసినమీదట పునః అధోగతిని పొందుదురనిన్నీ సమస్త పురాణములయందు జూచుటవల్లనట్టి మానవత్వమే మోక్షము నపేక్షించువారలకు ముఖ్యకారణము గదా. గోదాన,భూదాన హిరణ్యదాన అన్నదాన,అహింసాది సమస్తములగు పుణ్యకర్మలచె దేవత్వమును సాధింపవచ్చును. ఈశ్రేష్ఠమైన జన్మ

ములోపుల తనకుదేవుఁడు యిచ్చినంతలో బ్రాహ్మణులకు బ్రాహ్మణేతరులైనప్పటికినీ గుడ్డివాండ్లకును, కుంటివాండ్లకును, చాలాబీదవాండ్లకును, మూగివాండ్లే మొదలుగాఁగల పాత్రాపాత్ర వివేచనచేసి సత్పాత్రమును చూచి దానముచేయవలయును. ఇట్టిపాత్రాపాత్ర వివేచన మార్గము దెలిసి దానము చాయకుండుటన్నట్టి.

శ్లో॥ అదానదోషేణ భవేద్దరిద్రో దారిద్ర్యదోషేణ కరోతిపాపం।
పాపాతవశ్యంనరకంప్రయాతి పునర్దరిద్రో పునరేవపాపి।

(దారిద్ర్యదుఃఖం.)

మరియొక జన్మమునకు దరిద్రుఁడై పుట్టును. దరిద్రదోషముచే జీవహింసచేయుడము అబద్ధములు బల్కుడం పసులయొక్క మనస్సునొప్పించడం పరులసొమ్ము నపహరించడం, తప్పుసాక్ష్యము చెప్పడం, ఈ మొదలుగాఁగలిగిన పాపకార్యములుచేసి దేహావసానమందు మహారౌరవాది నరక మనుభవించి పూర్వజన్మ సంస్కారఫలముచేత పునః నరజన్మమెత్తినట్లైన దరిద్రుఁడై పుట్టును. మరియు పైవివరించిన పాపకార్యములఁజేయును. ఈలాగు పూర్ధ్వాధోలోకములలో పుట్టుట గిట్టుటయందు ఎడతెగనివారలై మహాకష్టముల ననుభవించుచున్నారు. ఇట్టి మహా పాపమైన దరిద్రము ననుభవించు పురుషునకు తల్లితండ్రులు. భార్యయు బిడ్డలు మిత్రులు బంధువులు సర్వులూశత్రువులుగా దోచుచుందురు. అట్టి దరిద్రపిశాచము పురుషునియందు ఆవరించిన.

శ్లో॥ దారిద్ర్యాధ్ధ్రియమేతి హ్రీపరిగతః సత్వాత్పరిభ్రశ్యతే।
నిస్సత్వఃపరిభూయతే పరిభవాన్నిర్వేదమాపద్యతే।
నిర్విణ్ణశ్శుచమేతిశోకనిహతో బుధ్యాపరిత్యజ్యతే।
నిర్బుద్ధిఃక్షయమేత్యహో నిధనతాసర్వాపదామాస్పదం॥

యెట్టిరూపవంతుణినైనను కమల్పివేసును. తనకు మిక్కిలి శత్రువునైనను నోరువిడచి అడుగున్నట్లుగా జేసును. బంధువులు మిత్రులుయొక్క గృహములకు వెళ్ళకుండాజేయును. సభలకు బోవు కుండుటజేయును. తానుకోరి కోర్కెలను విఫలముగాజేయును. ఇట్టి మహాశ్రేష్ఠమైన జన్మములో యీలాటి దరిద్రపిశాచముచేతిక్కి కష్టము నుభవించుట దుర్లభముగదా!

శ్లో॥ జంతూనాం నరజన్మదుర్లభం।

సమస్తమైన పిపీలికాది జంతుజన్మ లన్నిటిలో నరజన్మమతి దుర్లభంబుగదా, యిట్టిజన్మలో దేవుడు శిక్ష చేయవలయునని దలంచితే దరిద్రదేవతను అసన్నముగా జేయుటేచాలును అదియే భూలోక నరకం॥

ముందు వివరించియుండు దరిద్రావస్థ ననుభవించు జన్మములో పలనే తనకు దైవమిచ్చినంతలో దానధర్మ పరోపకారములజేయుచు,

శ్లో॥ మహతాపుణ్యపణ్యేన క్రీతేయం కాయనౌస్త్వయ।
పారం దుఃఖోదధేర్గంతుంతరయావన్న భిద్యతే॥

పుణ్యమనెడు గొప్పవెలబెట్టి యీదేహమను ఓడనుగొనిన నీవు అది నశింపక ముందే దుఃఖసాగరమును యీదిగట్టు చేరుము. యక్ష కిన్నరకింపురుష సురసిద్ధ సాధ్యనాగగరుడయక్ష పిశాచ యీజన్మముల వారికి మోక్ష మబ్బను ఇన్ని జన్మములలో మోక్షము గైకొనుటకై పడవవంటి నరజన్మమే శ్రేష్ఠమైనది. దారిద్ర్యమనుభవించువాడైనను తనకు దైవమిచ్చినదానిలో దానముచేసినట్లైన మరియొక జన్మమునకు పూర్వపుణ్యము రీతిగా ధనవంతుడై పుట్టుచున్నాడు. అప్పటిలో జ్ఞానమువహించి,

శ్లో॥ దాతృత్వంప్రియవక్తృత్వం ధీరత్వముచితజ్ఞతా।
అభ్యాసేనసలభ్యంతే చత్వారిస్సహజాగుణాః॥

అనురీతిగా దానము చేయడము. ప్రియమైనమాటలు. ధైర్యము. వుచితమైన దానిని తెలియడము యివిజన్యగుణములని చెప్పుచున్నది గాన దానముచేయుటలో వకరి ప్రోత్సాహమునకులోబడి యిచ్చుట గాక తన జన్యగుణముగా దాతృత్వమును వుంచుకొని, దానము, పరోపకారము, అహింస, సమస్త ప్రాణులయందును దయగలిగి యుంకుట ఇట్టివనుకు మరియొక జన్మమునకు మిక్కిలి ధనవంతుడై పుట్టుచున్నాడు అప్పటిలో,

శ్లో॥ అయశ్చణక చర్వణం ।
ఫణిఫణాన్మణేకర్షణం కరేణగిరితోలనం ।
జలనిధేః పదోల్లంఘనం నిశితఖడ్గసంస్పర్శనం ।
భవేత్సుకృతనామిదం నకృపణేన ధనస్యార్జనం ॥

ఉక్కుశెనిగలను నమలవచ్చును సర్పముతలనుండు మణిని తివ్వవచ్చును పర్వతమును అరచేతినవుంచుకొని తూకము చెప్పవచ్చును. సముద్రమును దాటవచ్చును. పదునైన కత్తిమీద చెయ్యివుంచి బలముగా రాకవచ్చును. ఇవి యెంతకష్టమైనను మహాత్ములైనను కృపణునిచే ధనము తివ్వడము చాలాకష్టమని చెప్పియున్నారు గాన ఇట్టి లుబ్ధత్వమునకు మనస్సుచొరనీక దానము చేయవలయును. ధనవంతుడైనవాడు దానముచేయకుండిన,

శ్లో॥ చత్వారోధనదాయాదాః ధర్మాగ్నినృపతస్కరాః ।
జ్యేష్టభ్రాత్రవమానేన త్రయఃకుప్యంతి సోదరాః ॥

ధనమునకు సానుగున్యామైన నలుగురన్నదమ్ములుగలరు. అందులో జ్యేష్టభ్రాతయను ధర్మమునుయివ్వక అవమానించినట్టైన ముగ్గురకు తమ్ములు చాలావిసుకుచెంది, అగ్నిపడును, లేక రాజుపాలగును, లేక దొంగలు దోచెదరు, ఇది అనుభవసిద్ధము కాబట్టి ధనవంతుడైనవాడు.

దాన, ధర్మ, ధర్మోపనయన, కూప, తటాక, వన, అన్నఛత్రమే మొదలుగాగల పుణ్యకార్యములు జేయుచుండవలెను. అప్పటిలో ధనమువున్నదనే మదాంధత్వముచే, చెడుకార్యములు చేయక, వకరి మనస్సునొప్పించక, సర్వప్రాణులయందు దయకలిగి, వర్తించుచు, మదోన్మత్తుడై యుండక, స్త్రీలవల్లలో జిక్కక.

—: స్త్రీవిషయము, దూషణ. :—

శ్లో॥ వేధాద్వేధాభ్రమంచక్రే కాంతాసుకనకేషుచ
తాసుతేష్వప్యనాసక్తః సాక్షాద్భర్గోనరాకృతిః॥

బ్రహ్మ రెంటియందు మనుష్యులకు చాలాప్రేమవుండు నట్టుగా కల్పనచేశెను స్త్రీలయందు, బంగారునందు, రెంటియందు యవ్వనికి మమతలేదో వాడు సాక్షాత్ కైలాసవాసుడగు శంకరుడే భూలోకములో అవతరించినాడని తెలియవలయును. గాన స్త్రీలయందు ఆసక్తిలేక అరిషడ్వర్గములను జయించినట్టి యోగిపుంగవుడే స్త్రీలవలలో జిక్కనివాడు అట్టి యోగపుంగవునికి.

శ్లో॥ స్త్రీసాన్నిధ్యంవిరక్తానాం సతాంమరణసన్నిధిః।
మనఃక్షోభకరంతస్మాత్ తత్సాన్నిధ్యంవివర్జయేత్॥

విరక్తిమార్గము నవలంబించియుండు యోగులకు యవ్వనరూపవంతులగు స్త్రీలుదగ్గర చేరడము, సత్పురుషులైన వారలకు దుర్జనసహవాసము; మనస్సుకు చాలావ్యాకులము కలుగచేయుచున్నది. కాబట్టి విరక్తి మార్గము నవలంబించియుండు వారలకు స్త్రీలు శత్రువులు, విరక్తేతర పురుషులుకు స్త్రీలు మిత్రులాలంటె,

శ్లో॥ స్మితేనభావేనచలజ్జయాభిః పరాఙ్ముఖైరర్ధకటాక్షవీక్షణైః।
వచోభిరీర్ష్యాకలహేనలీలయా సమస్తభావైః ఖలుబంధనస్త్రియః॥

చిరునవ్వు హావభావవిలాసము, శిగ్గుగానటించుట, మంచిలీల, కడకంటిచూపు, సుగుణము, చిలుకుపలుకులు, అసూయ, కలహము, వీట్లచే అష్టాదశ విధములగు, హావభావ విలాసములచేత యెట్టివిరక్తునైనను వారివలలో జిక్కువేసుకొందురు. ఇప్పటిలో పురుషులు,

శ్లో॥ ప్రవృత్త్యేషుకిము త్తిమంమృగదృశః ప్రేమప్రసన్నంముఖం ।
ఘ్రాతివ్యేష్వపికింతదాస్యపవనః శ్రావ్యేషుకింతద్వచః ।
కింస్వాద్యేషుతదోష్ఠపల్లవరసః స్పృశ్యేషుకింతద్వపుః ।
ధ్యేయకింనవయౌవనంసహృదయైః సర్వత్రతద్విభ్రమాః ॥

అనురాగముతో యుక్తమైన, చంద్రబింబముతో సమానమగు, స్త్రీముఖము సమస్తవస్తువులలో జూడదగినకు యోగ్యమైనది, ముఖమారుతమేను వాసన వస్తువులలో ముఖ్యమైనది.

వ్యాఖ్యానం॥ నతుపునః స్త్ర ఘ్రాణేనాఘ్రాః పద్మినీజాతి స్త్రీతదాస్య గంధస్య. పద్మినీజాతి స్త్రీయొక్క ముఖమునుంచి పరిమళముతో యుక్తముగా నుండును. మదవతులయొక్క మృదుమధుర పదములే శ్రావ్యములనా నందించునవి. తొండపండునంటి పెదవియే రసములలో అమృతముగా వుండునది, మృదువగు సువర్ణచ్ఛాయగల స్త్రీ శరీరమే తాకుటకు యోగ్యమైనది, మంచి యౌవనవతురాలగు పువ్వుబోణిని ధ్యానించుటయే ధ్యానములలో ఆనందమును బుట్టించునట్టి ధ్యానము, రశికులైన పురుషులకు స్త్రీలయొక్క యవ్వనమే లజ్జగలుగు చేయునది. యీలాగు సర్వత్రా భ్రమించి రూపముగల సుందరీమణులతో సమానమైన వస్తువు జగత్తునందు లేదని భ్రమించి స్త్రీలవలలో జిక్కుబడుచుందురు.

శ్లో॥ వక్త్రంచంద్రవికాశిపంకజపరీ హాసంతమేలోచనే !
వర్ణస్స్వర్ణమపాకరిష్ణురళినీజిష్ణుః కచానాంచయః ।

వక్షోజావిభకుంభవిభ్రమహరా గుర్వీనితంబస్థలీ ।
వాచాంహారిచమార్దవంయువతిషు స్వాభావికంమండనం ॥

చంద్రునిబోలు ముఖమున్నా, కమలమువంటి కన్నులున్నా, బంగారుకాంతిగల దేహమున్నా, తుమ్మెదలవంటి కొప్పున్నా, యేనుగ కుంభములవంటి గొప్ప చన్నులున్నా, గుండ్రమగు గొప్పపిరుదులున్నా తేనెలొలుకు చిలుక పలుకులున్నా, కలస్త్రీ.

శ్లో॥ కుంకుమపంకకళంకితదేహా గౌరపయోధర కంపితహారా ।
నూపురహంసరణత్పదపద్మా కంనవశీకురుతే భువిరామా॥

కుంకుమ మొదలైన సుగంధ ద్రవ్యములచే అలంకరింపబడి నట్టిన్నీ వజ్రవైఢూర్య మాణిక్య మరకత గోమేధికంబులచే చెక్కబడిన కేయూరహారములు కుచకుంభములపై చలింపబడినట్టిన్నీ, గజ్జలందెలచే ఘల్లుఘల్లుమనెడి శబ్దముచే యుక్తమైన హంసవలె నడకకలిగి నట్టి స్త్రీరత్నము యవ్వనితానే మోహింపజేయను, ఇట్లు మోహింపజేసి నప్పటికిన్ని,

శ్లో॥ మధుతిష్ఠతి వాచియోషితాం హృదిహాలాహలమేవ కేవలం ।
అతఏవనిపీయ్యతేధరో హృదయంముష్టిభిరేవతాడ్యతే ॥

తేనెలొలుకు పలుకులచే అధరమునందు మధువుపుండును, హృదయమునందు విషము పదిలముగనుండును. కాబట్టి అధరమును పానముచేయుదురు, హృదయమును పిడికిట బొడుతురు ఇందుకై, స్త్రీల హృదయమందు విషముండుననియు, స్త్రీలను నమ్మకూడదనియు పూర్వీకులైన పెద్దలు గ్రంథములందు చాలాచెప్పి యున్నారు.

శ్లో॥ ఔదుంబరాణిపుష్పాణి శ్వేతవర్ణంచవాయసం ।
మత్స్యపాదంజలేపశ్యన్నారీహృదయం నపస్థితం ॥

వత్తిపువ్వునైనా జూడవచ్చును, తెల్లకాకినైనా వెదకికన వచ్చును, చాపలజాడ నీళ్ళలో కనిపెట్టవచ్చును. స్త్రీలయొక్క హృదయమును కనిపించుట చాలా అసాధ్యంబుగదా.

తే॥ గీ॥ ఒకనితోఁగూడిభాషింతురొక్కనుని ।
జూతురువిలాససంపదసొంపుగులుక ।
మరియునొక్కనిదలతురు మనసులోన ।
కూర్మిప్రియుడెవ్వడో ముద్దుగుమ్మలకును॥

ఒకనియందు మనస్సుచే మంచిమాటలాడు చుందురు, మరియొకని నిజూచుచుందురు, మనస్సున నొకని దలంచుచుందురు. కాబట్టి కురూపినైనను యంతనీచ జాతివానినైనూ మనస్సున దలంచకయుండరు వారికి ప్రియుడైన పురుషుడెవ్వడో తెలియదు.

శ్లో॥ స్మృతాభవతితాపాయ దృష్ట్వాచోన్మాదకారిణీ ।
స్పృష్టాభవతిమోహాయ సానామదయితాకథం ॥

మనస్సునదలంచిన మాత్రముననే తాపమును, చూడడముచేతనే ఉన్మాదమును, ముట్టిన మాత్రముచేతనే వ్యామోహమును కలుగుచున్నది యిట్టివనిత దయిత యట్టులాయె.

గీ॥ యంతలోనింతికన్నుల కెదుటనిలుచు ।
నంతలోనింపువాటించున మృతమట్లకాక ।
లోచనమార్గంబు కడచెనేని ।
గరళముదకంటె ప్రాణసంకటముజేయు ॥

మనస్సునదలంచుచున్న స్త్రీకంటికి గనుబడిన మాత్రముననే, అమృతమును త్రావినట్లుండును, కనుమరుగా యనేనివిషమును దాగిన దానికన్ననూ హెచ్చుగు ప్రాణసంకటము కల్గును.

ఆ॥ గీ॥ పడతియొక్క-దానిని విడిచియుంచుక ।
యమృతంబులేదు, భువివిషంబులేదు ।
అమృతలతనుబోలు ననురాగవతియైన ।
గాకమెలెగెనేని గరళవల్లి ॥

అబలతో సమాసమగు అమృతమూలేదు. విషమునూలేదు, పురుషునియందు స్త్రీ బద్ధానురాగయై యుండిన అమృతప్రాయమే, లేక వికటముగా నుండిన విషప్రాయము, స్త్రీపురుషుల వుభయమనుస్సులు గలసి మెలశియుండి: వుభయులకు మరివేరే అమృతము గావలెనా లేక, చాలాదినములు వకరిని వకరు విడువక అనురాగము కలవారలై యుండి కొన్నిదినంబులుకు వికటమువకరియందు గనుబడినదానితో సమాసమగు విషము వేరేత్రాగవలెనా అదియేచాలును యిట్టి పియ్యూషవిషముచేయుక్తలగు స్త్రీలనుచూచి.

శ్లో॥ విశ్వామిత్రపరాశరప్రభృతయో ర్వాతాంబుపర్ణాశనా ।
స్తేపి స్త్రీముఖపంకజం సులలితం దృష్ట్వైవమోహంగతాః ।
శాల్యాన్నంసఘృతం పయోదధియుతం యేభుంజతే మానవాః
తేషామింద్రియనిగ్రహోయదిభవేద్వింధ్యస్తరేత్సాగరే ॥

ఆకులలములు వాయూవే ఆహారముగాకలిగిన విశ్వామిత్ర పరాశరులు మొదలగు ఋషిశ్రేష్ఠులందరూ యవ్వనవంతులగు స్త్రీలను చూచిన మాత్రమునవే. తపస్సును విడనాడి. వారియొక్క- వలలోదగిలయున్నారు. యిట్టిమహాపురుషులే స్త్రీలవలలోజిక్కి-నపుడు. నెయ్యి పెరుగు పాలు మొదలుగాగల వీర్యవృద్ధి పదార్థము భుజించు మనుజులకు యట్లతానే కామోద్రేకము కలుగకయుండును అట్లు కామోద్రేకంబు కలుగకయుండిన వింధ్యపర్వతము సముద్రంబున దేలియాడదా. ఆకులలములు భక్షించుకొనియుండు మహాపురుషులే. స్త్రీల

వలలో జిక్కు-చున్నాను యికశాల్యాన్నము పాలు నెయ్యి భక్షించు మనుజులు స్త్రీలచేఁజిక్కు-ట హాస్యాస్పదమాయనా, పురుషులు స్త్రీల వలలో జిక్కు-కయుండరు. వింధ్యపరంతంబు సముద్రంబున దేలియాడదుగాన.

తే॥ గీ॥ తథ్యమువచింతు పక్షపాతమునుగాదు।
నిఖిల జగములయందిదినిక్కు-వంబు।
తోయ్యలులకన్న రమ్యవస్తువులు లేవు।
వారలేకష్టముల కెల్ల కారణములు.
స్త్రీలతో సమానమైన రమ్యవస్తువ యీపృథ్వియందు లేదు యీవస్తువకొరకై సమస్తకష్టములకు కాటపట్టె.

చ. తెలియకనాశ హేతువగు. తీవ్రతరానలకీలలోఁపలన్ ।
శలభముజొచ్చుగాక మరిచాలకమీనముగాలపుర్గొనన్ ।
గలపిశితంబుదామెసగుగాక యెరింగియు పిండదోహలవనితాసుఖంబు
విషనాశముమోహము తత్వమెట్టిదో.

నాశహేతువై జ్వాలలచే వెలుంగు అగ్నిలోబడి మిడతనశించు మాట్కి.. గాలముకొనను.దు మాంసముదినుటకై వచ్చి గాలముకొనకు జిక్కు-మీనముమాట్కి-ఁ జనులు స్త్రీలవలలోజిక్కి-నశింతురు, యీలాగు నశింతుమనే సంగతితెలసి తెలసి స్త్రీలను విషనాశమేమోహమనే తత్వ మెట్టిదో. తెలయుటకు అసాధ్యంబుగదా.

వృ॥ వురగముముట్టినాసటులకుర్విని వైద్యులుధర్మశీలురై ।
గరళమునెక్కు-డింతురధికంబుగ నాయతమేచకోత్పల ।
స్ఫురణవహించివక్రగతిబూనిన మానినిమాపుసోకినన్ ।
పురుషునకెందుమంత్రములనుపొందవుపొందనువైద్యులెవ్వరున్,

పాముకరచి విషమెక్కిన మనుజులకు లోకములో వైద్యులు విషమును దీసివేసి బ్రతికింతురు. కొనకంటిచే చూచిన తరుణీమణి చూపు సోకిన మాత్రముననే మోహమను విషమెక్కి. తెలవిమాలయున్న వారలకు మంత్రములుపని చెయ్యవు వైద్యులు సహాయేమియును జేయ జాలనుగాన కామముచే పరితపించు రోగులకు ఔషధములేదు హేసో దరులారా. పురుషులేనా కామముకలవారలు స్త్రీలు కామముకల వారు కారా. అనిన శరణాగత రక్షావ్రత దీక్షితులా హావధిసలనిచే కొరిదియుండు ధర్మజ భీమార్జున నకుల సహదేవులయొక్క ధర్మపత్ని యైన పరమ పతివ్రతాశిరోమణియగు ద్రౌపతియే వచించి యున్నది.

శ్లో॥ సుందరంపురుషందృష్ట్వా భ్రాతరంపితరంసుతం ।
యోనిర్ద్రవంతి నారీణాం సత్యం మే బ్రూహి కేశవ.

సుందర వంతుడగు పురుషుని చూచినమాత్రమునే అతడు అన్న, తండ్రి, కొమారుడు అయినా స్త్రీలకు వీర్యపై మనస్సు వికల్ప మొందుననీన్ని.

శ్లో॥ పంచమేపతయస్సంతి మహ్యాంషష్ఠోపిరోచతే
పురుషాణామభావేన సర్వనార్యఃపతివ్రతా ॥

నాకు అయిదుమంది భర్తలుండినప్పటికిన్ని, ఆరవవాని యందు నామనస్సు పోవుచున్నది, ఏవురు పతులుండునాకే యీలాగు కోర్కె వుండుటచేబట్టి లోకమందు వకవనితకు నొకభర్తయుండు కారణంవల్ల యింకయేలాగు బుద్ధియుండునో యోచించుడి అన్నట్లు పురుషాభావ ముచే స్త్రీలు పతివ్రతలుకాని మనశ్శుద్ధిచే పతివ్రతలేదని భావన. పురుషులు కొందరికి యీవిషయమందు అగౌరవమనే కారణముచేత నో, లేక భీతిచేతనో, సిగ్గుచేతనో, ధనములేని కారణంవల్లనో, పురుషాభావమునగా వగిసదిగాని పురుషులందు యీభావము లావరింప

బడ నప్పటిలో. పతివ్రతలు లేవు యిదిగాక స్త్రీలు మహామదాంధులు, పురుషునికన్నను హెచ్చైన కామము కలవారలు లజ్జలేనివారలు పరపురుషులయందు వారికి యిష్టము వుండినప్పటికిన్ని తమయిష్టము ను బయలుపరచక గంభీరముగా నుండువారలు పురుషునికి కొన్నివేళ లయందు అనానుమానమును గలుగచేయువారలు. పురుషుడు అన్నిదే శములలో మిత్రత్వమును సంపాదించి వుంటున్నాడు అట్టి మిత్రులు యింటికి వచ్చినప్పటిలో. తనపతిని జూరిజూరజూచి నేను వంటచేయను కావలసివస్తే నీవేజేసిపెట్టుము నీకుకావలసిన వారందరూవస్తే యిక్కడ చేసేవాండ్లు యున్నారు అని బిగ్గరముగను వేసుకొని వరుండేది అప్ప టిలో యీపురుషుడు స్నేహితులు వినరో యేమోయను శం కచే భార్యతో మెల్లగా యిట్లనుచున్నాడట, నాదేవుడా, నాధనమా, నాభాగ్యమా, యీదినమున్న గడ్డకు వేయి మాటలుపోగొట్టవద్దు యిక మీద యెవ్వరిని యింటికి రానివ్వను. యీదినం మాత్రం నన్ను కాపాడ వలయునని స్నేహితులు వినకుండా భార్యను బంగిపోయి అపూట స్నేహితులను వుంచుకొని పంపుచున్నాడట, పునహా స్నేహితులు వస్తారనే సంగతి తెలసి పెండ్లాము కాటానికోస్కరమై ఆదినము తియూ గ్రామములో వుండనట యిక ధాన్యానికైనను పరస్థలము వాండ్లు గ్రామానికి వచ్చినారను సంగతి తెలిసి మధ్యాహ్నంవేళ అవల వెళ్ళడట అక్కడికి, పరస్థలమువాండ్లు బలవంతముపైన యింటికివచ్చినట్లైన వాండ్లను సత్కరించి మాటాడడట (యెందుకనగా) పెండ్లము కీర్తి కోస్కరమై. యీలాగు జరిగిజరిగి అన్నదానమనేది లోకములో మొద లంట నాశమైనది. కాబట్టి, మానమువచ్చినా స్త్రీలచేతనే, అవమాన మయినా స్త్రీలచేతనే. అవమానముదెచ్చు స్త్రీలు 100 భాగములలో 99 భాగములు గలవు మానముదెచ్చు స్త్రీలు 100 భాగములలో 1 భాగము కాస్త్రీగా లేదు కాబట్టి ఓ ప్రియస్నేహితులారా. స్త్రీలు, మహా

నీచులు, మహాఘోరవరగవాది పాపములఁ జేయువారలు, పురుషుడు యెంత వుదారియైనను వాని వుదారమును బోగొట్టివానికి పాపహేతు సమ్మంధమగు. కార్యములొడగట్ట దలంచునట్లుగా జేయువారలు, యిప్పుడు మన అనుభవసిద్ధములో జూడగా. 3 మంది మగవాండ్లు అన్నదమ్ములు వకయింటియందు వుంట్నున్నారు, జ్యేష్ఠుని భార్యయింటికి వచ్చిన పతికి మర్యోభేదములుజేసి వేరేతీయును (లేక) 2-వ వాని భార్యయింటికివచ్చు వరకు అటు ఇటువుండి మూడవవానికి వివాహము కాకమునుపే వేరే బోదురు ముందునునే వేరేబోక ముగ్గురికి లగ్నములయిన మగురాడు వారు వకయింటిలో కలసిన ముగ్గురికీ యీర్ష్యములుబుట్టి కలహములకు కారణమై.

కం॥ వక తెకుజగములు వణకును।
అగణితముగయిద్ధైన అంబుధులోణుకుఁ।
ముగురాడువారుగూడిన।
సుగుణాకరపట్టపగలు చుక్కలురాలుఁ॥

అని చెప్పివున్నది. అడివారుకలశిన యిండ్లే విభాగములు కావలశివుంటే, యిందులో ఆడుదానిమాట యెవ్వడు వినుచున్నాడో వానుశుద్ధ పనికిరానివాడు, వానికి చేటుకద్దు, వానికిధర్మము నశించి పాపము చేయుదురు.

శ్లో॥ ఆత్మబుద్ధిసుఖంచైవ గురుబుద్ధిర్విశేషతః।
పరబుద్ధిర్వినాశాయ స్త్రీబుద్ధిః ప్రళయాంతకః॥

అని చెప్పివున్నది గాన స్త్రీప్రాజాపత్యం బలముగావుండే గృహములలో జూడుడి స్వతంత్రముగా స్త్రీలను హద్దులోబెట్టుకయుండువాని ఇంటిలో చూడండి యెంతోరమ్యముగా నుండును, గాన హే మిత్రులారా స్త్రీలుయుండు కూడనికి రానివానినియు, మానంమర్యా

దలేని వారనియు ముందే జెప్పియున్నాను, గాన వార్లను యావవిష యము లోనునమ్మక నమ్మినను దగ్గరచేర్పక, దగ్గరచేర్చిననూ వాండ్ల ప్రాజాపత్యము జరుగనివ్వక మీగౌరవమును మీకుకాపాడు కొనండి.

శ్లో॥ దర్శనాచ్చిత్తవైకల్యం స్పర్శనాత్తుధనక్షయం।
సంభోగాత్కిల్బిషంపాపం స్త్రీణాంప్రత్యక్షరాక్షసం॥

అని జెప్పియున్నదిగాన వీండ్లు ప్రత్యక్షరాక్షసులు వీర్లవిషయం లో యంతదూషించిననూ చాలదు॥

శ్లో॥ స్త్రీపుంవచ్చప్రభవతి యదాతద్ధిగేహంవినష్టం॥

పురుషునివలె స్త్రీ యవ్వానిగేహమందు వర్తించునో యాగృ హము జాగ్రతగా నాశనమగును.

శ్లో॥ అనాయకావినశ్యంతి నశ్యంతిశిశునాయకాః।
స్త్రీనాయకావినశ్యంతి నశ్యంతిబహునాయకాః॥

నాయకుడు లేనియిల్లుచెడును పసిపిల్లకాయ నాయకుడుగాగల యిల్లుచెడును స్త్రీలునాయకులుగాగల యిల్లుచెడును పదుగురునాయకు లుగాగల యిల్లుచెడునని జెప్పియున్నదిగాన, ముఖ్యాంశం, వీండ్లను నమ్మి మోసపోకండి, బాల్యాదిగా భయముగా బట్టుకరాండి, చీటికిమాటకి కొట్లాడి పలచన కావలదండి, వాండ్లు చేతికి బట్టి యిచ్చినవిషపుంచుకో వడము యీ జన్మములోకాదు స్త్రీలను విషవుమని నేను జెప్పను. వాం డ్లుపొందువల్దని నేనుజెప్పను, చాలాహెచ్చరిక కలిగి వర్తించుడని చెప్పు చున్నాను.

పిండోత్పత్తి లక్షణము.

ధనముఉన్నను ముందుజెప్పన రీతిగావర్తించక విశేషముగ, దా నముచేయడముచే మరివక జన్మమునకు రాజై బుట్ట వచ్చును అప్పటిలో యజ్ఞయాగాదిక్రతువులు మోపెపెట్టి చేతచేసి స్వాధీనాన్నిధ్యమునుం

మట ముఖ్యాంశము, అట్లు మోక్షాపేక్షచేత జేయక కేవల స్వర్గసుఖాపేక్షచేత చేసినట్లైన ,,శ్రుతిః,, జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత,, జ్యోతిష్టోమాది యజ్ఞములచె స్వర్గమును పొందుచున్నాడు.

కం॥ క్రతువులు మొదలగు సత్క్రియలతిభక్తిని ।
నాచరించియంత్యంబున సద్గతికరిగియతు ।
లితసుఖమనుభవించి పుణ్యమరగినమీదట ॥

స్వర్గమందు రంభాసంభోగమే మొదలుగాగల సౌఖ్యముల ననుభవించుటే కాని శాశ్వతబ్రహ్మానంద పదవిదొరకదు.

శ్లో॥ క్షీణేపుణ్యేమర్త్యలోకే విశంతి ।

అచ్చట సుఖము ననుభవించి పుణ్యావసానమందు పునహామనుష్య లోకమును బొందుచున్నాడు. మనుష్యలోకమును బొందుమార్గం బెట్లనిన) పంచభూతికమైన దేహంబువేరు అందు నివసించియుండు పురుషుడు వేరమందు చెప్పినరీతిగా స్వర్గమందు సుఖమనుభవించి యాతేజస్సు చంద్రమండలము చేరి హిమబిందువుతో జతగలసి భూమిపైబడి సస్యమైధాన్యముగా మారిపురుషుని గర్భము చేరి స్త్రీపురుష సంయోగ కాలమందు యోనియందు రేతమైజారి గర్భమునిల్చును. గర్భమందు నిలచినపిండమే పంచభూతాత్మక మైన శరీరమన్నబడు.

సీ॥ పాంచభూతికమైనభవనంబు దేహంబుపురుషుండుపీనిలోబూర్వకర్మ।
వశమునవర్తించుదీపించుచుదగియైన నొకవేళదలగిపోవు ।
జడమేనిదేహంబుజడుగాని జడదాతనికినింతచేటులేదు ।
పురుషునికినిదేహపుంజంబునకు వేరుగానియేకత్వంబుగానరాదు ।
దారువులవెలుంగుదహనునికైవడి గాయములజరించుగాలిభంగి ।
నాశలీనమైననభముచాట్పున వేరుదెలియవలయుదేహిదేహములకు॥

పృథ్వి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశమనే పంచభూతము లతో యుక్తమైన శరీరములో, పురుషుడనగా, ప్రాణివృత్తాంతాను గుణ్యముగా ప్రవేశించును. దేహివేరు, దేహమువేరు, దేహమైనప్రా ణికి యీదేహము బడిపోవుననే శంక తోచినేని.

శ్లో॥ వాసాంసిజీర్ణానియథావిహాయ నవానిగృహ్ణాతినరోపరాణి।
తథాశరీరాణివిహాయజీర్ణా న్యన్యానిసంయాతినవానిదేహీ॥

నరుడు ప్రాతబట్టలను పారివేసి క్రొత్తబట్టలను ధరించుమాదిరిగా ముసలిదైన ఈదేహమును విడిచి క్రొత్తదగు శరీరములో ప్రాణిప్రవేశిం చును. ఈలాగుపుట్టుట గిట్టుటయందు ఎడతెగనివాడే పురుషుడనంబ డును. ఇట్టిపురుషుడు,

॥ స్త్రీపురుషసంయోగాచ్చ, మాతృపితృసంయోగాచ్చ, కథమిదం శరీరం।

అనుస్మృతి ప్రామాణ్యమురీతిగా నుదుమవివరించిన రీతి మా తృగర్భమందు జనిపిండమగును.

గర్భము నిల్చుటకు ముఖ్యకారణములు.

శ్లో॥ ప్రథమేహనిచాండాలీ ద్వితీయేబ్రహ్మఘాతకీ।
తృతీయేరజకీప్రోక్తా చతుర్థేహనిశుధ్యతి।
చతుర్థేహనిశుద్ధిస్స్యాత్ పతిసంయోగకర్మణి।
పంచమేహనిశుద్ధిస్స్యాత్ హవ్యకవ్యాదికర్మసు॥

అనువదవ రీతిగా ఋతుమైన నాల్గవదినమందు పురుషసంయోగ ములేకుండుట సృష్టిపతికి ధర్మలోపమనిన్నీ, బ్రహ్మహత్యాది పాపముల తో సమానమగు పాపమనిన్నీ, ఇదియునుగాక పతిసంయోగము చా తనే ఐదవదినమునకు హవ్యకవ్య కర్మలకుగాను నాల్గవదినమందు శుద్ధి యగుననియూ, ఋతుస్నానదినము స్త్రీపతులకు ముఖ్యమని

యూ, నాల్గవదినము మొదలు తొమ్మిదిదినములలోపల గర్భమునిల్చునని కొందరి వైద్యశాస్త్రజ్ఞుల మతముగలదు పంతొమ్మిది దినములలోపల గర్భమునిల్చునని కొందరి వైద్యశాస్త్రజ్ఞుల మతము, ఐనను ఋతుస్నాన దినము మొదలు తొమ్మిదిదినములలోపులనే గర్భమునిల్చునుగానిపిమ్మట నిల్వదని, నాయభిప్రాయము.

గర్భిణిస్త్రీవుండవలసిన విధానము.

స్త్రీగర్భము ధరించియుండు సమయమందు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములను వర్జింపవలయు, ఒకరిచే కొట్లాడకూడదు, చెడ్డవస్తువులను ముట్టకూడదు. క్రోధముచే కడుపులోనుండు బిడ్డవల్లే క్రోధముకలది యగును. లోభముచే లోభగుణము కలదియగును. వివాదమువలన వల్లే బిడ్డకు మొండిగుణము కలుగును. శత్రువులను చూచుటవల్ల అసూయకలది యగుచున్నది. తనకు యిష్టము లేని పదార్థముతాకుటవల్ల వ్యాకులమైనదియగును. దుఃఖోత్పాదన వస్తువులను దినినవల్లే దుఃఖముగలదియగును. గర్భమునందుండు బిడ్డ జన్మించినసంతరం ఆబిడ్డ యేవిద్యను అభ్యసించవలనని తల్లిదండ్రులకు యిచ్ఛవుండునో గర్భముదాల్చినది మొదలు స్త్రీ ఆవిద్యయందు కాలక్షేపము చాయవలయును. గర్భిణి స్త్రీ, ఎల్లప్పుడు మనస్సు ఉత్సాహముగా తేసుకొనియుండవలయును. తెల్లనిబట్టలేగట్టవలెను. దేహము శుభ్రముగా నుంచవలెను. భయమైనవస్తువులను జూడరాదు. భయపడుమాటలు వినరాదు. మరియొక గర్భిణీ స్త్రీ ప్రసవసమయమును జూడరాదు చచ్చినశవము చంతకుపోరాదు. పరుండుమంచము యెత్తుగాను తగ్గుగాను నుండక సాధారణముగా నుండవలెను. పుష్టికరమైన యాహారమును భుజింపవలయును. గర్భిణీ స్త్రీయొక్క మనస్సున కోర్కెపూర్ణము కాకపోయెనేని వల్లే బిడ్డ అపూర్ణావయవములు కలదియగు

గును. గుఱ్ఱము, యేనుగ, బండి, మొదలగు వాహనములనెక్కరాదు. కసరత్తు చేయుట, నీళ్ళలో యీదుట. జాగ్రతగా పారాడుట, కారమైనట్టి, ఉష్ణమైనట్టి, పదార్థములు దినుట, పగటినిద్ర, రాత్రి మేల్కొనియుండుట యివన్నియూ గర్భిణీస్త్రీ విడువవలయును. గర్భమునిలచినమీాద పురుషుని చెంత పరుండరాదు. పతితో సంభోగించిన దుర్బలమగు బిడ్డ పుట్టును. ఇంతమాత్రమే కాక, గర్భము చెదరిపోయినను పోవచ్చును. లేక, స్త్రీయొక్క మస్తిష్కమందు అనేకరోగము లుద్భవించి లోపల శిశుదేహము శిథిలమై పుట్టినబిడ్డ తక్షణమే చనిపోయినను బోవచ్చును. గర్భమునిలిచిన వెనుక పురుషుడు స్త్రీసంభోగము మాని యుండవలెను. అది సాధ్యముకాదేని ఐదవ నెలనుంచినైనను ప్రతిమును మానవలెను. తొమ్మిదవనెల యింటియందు భయోత్పాదమైన మాటలాడరాదు. అటు విని పుట్టుబిడ్డ గర్భములోనే చనిపోవును. పైన దేశబుట్టిన తక్షణమే చని పోవును. ఒకవేళ బ్రతికియున్న చిన్నవయస్సునందే చనిపోవును. భాగ్యవశమున జీవించిన అల్పాయువు, దుర్బలత్వము, నిర్గుణము, కలదియగును. దేహారోగ్యము లేనికాలమందు సంభోగము మానవలెను. అట్టుమాననక గర్భముదాల్చి ప్రసవించిన బిడ్డకు క్షయరోగము రాను, తల్లిదండ్రులే రోగముచే బీడింపబడుచుందురు ఆరోగము బిడ్డకు వ్యాపించును. గర్భమునిల్చిన పిమ్మట పురుషుడు స్త్రీతో బలమైనరతిని విడు నియమముల నక్కరగారతి చేయరాదు. అట్లుచేసిన గర్భము చెదరిపో వును. గాన, యీ విషయములు స్త్రీలు గమనించి ప్రవర్తించవలెను.

ముందుచెప్పిన స్త్రీపురుష సంయోగానంతరం గర్భమునిల్చిన,

శృతి॥ పంచరాత్రాత్ప్రేశి, సప్తరాత్రాద్బుద్బుదః, పంచవింశతిరాత్రాత్ స్వస్తితో భవతి, మాసమాత్రాత్ కఠినో భవతి, మాసద్వితీయే సగ్రీవావ్యాబధ్యతే, మాసతృతీయే ప్యవత్వాగ్వ్యాదేశః చతుర్థే మాసిసఖరోమవ్యాదేశః, పంచమేమాసిముఖనాశికాక్షిశ్రోత్రం

చ సంపద్యతే, షష్ఠేజీవప్రదర్శనం, సప్తమేచలనసమర్థోఽభవతి, అష్టమేబుద్ధ్యాద్యవశ్యతి, నవమేసర్వాంగసంపూర్ణోభవతి.

ఐదుదినములకు వక వస్తువువలెనూ, ఏడురాత్రులకు బుగ్గవలెనూ, ఇరవైఐదు దినములకు వృద్ధుడైన మాంసము పిండముగను, వక నెలకు కఠినముగను, అయి రెండవనెలకు గొంతుమొదగనుపడి, మూడవ మాసమునకు చర్మముచే ఆవరింపబడి, నాల్గవ మాసమునకు గోరులు వెంట్రుకలు మొలచి, ఐదవ మాసమునకు ముఖము, ముక్కు, కండ్లు, చెవులు మొలచి ఆరవ మాసమునకు పూర్వకర్మాను గుణ్యముచే ముందుచెప్పియుండు రీతిగా పంచభూతాత్మకమైన శరీరము ఆరవ మాసమునకు యేర్పడియుండునుగా. పురుషుడకు ప్రాణి అందులో ప్రవేశించి ఏడవ మాసమునకు గర్భములోచలన సమర్థతను వహించి ఎనిమిదవ మాసమునందు జన్మాంతర కర్మను స్మరణజేయును.

"మృతశ్చాహం పునర్జాతః, జాతశ్చాహం పునర్మృతః, నానా యోనిసహస్రాణి, మయోషితానియాని వై, ఆహారావివిధా భుక్తా, పీతానానావిధాస్తనాః, మాతరోవివిధాదృష్టాః, పితరస్సుహృదస్తథా, అవాఙ్ముఖఃపీడ్యమానః, జంతుశ్చైవ సమన్వితః,"

సాంఖ్యయోగసమభ్యర్చ్య పురుషంవాపంచవింశతిమితి.

జచ్చియున్నాను, బుట్టియున్నాను, అనేక సహస్రయోనుల యందుద్భవించియున్నాను. నానావిధజాతులయందు స్తన్యపానమును జేశి అనేకవిధములైన ఆహారములను భుజించి అనేకులగు తల్లులనుజూచి అటేరీతిగా తండ్రులను, భ్రాతృవులను, బాంధువులను, స్నేహితులను, జూచియున్నాను. ఈగర్భనరకములోబడి అనేకములగు క్రిమిజంతువులచే పీడింపబడువాడుగానున్నాను. అని యీలాగు స్మరించుచు మాతృభుక్తాన్నసారంబులు తన నాభినాళ్రంబున బరిగ్రహించుచు, శతజన్మ

కర్మలను స్మరించి దుఃఖము నొందుచు ఇట్లనుకొనుచున్నాడు. అయ్యో! నేను గర్భనరకములోబడి యుండజాలను. ఆనల బొవ్పుటకు. దైవముదారి యెన్నడోవంగును. అఘోరమగు నరకములో సమానమైన ఈగర్భము లోబడియుండ జాలనేపూర్వజన్మములలో అన్యాయముగ కుజని హరియోగము నవలంబించి వైకుంఠవాసుడై జ్యోతిస్స్వరూపుడగు నారాయణ మూర్తియందు ధ్యానము నిలుపక బోధిచే దానధర్మ పరోపకారము న్జేయక పాపిష్టుడై పరులకు హానిజేయుచుండిన నే స్త్రీలవలలో చిక్కి మెలంగుచు మహాపాపములగ జేసితిని. నారాయణా. దీనరక్షకా, భక్త పాలనా, నాకు ఈజన్మలుజాలును ఇక భూమిపై జన్మించు బిడ్డలు విన్న మనువక సంసారాంబుధిలో చిక్కక పుట్టగా నిట్లు బుట్టించవలెనే అన్యాయముగకుజని నిర్మూలనగజేయుమన్నాను. నాకు ఈపాపపుజన్మలు చాలు, చాలును, చాలును, జాగ్రతగానన్ను ఆవరల నిరతేశ్వము శంభో,శంకర, యనుచు. కుయ్యో, మొర్రోయని ప్రలాపించుచుండ నవమాసములకు అవయవములు సంపూర్ణములైనవి కాక,

" కట్వామ్లలవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః."

ఉప్పు, పులుసు, కారము, అతి వేడిను, దల్లితినగూడదు అట్లు వినువక తినుచుండగా పిల్లచే సహింపబడిన శరీరము కలవాడై.

శ్లో॥ దశమేమాసే ప్రజాయతే।

పదియవమాసము సంభవించినది కాగ

క॥ భువినిమస్తకంధయుతమైనబుట్టినుండి।
క్రిందనరకునబడనట్లు క్రిమికీటముగ।
యోనియంత్రప్రపీడితుండై నదేహి।
మాయతో గలసిగ్రక్కునమహినిబడును

మహావాయువుతో యుక్తమగుపూర్ణముసుండి క్రిందపడుపు పురుపుదు దము యోనియంత్రముచే పీడింపబడిన దేహముకలవాడై మాయగ

ప్పిక్రింద బడి గర్భములో డాగుచుండు అమృతమును గురించి క్వా, క్వా, క్వా, అని అరచును (క్వాఅనుట,) ఎక్కడ, ఎక్కడ, ఎక్కడ, అమృతమెక్కడ యని అరచుచు జన్మాంత్రి యజ్ఞానమునాశనమై బాల క్రీడసల్పుచు బాలారిష్టాది దోషములచే పీడింపబడినవాడై పునహోజ చ్చుచు బుట్టుచు, బాలారిష్టాది దోషములే నప్పటికిని బునహోజచ్చి బుట్టుచు,

శ్లో॥ లగ్నాధిపోవాజీవోవా శుక్రోవాయదికేంద్రగః ।
తస్యపుత్రస్యదీర్ఘాయుః ధనవాన్‌రాజవల్లభః ॥

అను జ్యోతిశ్శాస్త్రరీత్యాలగ్నాధి పతియైనను బృహస్పతియైన ను శుక్రుడైనను కేంద్రముల యందుండగా ఉచ్చగ్రహములు బలవ త్తులైయుండగా, పూర్ణాయుర్యోగమును నుభవించుచూ ధనవంతు డై యుండునప్పటిలో, న్యాయముగా ద్రవ్యార్జనచేసి వచ్చిన అతిథిల భ్యాగతులకు అన్నదానముచేయుచూ, పెద్దలగువారలు తనయింటికి వచ్చినప్పటిలో, సత్కరించుచు,

శ్లో॥ నందంతిపితరస్సర్వే నృత్యంతిచపితామహాః ।
ప్రపితామహాశ్చగాయంతే శ్రోత్రియేగృహమాగతే ॥

తెలిసిన పెద్దలు యింటికి వచ్చినప్పటిలో, పితృవులు మహాఆనం దముచే తాతగారు నాట్యముచే, ముత్తాతగారు సంగీతముచే నోలలా డుచున్నారు. అట్టివారలగువారలు, ఇంటికివచ్చిన మాత్రమునసే, మనపితృ వులు. యీలాగు సంతోషించినట్లైనా. అన్నదానముచే, ఇక యెంత ఫలముండునో యోచించవలెను.

శ్లో॥ నవిప్రపాదోదకకర్దమాని నవేదశాస్త్రధ్వనిగుంభితాని ।
స్వాహాసుధాస్వాహావివర్జితాని శ్మశానతుల్యానిగృహాణితాని ॥

బ్రాహ్మణపాద ప్రక్షాళనచే, బురదకాని, గృహము వేదపురాణ ములుద్ఘోషించని గృహమూ, స్వాహాసుధాయనెడు, ఔపాసనాది కర్మ లేనిగృహము, ఇవియన్నియూ, స్మశానతుల్యములని, చెప్పంబడి యు న్నదిగాన.

శ్లో॥ నాన్నోదకసమందానం నద్వాదశ్యాఃపరంవ్రతం ।
నగాయత్ర్యాఃపరంమంత్రం నమాతుఃపరదైవతా ॥

అన్నదానములో సమానమైన దానములేదనియు, ద్వాదశీవ్ర తములో సమానమైన, వ్రతములేదనియు, గాయత్రీ మంత్రముతో స మానమగు, మంత్రములేదనియూ, తల్లితో సమానుడైన, దేవతలే డనియూ, చెప్పియున్నదిగాన. ముందువివరించిన, పుణ్యకర్మలనే చేయు చూ పాపకర్మకు మనస్సుచొరనీక. మంచికర్మ నాచరించవలసినది, కర్మ చాలనే, సమస్తము అనుభవించుట, కర్మచాతనే, సృష్టిస్థితిలయములకు కారణము.

కర్మను గురించి.

శ్లో॥ ననశ్యతికృతంకర్మ, సదాపంచేంద్రియైరిహ ।

ఏమఇంద్రియములచే,చేసినకర్మ, యెప్పటికిని నశింపదని, శాస్త్ర ప్రమాణము. కలదు గనుక, మనోవాక్కాయములచే చేయుకర్మ శా శ్వతముగానుండి చేసినవాని వెంటనంటి జననమరణమునే, కలుగజేయు చున్నది.

శ్లో॥ యథాధేనుసహస్రేషు వత్సోవిందతిమాతరం ।
తథాపూర్వకృతంకర్మ కర్తారమనుగచ్ఛతి ॥

వెయ్యి ఆవులమధ్య, దూడలు, తమతమ తల్లులనెట్లు గనుగొను చున్నవో, అట్లనే, పూర్వజన్మమున చేసినకర్మ చేసినవానినే మరలజన్మ మెత్తినప్పుడు, పొందుచున్నదని, శ్రీ మహాభాగవత ప్రమాణము కలదు గాన.

శ్లో॥ యస్మాచ్చ యేనచ యథాచయదాచ ।
యచ్చయావచ్చయత్రచ శుభాశుభ ।
మాత్మకర్మతస్మాచ్చతే నచతథాచతవాచ ।
తచ్చతావచ్చతత్రచవిధాత్ర వశాదుపైతి ॥

మనుజుడు, యేకారణమువల్ల, ఏ వుపకరణముచేత, ఏవిధముగా ఏకాలమునందు, ఏకార్యమును, ఏస్థలములోజేయునో, అట్టి కార్యము యొక్క శుభాశుభఫలమును, ఆకారణమువల్ల. అదే ఉపకరణముచేత, అదేవిధముగా, అదేకాలమునందు, అదేస్థలములో, ఆవిధమైన, కర్మ, విధివశముగా, పొందును.

శ్లో॥ సుశీఘ్రమపిధావంతం, విధానమనుధావతి ।
శేతేసహశయానేన, యేనయేన యథాకృతం ॥
ఉపతిష్ఠతి తిష్ఠంతం, ధావంతమనుధావతి ।
కరోతికుర్వతఃకర్మ, ఛాయేవానువిధీయతే

శ్లో॥ యేనయేన యథాయద్య, పురాకర్మసునిశ్చితం ।
తత్తదేవాంతరాభుంక్తే, నిత్యంవిహితమాత్మనా ।
అచోద్యమానాని, యథాపుష్పాణిఫలానిచ ।
స్వంకాలంనాతివర్తంతే, తథాకర్మపురాకృతం ।

శ్లో॥ బాల్యేయువాచవృద్ధశ్చ, యత్కరోతి, శుభాశుభం ।
తస్యాంతస్యామవస్థాయాం, భుంక్తేజన్మనిజన్మని ॥
యేనయేనశరీరేణ, యద్యత్కర్మ, కరోతియః ।
తేనతేనశరీరేణ, తత్తత్ఫల, ముపాశ్నుతే ।

పూర్వకర్మపరుగెత్తువానితో పరుగెత్తునూ పరున్నవానితో పరుండును యెవనిచే, యట్లచేయబడినదో అట్లనే పొందుచున్నది, పాపకర్మ నిలువబడినవానితో నిలుచుచున్నది, పనిచేయువానితో

పనిచేయుచు, నీడవలే, వెంటనంటి యుంటున్నది. యువనావను, యేదేది. ముందువెనుక కర్మ జేయునో దానిని ముందువెనుక అనుభవించును, పుష్పములు ఫలములు ప్రేరేపింపవలకనే, యేరీతిని తమకాల మతిక్రమించక. పుష్పించి. ఫలించుచున్నవో అరీతిని, పూర్వమునచేసినకర్మ తనకాలమును అతిక్రమింపదు, బాలునుగాని, యువ్వనపురుషునుగాని, యేయేవయస్సునందు, శుభాశుభములను జేయునో, ఆయావయస్సులందు, తగినఫలము అనుభవించును, పై ప్రమాణములను అనుసరించి, సకలమునూ, సంచిత కర్మానుసారముగానే, జన్మజన్మములకు, సర్వదా ప్రాప్తించుచున్నదని, స్పష్టమూ. (సంచితమనగా కూడబెట్టినది) మానువదేహ మెత్తినప్పటినుండి. మొదలిడుచున్నదని సూచింపబడుచున్నది.

శ్లో॥ నమస్యామోదేవా, న్ననుహత, విధిస్తే, వివశగా।
విధిర్వంద్యస్సోపి, ప్రతినియతకర్మైకఫలదః।
ఫలంకర్మాయత్తం, యదికిమమరైః।
నమస్తత్కర్మభ్యో, విధిరపినయేభ్యః ప్రభవతి॥

దేవతలకు నమస్కారము జేయుచున్నాము. అట్టివంటి దేవతలు ఆచర్చిపవాడగు, బ్రంహదేవునకు లోబడి, సంచరించుచున్నారు, గనుక ఆదేవతనువదలి. బ్రంహదేవునకు. నమస్కారము చేయుదమా, మరియు ఆబ్రహ్మదేవుడుకూడా, కర్మానుసారమైన ఫలమునే కలుగజేయునుగాని. అధికముగా, తక్కువగా, కలుగజేయడు, కాబట్టి వాస్తవముగా, కర్మయే. ఫలమును గలుగజేయునది. ఇతరులైన దేవతలతో యేమిప్రయోజనము, బ్రంహచే, నేమిప్రయోజనము ఉండదూ, కానా అందరినివదలి, సత్కర్మయే, ముఖ్యముగా నొనరించవలయు.

శ్లో॥ బ్రంహాయేనకులాలవన్నియమితో బ్రంహాండభాండోదరే।
విష్ణుర్యేనదశావతారగహనే క్షిప్తోమహాసంకటే।

రుద్రోయేనకపాలపాణి పుటకే భిక్షాటనం సేవతే ।
సూర్యోభ్రామ్యతి నిత్యమేవగగనే తస్మైనమః కర్మణే ॥

కర్మచేత బ్రంహాదేవుడు, బ్రహ్మాండభాండములయొక్క, మధ్యయందు, కుమ్మరవానివలె నియమింపబడియున్నాడు. కర్మబాధచే విష్ణుదేవుడు కూడా, అధికదుఃఖములను, కలుగజేయునట్టి దశావతారములనియెడు, గహనమునందు ప్రవేశపెట్టబడెనూ, కర్మపాశముచే, పరమశివుడు, బ్రంహాకపాలము హస్తమునందు బెట్టుకొని భిక్షాటనమును జేసెను. సర్వప్రాణరక్షకుడగు దినమణికూడా, తనయొక్క కర్మబాధచే యడతెగని గమనముగలవాడై, సంచరించుచున్నాడు. గాన యిట్టివారే, కర్మచే పీడింపబడినపుడు, మనముపూర్వకర్మచే జిక్కుటయసాధ్యమా, సత్కర్మ కర్తలనుకూడా, సజ్జనులుగా జేయుచున్నది. మూర్ఖులను పండితులనుగా జేయుచున్నది, శత్రువులనుకూడా మిత్రులుగా జేయుచున్నది. దూరముగానున్నదానిని దగ్గరగా జేయుచున్నది, విషమును అమృతముగా జేయుచున్నది. యీలాగు అష్టైశ్వర్యసంపదను కలుగజేయునట్టిదియగు సత్కర్మ కోరినఫలము అనుభవించుటకొరకు, పాటుపడవలయును.

శ్లో॥ నహికశ్చిత్ క్షణమపి జాతుతిష్ఠత్యకర్మకృత్ ।
కార్యతేహ్యవశఃకర్మ సర్వఃప్రకృతిజైర్గుణైః ॥

పురుషుడు క్షణమైననూ, కర్మజేయక నుండడు సర్వజనులు, ప్రకృతిలోపుట్టిన, గుణముచేత, స్వాధీనములేనివారై, కర్మను చేయుచున్నారు.

శ్లో॥ కర్మబ్రంహోద్భవంవిద్ధి బ్రంహాక్షరసముద్భవం ।
తస్మాత్సర్వగతంబ్రంహ నిత్యంయజ్ఞేప్రతిష్ఠితం ॥

కర్మ వేదమువల్ల బుట్టినదిగా తెలియుము. ఆవేదము, పరమాత్మ వల్ల పుట్టినది, సర్వవ్యాపియైన పరమాత్మ యజ్ఞమునందు, యల్లప్పుడు, ప్రతిష్ఠితమై యున్నది.

శ్లో॥ యస్త్వాత్మరతిరేవస్యా దాత్మతృప్తశ్చమానవః।
ఆత్మన్యేవచసంతుష్ట, స్తస్యకార్యంనవిద్యతే॥

యెవ్వడైతే ఆత్మయందు రతిగలిగినవాడో ఆత్మయందు తృప్తి బొందినవాడో, ఆత్మయందు సంతోషించువాడో, అట్టివానికి కర్మతో టి పనిలేదూ,

క॥ సుప్తింజెందకనగవక ప్రాప్త బహుకేశమైనపదినేలనుచున్ ।
తృప్తింపొందనిమనుజుడు సప్తద్వీపములనైన సజక్కంగబడునె

అని చెప్పయున్నది. రజోగుణమునందు బుట్టిన యాకామము, తృప్తిలేనిది, యూక్రోధము పాపభూతమైనది. యీరెంటిని శత్రువులుగా నెరుగవలయును. అని యీరీతిగా, శ్రీకృష్ణులవారు, అర్జునునకు, ఉపదేశించినారు.

శ్లో॥ మజ్జత్వంభసియాతుమేరుశిఖరం శత్రోర్జయత్వాహవే।
వాణిజ్యంకృషిసేవనాది సకలంవిద్యాకలాశ్శిక్షతు।
ఆకాశంవిపులంప్రయాతు ఖగవత్కృత్వాప్రయత్నంపరం।
నాభావ్యంభవతీహకర్మవశతో భావ్యస్యనాశఃకుతః॥

ఉదకమునందు మునిగినను, మేరుపర్వతము మీదెక్కిపోయినను, యుద్ధమునందు శత్రువులను జయించినను, వర్తకవిద్య, కృషివిద్య మొదలుగాగల మరియు, నితరములగు, అరవైనాలుగు విద్యలనభ్యసించినను, అధికమైన ప్రయత్నముచేసి, పక్షివలె ఆకాశమునకు యగిరిపోయినను, కర్మవశమున గాదగినదే యగునుగాని గాదగనిదియేది

యునూ గానేరదు, కాబట్టి హే సోమకులారా, వాడు యీలాగు దుర్మా ర్గకార్యములను జేయుచున్నాడు. ఈలాగుజారత్వమును, జేయుచున్నాడు. యీలాగు పశులకు హింసజేయుచున్నాడు, సన్మార్గప్రవర్తనయందు ఆశను వదలినాడు, అని మనము, యితరులను, నిందించుచున్నాము, మనయందు నెరసులు యెన్నియైనాయుంటున్నవి. మనదప్పులు మనకు దెలియపు గదా, ఆలాగు నితరుల' నిందించుటచే, ప్రయోజనంబేమి, వారివారి పూర్వకర్మానుగుణ్యముగా, అన్ని దుష్కర్మలు, సంప్రాప్తమగునేగాని, పూర్వజన్మ కర్మలేనిది. యేవదీ మాయన్నింకానేరదు, కాబట్టి, వకడు యీలాగున్నాడు. అని మనమను కొనుటవల్ల మనము కర్మకు బద్ధులగుచున్నాము.

శ్లో॥ సదృశంచేష్టతేస్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి।
ప్రకృతింయాంతిభూతాని నిగ్రహఃకింకరిష్యతి॥

జ్ఞానవంతులుకూడా, స్వకీయమైన జన్మాంతిర కర్మవాసనకు దగినట్లు, ప్రవర్తించుచున్నారు సమస్తప్రాణులూన్నూ వాటివాటి జన్మాంతరకర్మ వాసనలను బొందుచున్నవి. గనుక కర్మేంద్రియ నిగ్రహము వలన అగునది యేదియునులేదు. అని భగవద్గీతా వాక్యమున్నది సర్వలోకస్థ అనేకాశేముచే, పీడింపబడు చున్నారము మనము వకరినిందించుటెట్లు.

శ్లో॥ బుద్ధిఃకర్మానుసారిణీ॥

అనురీత్యా కర్మానుగుణ్యముగా బుద్ధిపుట్టుచున్నది సకల అనుభవములు, తాము పూర్వముచేసిన కర్మతప్ప వేరుకాదు.

శ్లో॥ సర్వమేవేవహీనదా సంసారేరఘునందన।
సంయుక్తాప్రియయుక్తాపిర్వేణ పౌరుషాత్సమవాప్యతే॥

సంసారమందనగా జననమరణములును, యిచ్చలు యెల్లప్పటికీ, సర్వాంబునూ అందరికీ పురుషప్రయత్నముచేతనే, లభించుచున్నదని శ్రీ రాములవారికి వసిష్ఠులవారు ఉపదేశించినారు. పూర్వజన్మములందు చేసినకర్మయొక్క, అనుభవభాగమునకు ప్రారబ్ధమని. దైవమని ఉదాహరింపబడి యుండును. అందుకు అనేక ప్రమాణములు గలవు.

శ్లో॥ పూర్వజన్మకృతంకర్మ తద్దైవమితి కథ్యతే ॥

అనగా పూర్వజన్మమున చేసినకర్మ దైవమనబడుచున్నది మత్స్యపురాణమునందు కూడా యిట్లనే చెప్పియున్నది.

శ్లో॥ స్వమేవకర్మదైవాఖ్యం విద్ధిదేహాంతరార్జితం ॥

యితర దేహములయందు, తానుకూడబెట్టినకర్మ దైవమని పేరు బడసినది. యీ కారణముబట్టి, ప్రారబ్ధము తాను చేసియున్నదేకాని, వేరుకాదు. ప్రారబ్ధానుసారముగా యిచ్ఛలుపుట్టుట ముఖ్యమైనవన్నియు కలిగేటకును గాని, కలగనేరవు.

ప్రారబ్ధమును గురించి.

శ్లో॥ నచాతిక్రమితుం యీశ్వరేణాపి శక్యతే ॥

ప్రారబ్ధానుసారముగా కలుగునిచ్ఛలను నివారించుటకు యీశ్వరునకైనను నశక్యము, గీతాశాస్త్రమునందు అర్జునునకు యిదేయర్థము శ్రీ కృష్ణభగవానులు బోధించినారు.

శ్లో॥ సదృశంచేష్టతేస్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి।
ప్రకృతింయాంతిభూతాని నిగ్రహఃకింకరిష్యతి ॥

శాస్త్రములను చదివి అనేకవిషయముల జ్ఞానము కలవాడైనను, సర్వభూతములు ప్రకృతిని (అనగా) స్వభావము ననుసరించి, చేష్టలన్నియూ చేయుచూ, నిగ్రహమెట్లు వహించును. యీస్వభావము

ప్రారబ్ధమునుబట్టి కలుగుచున్నదని తెలిశికయంశమే, (దీని ముఖ్యాభిప్రాయమేమన), యవరెంతవిద్వాంసులైననూ, స్వభావమగు ప్రారబ్ధము ననుసరించే. సమస్తకర్మలు, మనోవాక్కాయములచేత, జేయుచున్నారు, "అట్లుచేయక నెట్లు నిగ్రహింతురు" ఇదియే సిద్ధాంతముగా నంగీకరించినప్పుడు జీవులెల్లప్పటికీ, చెడ్డచేయువారలు చెడ్డయేచేయుచు, మంచి చేయువారలు మంచిచేయుచుండవలసినట్లేర్పడి, జీవునుమారుట కవకాశములేక, కనబడుచున్నది. యిది సిద్ధాంతముకాదని. శ్రీగీతాశాస్త్రమునందలి శ్లోకాంతరం శ్లోకమే, వెల్లడిబడుచున్నది.

శ్లో॥ ఇంద్రియస్యేంద్రియస్యార్థే, రాగద్వేషౌవ్యవస్థితౌ।
తయోర్నవశమాగచ్ఛే, త్తౌహ్యస్య, పరిపంథినౌ॥

ఇంద్రియములు విషయములయందు, రాగద్వేషములు కలిగియున్నవి గనుక ఓ ప్రియస్నేహితులారా, రాగద్వేషములకు వశ్యులుగాకుండుడని ముఖ్యాభిప్రాయము. (అయితే) ఇచ్ఛాప్రారబ్ధము బాధించుచుండుటనుగదా, ప్రారబ్ధదేనమునే, నొసటవ్రాలని విధియనియు, వాడుదురు.

శ్లో॥ జ్ఞానోదయాత్పురారబ్ధం, కర్మజ్ఞానాన్నసశ్యతే।
అదత్వాస్వఫలంలక్ష్య, ముద్దిశ్యోత్సృష్టబాణవతు।
వ్యాఘ్రబుద్ధ్యావినిర్ముక్తో, బాణఃపశ్చాత్తుగోమతౌ।
ననస్యతిభిన త్త్యేవా, లక్ష్యేవేగేననిర్భరం।
ప్రారబ్ధంబలవత్తరం, ఖలువిదాం, భోగేనతస్యక్షయః।
సమ్యజ్ఞాన, హుతాశనేనవిలయః, ప్రాక్సంచితాగామినాం॥

గురిపెట్టి విడిచినబాణము, యేరీతి, అగురినిపొగులుచున్నదో, అరీతినే, ప్రారబ్ధకర్మ తనఫలమునివ్వకపోదు, జ్ఞానోదయమైనతోడనే శశిం, పను, పులియనుకొని, గురిపెట్టిబాణము విడచినపిదప, పులికాదు. ఆవు

అని తెలిసినపుడు, విడచినబాణము వెనుక తిరుగక. గురిపెట్టిన వస్తువును. ఎట్లు, నీల్చుచున్నదో, అట్లనే ప్రారబ్ధము. కర్మనుయిచ్చి తీరును యెన్నివిధముల యోచించినను, ప్రారబ్ధమనుభవింపవలసినే. యేర్పడుచున్నది. (కొంతవరిమతముదీనికి) విరుద్ధముగానుండును.)

శ్లో॥ వివేకీజాగ్రతిసతి, దోషదర్శనలక్షణే।
కథమారబ్ధకర్మాపి, భోగేచ్ఛాజనయిష్యతి॥

మనుష్యుడు విద్యావంతుడై, వివేకముగలిగి, మిక్కిలిజాగ్రతచే ఇదిదోషము, ఇదిగుణము, అని విమర్శచేయు శక్తివంతుడైనప్పుడు, ప్రారబ్ధానుసారముగా యిచ్ఛయట్లు కలుగును. మనుష్యుడు, శాస్త్రాది జ్ఞానబలముచే, మంచి చెడ్డలు తెలియుటయందుజాగరూకుడై యుండినపుడు వానికి ప్రారబ్ధానుసారముగా. దుస్సంకల్పములు ఎట్లు పుట్టుచున్నవి. యీప్రశ్నకు సమాధానము, యీక్రిందిశ్లోకముచే, తెలుపబడుచున్నది,

శ్లో॥ ఇచ్ఛానిచ్ఛాపరేచ్ఛాచ, ప్రారబ్ధం, త్రివిధంస్మృతం।

ఇచ్ఛాప్రారబ్ధము, అనిచ్ఛాప్రారబ్ధము పరేచ్ఛా ప్రారబ్ధమని మూడుభాగములుగా. విభజింపబడినది. (యిచ్ఛాప్రారబ్ధమనగా) పూర్వజన్మానుసరణి నరునికి కోరి కలుబుట్టుట. (అనిచ్ఛాప్రారబ్ధమనగా) మనుష్యుడు తనకు ప్రాప్తమగు కార్యమునుగురించి. యేలాటి సంకల్పముగాని. యేలాటి ప్రయత్నముగానిచేయకా సుఖదుఃఖముల ననుభవించుట,(పరేచ్ఛా ప్రారబ్ధమనగా) ఇతరులసాంగత్యముచే, సుఖదుఃఖానుభవము, కలుగుట. కొందరు యంతచదువరులైనను. దుష్టకార్యములు చేయవలననెడు కోరికగలవారుగానుందురు. కొందరు మూఢులుగానుండినను. పెద్దతలంపులు తలంచక పెద్దకార్యములు చేయుచుందురు, ఇదిలోకమునందు, అందరి అనుభవములోనే ఉన్నది. చదువరులైనను. పెద్దతలంపు కొంద

రికి పుట్టుటయందుకు. చదువకులు కాకపోయినను. అట్టితలంపులు పుట్టకుండుటెందుకు. యీవిధమున, వారికిఆలాటి తలంపులు. గలుగుట ప్రారబ్ధబలముతప్ప వేరుగాదు శ్రీకృష్ణులువారు, 8 వ అధ్యాయమందు ఈవిషయము గురించి, అర్జునకు. బాగుగా తేటపరచియున్నారు.

"శ్లో॥ అంత్యకాలేచమామేవా, స్మరన్ముక్త్వాకళేబరం।
యఃప్రయాతిసమద్భావం, యాతినాస్త్యత్రసంశయః॥"

మరణకాలమందు. నన్నేదలంచుచు,యవ్వడు శరీరమును విడుచుచున్నాడో, వాడు నన్నేపొందుచున్నాడు, యీవిషయమందు, సంశయమించుకయును లేదు.

"శ్లో॥ యంయంవాపిస్మరంభావం, త్యజంత్యంతేకళేబరం।
తంతమేవేతి కౌంతేయా సదాతద్భావభావితః॥"

జీవితకాలమందు, యీలోకములో, యల్లప్పటికి యెట్టి తలంపులు తలచుచుండునో, దేహమువిడుచు సమయమందు ఆతలంపులే, స్మరణకు విశేషముగా వచ్చును. వాటిని స్మరించుచు. దేహము విడిచినవానికి. ఆతలంపులు నెరవేర్చుకొనుటకు, తగినదేహములు, సందర్భములు మొదలగునవి కలుగును.

శ్లో॥ తస్మాత్సర్వేషుకాలేషు మామనుస్మరయుద్ధ్యచ॥

అందుచే, నేనే, అవసానకాలమందు, స్మరణకురావలెనని యపేక్షయున్నయెడల, సర్వదానన్ను స్మరింపుము, అనుకృష్ణులవారుక్త ప్రకారము, నరుడు, దేహపాటవము తప్పకుండునప్పుడు. యేకోరికలను, సర్వదాగాని, బహుకాలముగాని, స్మరించుచున్నాడో. వాని మరణకాలమందును. ఆకోరికలే, విశేషముగా స్మరణకువచ్చి దివరకు ఆకోరికలనే తలంచుచు దేహము విడుచుచున్నాడనియు. ఆదేహము విడచిన తర్వాత మరియు యీలోకములో జన్మించినపుడు, తాను పూర్వజన్మమున,

తలంచుచుండిన కోరికలనే, కోరుటకును, ఆకోరికలు నెరవేర్చుకొనుట కును, తగినదేహము, యితరసందర్భములు, కలుగుచున్నవని, విశదమ గుచున్నది. యీజన్మమందు. నరునకు కలుగు కోరికలన్నియు, వెనుక టిజన్మకోరిక లనుసరించే, యుంటున్నావనుట. స్పష్టము, దీనినే యిచ్ఛా ప్రారబ్ధమని చెప్పుదురు.

శ్లో॥ అపథ్యసేవినశ్చోరా పరదారరతాఅపి।
జానంత్యేవస్వానర్థాః ఇచ్ఛాంత్యారబ్ధకర్మతః॥

రోగికి అపథ్యము చెడ్డదని తెలుసును, దొంగకు దొంగతనము చెడ్డదని తెలుసును, వ్యభిచారికి పరదారాగమనము చెడ్డదని తెలుసును, యివిచెడ్డవని తెలిసితెలిసి ఆకార్యములు చేయుటచే కలుగు దుష్ఫలములు, కష్టములు, దుఃఖములు, నిందలు, అవమానములు, చివరకు ప్రాణహత్యయు, బాగుగ గోచరమగుచుండినను, అప్రకారము ఇచ్ఛయించు వారినిన్ని, మరియుయిచ్ఛను అనుసరించి, కార్యములుచేయు వారిని, మనమంతటను జూచుచున్నాము. చెడ్డవని తెలిసియు వాటిని యిచ్ఛయించుటే, యిచ్ఛాప్రారబ్ధము.

శ్లో॥ కర్మణాబాధ్యబుద్ధిర్నబుధ్యా కర్మబాధ్యతే।
సుబుద్ధిరపియద్రామో హైమంహరిణమన్వగాత్॥

కర్మచేత బుద్ధిబాధించబడును. బుద్ధిచే కర్మబాధించబడదు, రాముడుమంచి బుద్ధికలవాడైనను బంగారపు లేడివెంటబడెను గాన హే భ్రాతృవులారా మన యత్నమేదియును లేదు అందరూ పూర్వజన్మకర్మచే జిక్కినాము (జిక్కినను) జ్ఞానమువహించి వర్తించవలెను.

జ్ఞానమార్గమును గురించి.

శ్లో॥ క్షేత్రజ్ఞంచాపిమాంవిద్ధి సర్వక్షేత్రేషుభారత।
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తద్జ్ఞానమతంమతం

ఓయీ అర్జునా, సర్వక్షేత్రములయందుండు క్షేత్రజ్ఞుడు, నేనే యని తెలిసికొనుము. ఈ క్షేత్రమునున్ను, తదంతర్గతమైన క్షేత్రజ్ఞునిన్ని, విభజించి తెలియుట, యెద్దియో, అదియే జ్ఞానమని చెప్పబడును

శ్లో॥ జన్మకర్మచమేదివ్య మేవంయోవేత్తితత్వతః ।
త్యక్త్వాదేహంపునర్జన్మ నైతిమామేతిసోఽర్జునా ॥

ఓయీ అర్జున యెవ్వడైతే నాదివ్యజన్మమును కర్మను, యథార్థముగా తెలుసుకొనుచున్నాడో దేహమును చాలించినపిదప, పునర్జన్మమును పొందక, నన్నే పొందుచున్నాడు.

శ్లో॥ వీతరాగభయక్రోధా మన్మయామాముపాశ్రితాః ।
బహవోజ్ఞానతపసా పూతామద్భావమాగతాః ॥

కామమును, క్రోధమును, భయమును, వదలిపెట్టినవారై, నాస్వరూపులైనన్ను ఆశ్రయించిన మహానుభావులు, జ్ఞానయోగముచేత పరిశుద్ధులై, నాస్వరూపమును బొందినారు.

శ్లో॥ కాంక్షంతఃకర్మణాంసిద్ధిం యజంతయిహదేవతాః ।
క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతికర్మజా ॥

ఈ లోకమునందు మనుష్యులు ఫలాపేక్షచేత, దేవతలను పూజించుచున్నారు. ఈ మనుష్యలోకమునందు, కర్మఫలము, శీఘ్రముగా లభించుచున్నది.

శ్లో॥ యస్యసర్వేసమారంభాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుఃపండితంబుధాః ॥

యవనికర్మలయితే, కామసంకల్పములేనివో, యవనికర్మలు, జ్ఞానమనేఅగ్నిచేత దహరింపబడినవో అట్టివానిని, పండితుడని విద్వాంసుడని, చెప్పుదురు.

శ్లో॥ శ్రేయాంద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప ।
సర్వంకర్మాఖిలంపార్థ జ్ఞానేపరిసమాప్యతే ॥

ఓయీపార్థా ద్రవ్యసాధనసాధ్యమైన యజ్ఞమునకంటె, జ్ఞాన స్వరూపమైనయజ్ఞము, బహుశ్రేష్టము, సమస్తకర్మలు, బ్రంహజ్ఞానము నందు, లయించుచున్నవి.

శ్లో॥ తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేనసేవయా ।
వుపదేక్ష్యంతి తేజ్ఞానం జ్ఞానినస్తత్వదర్శినః ॥

యిట్టి బ్రహ్మజ్ఞానము తత్వవిదులైన జ్ఞాననిష్ఠులను ఆశ్రయించి వారికి శుశ్రూషలుచేశి, సాష్టాంగ నమస్కారములుచేసి ప్రార్థనచేసి తెలిసికొనుము, వారు వుపదేశమును చేయుదురు.

శ్లో॥ నహిజ్ఞానేనసదృశం పవిత్రమిహవిద్యతే ।
తత్స్వయంయోగసంసిద్ధః కాలేనాత్మనివిందతి ॥

ఈలోకమునందు జ్ఞానముకంటె, వేరేపావనమైనది లేదు, అజ్ఞానమును. యోగసిద్ధుడు, కాలాను గుణ్యముగా, తానేతనయందు పొందుచున్నాడు.

శ్లో॥ అజ్ఞశ్చాశ్రద్ధదానశ్చ సంశయాత్మావినశ్యతి ।
నాయంలోకోస్తినపరో నసుఖంసంశయాత్మనః ॥

జ్ఞానములేనివాడు, సంశయాత్మ కలవాడున్ను, చెడిపోవును సంశయాత్మకునికి యిహలోక పరలోక సుఖములు కలుగవు.

శ్లో॥ మహాభూతన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవచ ।
ఇంద్రియాణిదశైకంచ పంచచేంద్రియగోచరాః ॥

పంచభూతములయిన పృథ్వి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము,అహంకారము,బుద్ధి, మాయయు, జ్ఞానేంద్రియములయిన త్వక్కు,

చక్షు, శ్రోత్ర, జిహ్వా, ఘ్రాణములున్ను, కర్మేంద్రియములైన, వా
క్కు, పాద, పాణి, పాయు, ఉపస్థలున్ను, మనస్సున్ను, ఇంద్రియ
గోచరములగు, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములైన, పంచతన్మాత్ర
లు, అంతూచేరి ఇరవైనాలుగు తత్వములాయెను.

శ్లో॥ అమానిత్వమదంభిత్వ మహింసాక్షాంతిరార్జవం।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః॥

తన్నుతాను పొగడుకొనక యుండుట, తనధర్మమును తాను ప్రకాశము చేసుకొనకయుండుట, హింసచేయకయుండుట, యెట్టికష్టము తటస్థించినను ఓర్చుకొనియుండుట, కృత్రిమము లేకయుండుట క్షమ, గురుసేవ, బాహ్యా, భ్యాంతరశుద్ధి, అచంచలము, మనోనిగ్రహము గలుగుట, ఇతర దేవతారాధనులయందు మనస్సుచెలించక నేనేగతియని నమ్మినాయందు గాఢమైన భక్తిచేయుట, జనరాహిత్యమగు స్థలవాసియగుట జనసమూహమునందు అనురాగము లేకయుండుట, ఆత్మజ్ఞానమునందు, నిత్యభావముగలుగుట, మోక్షప్రాప్తియందే, ప్రయోజన దృష్టియుంచుట, యివియన్నియు జ్ఞానమని పెద్దలు చెప్పుదురు. ఇతరములన్నియూ అజ్ఞానమని చెప్పబడునూ, అని శ్రీకృష్ణులవారు అర్జునునకు ఉపదేశించినారుగాన, ఇట్టి జ్ఞానమార్గమును దెలిసికొని అజ్ఞానములో జిక్కి నశించక, ఎట్టికార్యమునైనను, మనుష్యుడు తప్పక ప్రయత్నము చేయుచుండవలెనని, మనగ్రంథము ఉద్ఘోషించుచున్నవి. మనవారందరూ యెప్పుడుచూచినను మంచికార్యములయందు ప్రయత్నము చేయక అదృష్టముండినట్లు, అగుచున్నదని పిచ్చిజ్ఞానమును వహించి చెప్పుచు సోమరులై, దుష్కార్యములయందు మాత్రము సకలయత్నములు చేయుచున్నారు. అప్పుడు అదృష్టమనరు, మరియు ఇది కలియుగము. కలియుగములో అధర్మప్రవాహము, అతివేగముగా

వృద్ధియగుననియూ, జనులందరూ ఆయుగ మహిమచే, అధర్మమందే ప్రేరేపింపబడిన వారలై, అందే వర్తించెదరని, మనపురాణము లందునూ స్మృతులందునూ. చెప్పబడియున్నది. అట్లు చెప్పడము. అవద్ధమాయని అనేకులు తమ తమస్వకార్యముల యందుండక యట్టి యకృత్యము లయినను. చేయుచున్నారు. దీని నెట్టికర్మయనవలయునో దెలియదు అట్టివారికి ప్రమాణములెట్టివన (పరాశరః).

->> న్యాయాన్యాయము <<-

శ్లో॥ జితోధర్మోహ్యధర్మేణా, సత్యంచైవాస్యృతేనవా ।
జితాశ్చోరైస్తురాజానః స్త్రీభిశ్చపురుషాఃకదా ॥
సీదంతి చాగ్నిహోత్రాణి, గురుపూజాప్రణశ్యతి ।
కుమార్యస్యప్రసూత్యంతే, తస్మిఁ కలియుగే, సతే ॥

కలియుగమునందు, అధర్మము ధర్మమును, అనృతము సత్యమును, దొంగలురాజులను, స్త్రీలు పురుషులను. జయించుచున్నారు. అగ్నిహోత్రములు, నాశ మొందుచున్నవి. గురుపూజలేక పోవుచున్నది, స్త్రీలు కన్యావయసునందే. ప్రసవించుచున్నారు. (విష్ణుపురాణమందు.)

" బ్రంహసూత్రధారణమేవ, విప్రత్వహేతుః ।
అనృతమేవ వ్యావహారజయహేతుః ।
వుపభోగమెవదాంపత్యసంబంధహేతుః ।
స్త్రీత్వమేవ ఉపభోగహేతుః, లింగధారణమేవ ఆశ్రమహేతుః ॥

యజ్ఞోపవీతము వేసుకోవడము మాత్రముచేతనే, బ్రాహ్మణత్వమును, వ్యవహారమందలి, అనృతమే జయమునకు, కారణమును, దాంపత్యసంబంధమె దేహసుఖమును, స్త్రీజాతియై నంతమాత్రమునన్, ఉప

భోగమును. వివాహధారణ మాత్రమున ఆశ్రమమునను, కారణములగు నూ. యిప్పుడు యోచించిచూడ, పై ఉదహరించినరీత్యా, అన్ని యు జరుగుచున్నవనుట అందరికి అనుభవసిద్ధమె గదా, ధర్మిష్ట లను. యవరెన్నికకు దెచ్చుకొనుచున్నారు. న్యాయస్థలములందు యంతఅబద్ధము జెప్పినను ధనికులుగానుండిన మాత్రమునన్నె, వాని మాటలంగీకరింప 'వలెనని, వాదించుట లేదా, మనలో వాడుక న్యాయము, పంచాయతీ, అనుచున్నాము, న్యాయము దెలుసుకొని వర్తింపు పంచాయతిదారు డెవ్వడు. లోకములో న్యాయ ము మొదలంట నాశమైనది గదా, పంచాయతీ చేయుచున్నా ము వాదిప్రతివాదులు ఇద్దరుంటున్నారు కలశిన పంచాయతీదారులలో కొందరికి వాదిపైన యిష్టము. కొందరికి ప్రతివాది పైనయిష్టము. ఈ లాగు బలవంతులు యవరిపరముగా వుంటున్నారో వారిపరమే వ్యవహా రము జయమగును గదా. యిది యనుభవము స్త్రీలు పురుషులను జయించుచున్నారని చెప్పియున్నాను.

రతి విషయము.

శ్లో॥ పద్మినీచిత్రినీచైవశంఖినీ హస్తినీతథా ।
శశోమృగోవృషోశ్వశ్చ స్త్రీపుంసోర్జాతిలక్షణం ॥

పద్మినియనియు, చిత్తినియనియు, శంఖినిఅనియు, హస్తిని యని యు, స్త్రీలు నాలుగువిధములు కలరు, కుందేలు, జింక, ఎద్దు, గుర్ర ము, సంజ్ఞగల పురుషులు నాలుగువిధములు కలరు.

పద్మినీజాతి స్త్రీలక్షణం.

శ్లో॥ భవతికమల నేత్రానాశికాక్షుద్రరంధ్రా ।
అవిరళకుచయుగ్మా చారుకేశీకృశాంగీ ।
మృదువచనసుశీలా గీతవాద్యానురక్తా ।
సకలతనుసువేషా పద్మినీపద్మగంధా ॥

ప్రజరిమృదుసలీలం రాజహంసీవతన్వీ ।
త్రివళిలలితమధ్యా హంసరాణీనువేషా ।
మృదుశుచిలఘుభుంక్తా మానినీగాఢలజ్జా ।
ధవళకుసుమవాసో వల్లభాపద్మినీస్యాత్ ।

చూడుటకు అందమైన కన్నులున్నూ, సన్ననిరంధ్రములుగల ముక్కున్ను, కమలనాళములోనుండు సన్నటిదారమైన జానుపుటకు వీలులేక యేకముగానుండు స్తనములున్ను, మంచిమృదువైన వెంట్రుకలున్ను, సన్నదైన శరీరమున్ను చిలుకపలుకులు పలుకువంటి మాటలున్ను, మంచి స్వభావమున్ను, సంగీతమందు యిష్టమున్ను పద్మమువలనే దేహవాసనయున్ను మెల్లగా, విలాసముగా నడచునట్టిదియూ మూడగు మడతలచేత రమ్యమైన, నడుముకలదియును, తేలిక యాహారమును భుజించునట్టిదియును, బంగారుచాయ దేహముగల, స్త్రీని పద్మినీజాతియని చెప్పబడును.

చిత్తినీజాతి లక్షణం.

శ్లో॥ భవతిరతిరసజ్ఞానాతి ఖర్వానదీర్ఘా ।
తిలకుసుమసునాసా స్నిగ్ధనీలోత్పలాక్షి ।
ఘనకఠినకుచాఢ్యా సుందరీబద్ధశీలా ।
సకలగుణసమేతా చిత్తినీచిత్రవక్త్రా ॥

నల్లకలువలవోలు నేత్రములున్ను, నూలు పువ్వువంటి నాసికమున్ను, కఠినమైన కుచములున్ను మంచిగుణమున్ను, కలస్త్రీని చిత్తినీజాతిగా యెరుంగునది.

శంఖినీజాతి స్త్రీలక్షణం.

శ్లో॥ దీర్ఘాతిదీర్ఘనయనావరసుందరీయకామోపభోగరసికాగుణనీలయుక్తా
రేఖాత్రయేణచవిభూషితకంఠదేశ సంభోగకేళిరసికాఖలశంఖినీస్యా ॥

పెద్దవగు కన్నులున్న గొంతుయందు మూడురేఖలచే అలంక రింపబడినట్టియున్న రతియందు నిపుణతయున్న గలస్త్రీని, శంఖినీజా తిగా యరుంగునది.

✦ హస్తినీజాతి లక్షణం. ✦

శ్లో॥ స్థూలాధరాస్థూలనితంబ భాగాస్థూలాంగులీస్థూలకుచాసుశీలా।
కామోత్సుకాగాఢరతిప్రియా యానితాంతభోక్త్రీకరిణీమతాసా॥

పెద్దపెదవి పెద్దకుచములు, గాఢరతియందు ఆసక్తిన్ని, విశేష ముగా భుజించడమున్ను, యిట్టిస్త్రీని హస్తినీజాతిగా యెరుంగునది.

శ్లో॥ శశకేపద్మినీ తుష్టచిత్రిణీరమతేమృగం।
వృషభేశంఖినీతుష్ట హస్తినీరమతేహయం॥

పద్మినిజాతిస్త్రీ, కుందేలుజాతి, పురుషునితోను. చిత్తినిజాతి స్త్రీ లేడిజాతి పురుషునితోను. శంఖినీజాతి స్త్రీ వృషభజాతి పురు షునితోను, హస్తినిజాతిస్త్రీ, తురుగజాతి పురుషునితోను. యీలా గున తృప్తిని చెందుదురు. 16 సంవత్సరముల వరవకు బాలయనియు, 30 సంవత్సరములవరకు యౌవనియనియూ, 55 వరవకు ప్రౌఢయనియు పిమ్మట వృద్ధస్త్రీనిగా, తెలియతగును. మంచి మంచి ఫలములచే, బాల వశ్యురాలగుచున్నది. విశేషమైన రతియోగముచే. యవ్వనివశ్యురాల గుచున్నది ప్రేమచేత యిచ్చుటచాతను. ప్రౌఢవశ్యురాలగును. కొట్టు టచే, తిట్టుటచే, వృద్ధవశ్యురాలగుచున్నది.

✦ సురతసుఖసంధానము. ✦

శ్లో॥ కేశంకరేణసంగృహ్యాదృఢంసంతాడయేద్భగంవదనేచుంబనంకృత్వా
భగంహస్తేనమర్దయేత్ కుచంకరేణసంమర్ద్యపీడయేదధరంగృహాం॥
"రమణంబద్మబంధేన, పద్మినీ, రతిమాదిసేతు"

వెంట్రుకలను హస్తముచే కొందటబట్టినవాడై భగమును ఎడమచేతితో తాడనముచేయుచు, క్రింది పెదవిని చుంబనముచేసి, పునహ కుడిచేతిచే కుచములను మర్దనచేయుచు అధరమును మాటిమాటికి పుడికిచూచుచు పద్మబంధముచే నఖక్షత దంతక్షతములచే తృప్తిని. బొందించుచు కళాస్థానములను దెలసుకొని, పద్మినిజాతిస్త్రీని, రమింప జేయవలయును.

శ్లో॥ సీత్కారం చుంబనంపీడ్య గళేహస్తేన చుంబనం।
తనేతనేస్త నేహస్తం చిత్తినీరతి మాదిసేతు॥

హాహాహూయను నాదముచే, క్రింద పెదవిని పానము, చేయుచు కంఠమందు చెయివుంచి, మాటిమాటికి హస్తములచే, స్తనములను మర్ధించుచు, చిత్తినీ జాతిని రతి చాయవలయును.

శ్లో॥ స్త్రీపుంసయోస్తథా న్యోన్యం, భగేలింగెచచుంబనం।
రమణంతు తథాగాఢం శంఖనీ, రతిమాదిసేత్॥

స్త్రీపురుషులు భయలు, అన్యోన్యముగా, భగచుంబనంపురుషున్ను, లింగచుంబనం స్త్రీకున్ను, జేయుచు, గాఢా లింగనముచే, శంఖినినిరమింప జేయవలయును.

శ్లో॥ కేశంకరేణ సంగృహ్యా, పద్పృశం గజబంధనం।
భగంకరేణసంతాడ్య, హస్తినీరతిమాదిసేత్॥

వెంట్రుకలుచేతబట్టి దృఢముగా గజబంధనమువేసి, హస్తముచేత భగమును తాడనముచేయుచు, నఖక్షత, దంతక్షత ములను జక్కగాచేయుచు, బంధనములను. జక్కగాదెలసి, కళాస్థానములను, జాతులను. తెలిసింగి, స్త్రీలను రమింపకోరిన, స్త్రీలకుద్రవించును అప్పడెట్లు పురుషులను స్త్రీలు జయింతురు. యీవిషయములు జక్కగా దెలసి, స్త్రీనిద్రవింప, జేయుచుండిన, స్వతస్సిద్ధముగా. స్త్రీలే, పురుషు

లను జయింతురు. హే ప్రియమిత్రులారా, యీవిషయములను చక్కగా గమనించి, స్త్రీలను, జయింతురని, ముఖ్యాభిప్రాయము.

శ్లో॥ అధరస్య మధురిమాణంకుచకాఠిన్యాందృశోస్తైక్ష్ణ్యం।
కవితాయాంపరిపాకంభ్యానుభవరసికోవిజానాతి॥

స్త్రీలయొక్క అధరమునందలి మధురమును, స్తనములయందలి కాఠిన్యమును, కనుగొనలయొక్క చురుకుదనమును, కవితయందలి పరిపాకమును అనుభవరసికు డెరుంగునుగాని యితరు డెరుంగడు.

(అయితే) కులస్త్రీలు రతికాలమందు. పురుషుని స్వేచ్ఛానుసారముగా, బాధనములు మొదలగువాట్లచే. వర్తించెదరా. (అంటే.)

శ్లో॥ ప్రాక్లామేతిమనాగనాగతరసం, జాతాభిబామంతత।
స్సాత్రీడంతదనుశ్లథోద్యమ, మథప్రపన్న స్త, ధైర్యంపున॥
ప్రేమార్ద్రం స్పృహణీయ, నిర్భరరహః, క్రీడాప్రగల్భంతతో
నిస్సంగాంగవికర్షణాధికసుఖం రమ్యంకులస్త్రీరతం॥

కులాంగనలు. మొదటముగ్ధత్వముచేత, అభిలాషలేనివారివలె. మెల్లమెల్లగా వద్దువద్దని చెప్పుదురు. పిమ్మట కొంచముగా కోర్కెకలవారివలె కనపడుదురు., అనంతరము, భర్తలు, చిరగంటు విప్పుటకు. ఉపక్రమించినప్పుడు, సిగ్గుకలవారగుదురు. పిమ్మట వద్దువద్దని చెప్పక, పూరకుండెదరు. మరియు, భర్తను అడ్డగించుటయందు. ధైర్యములేనివారలై, అంతకొంతసేపటికి. సంభోగౌత్సుక్య, సంతోషము. మిక్కిలి యెక్కువై. అతి మనోహరములగు. రతి ఉపరతినే కాంతక్రీడల నల్పుదురు.

(కౌక్కోక శాస్త్రమునందు.)

శ్లో॥ హుంకృత స్తనితసీత్కృతోత్కృతం।
సాత్మ్యతత్పైశితకోదనాదికం।

ముంచపీనయగృహాణజీవయ గ్రాహితాథిగిరి సీత్కృతంవిదుః ।
తచ్చలావుకకపోతకోకిలాహంసకేకి సదృశై రుపక్రమైః ।

శ్లో॥ ఉరసినిపతితానాం, ప్రస్తథమిల్లకానాం ।
ముకుళితనయనానాం, కించిదున్మీలితానాం ।
ఉపరిసురత. ఖేదస్విన్నగండస్థలానాం ।
మధరమధువధూనాం భాగ్యవంతఃపిబంతి ॥

పురుషునియొక్క తొడలపైన కూర్చొని. విడిగిపోయిన కొప్పు కలవారలై, కొంచముగా తెరవబడిన నేత్రములచే యుక్తులై, ఉపరతి నిచేయుటచే, కలిగిన ఆయాసముచేత. చెమటతోగూడిన. గండస్థలములు గలవారగు స్త్రీలయొక్క, అధరామృతమును, మిగుల నదృష్టవంతు లగువారు, పానముచేయుదురుగాని. అదృష్టహీనులకు దొరకదు.

(మధురిస్థతి.)

యీశ్లోకము ముందుదనె చెప్పియున్నాను అయినను కొమ్మున ముష్టితాడనము చేయవలయును (రతికాలమందు చంద్రకళాస్థానమగు హృదయమున ముష్టి తాడనము.చేయుట శాస్త్రప్రసిద్ధము "ముష్ట్యా వక్షసితాడయంతి" అని కొక్కోకుడు చెప్పియున్నాడు, రతికల్లోలము నందు.

తే॥గీ॥ చంద్రకళయుండుచోటుతానరవిసెరిగి ।
గుబ్బచనుమొనలనునుల్మికులుకులాడి ।
బాహుమూలలగిలిగింతబాగుపరచి ।
కొమ్మునను తాడనముసేయగొమ్మకరుగు అని చెప్పబడియున్నది॥

(స్త్రీలయొక్క అధరము చుంబనము చేయవచ్చునా) (అంటే.)
శ్లో॥ రతికాలేముఖస్త్రీణాం। శుద్ధమాఖేటకేశునాం॥

రతికాలమందు, స్త్రీలయొక్క ముఖమును, వేటయందుకుక్కల యొక్క ముఖమును, పరిశుద్ధము. సమస్తజాతి స్త్రీలయొక్కముఖము. రతికాలమందు పరిశుద్ధమా, కాదు,

శ్లో॥ కశ్చుంబతికులపురుషో, వేశ్యాధరపల్లవంమనోజ్ఞమపి।
జారభట, చోరచేటక, విటనటనిష్ఠీవన, శరావం॥

గూఢపురుషులు, దొంగలు, యోధులు, స్త్రీ పురుషులకు సంధానము చేయు పురుషులు, జారులు, నటులు, మొదలగు వారందరు, చుంబనము చేయు వేశ్యాస్త్రీయొక్క, చిగురుటాకువంటి. యధరోష్ఠము మనోహరమై, సప్పటికిని, చుంబనార్హమైనదికాదు. అయిన ఉత్తమకులజుడు, తమజాతి స్త్రీలయొక్క, అధరము మాత్రము, రతికాలమందు, చుంబనముచేయునుగాని, యితర స్త్రీలయొక్క అధరము, చుంబనముచేయడు. అట్లుజేసినట్లయిన, రోగాద్యుపద్రవములకు. కారణమగుదురుగాన, కులస్త్రీల అధరముమాత్రము, చుంబనము చేయనలసినది.

శ్లో॥ ప్రణయమధురా ప్రేమోదారా, రసాశ్రయతాంగతాః।
ఫణితిమధురా, ముగ్ధప్రాయాః, ప్రకాశిత సమ్మదాః।
ప్రకృతిసుభగా, విస్రంభార్ద్రా, స్మరోదయదాయినీ।
రహసికిమపి, స్వైరాలాపం, హరతి, మృగీదృశాం॥

స్నేహమును చూపించుటచాత, సంతాపమును హరించునట్టిదియును ప్రేమచేత మిగులగొప్పదియగు, శృంగారరసమునకు, ఆధారత్వమును పొందినవై, సందర్భవిశేషములచేత, మనోహరములైన సౌందర్యముకలిగి, సూచనచేయబడిన సంభోగౌత్సుక్యమువల్ల, విశ్వాసముచేత నిండియుండినవియై. సహజముగానే, ఆనందమును, మన్మథోదయమును, కలుగజేయునట్టివియగు, స్త్రీలయొక్క, యేకాంతమందలి మర్మోక్తులు, ఇటువంటివియని. చెప్పశక్యముగాక, అత్యధికముగా, మనోహరములగుచున్నవి.

కం॥ బంగరుకుండలకెనయగు, నంగనకుచములననన్న నడుమునునారుగ ।
రంగారుతొడలయందము, శృంగారము మీరజూచి చిత్తజవశుడై ॥

గీ॥ పూలబంతులకొప్పై పనపాలతిగుబ్బ ।
లదియనును మోవిపలుగంటులానసేసి ।
వారమూలము చేనంటిమాఁకకేళి ।
గరగజేశినగాపంపుఘనతవంబు ॥

కాబట్టి, స్త్రీలులోకములో, మంచి వస్తువులనియు, చెడ్డవస్తువులనియు కూడా చెప్పియున్నాను. అయిన, కాముకులకు. స్త్రీలుమంచివారనియు, విరక్తులకు స్త్రీలు చెడ్డవారనియు సందర్భానుసారముగా, చెప్పవలెనేకాని, స్త్రీలు సర్వదా చెడ్డవారేఅని చెప్పజాలను.

➻ స్త్రీ విద్యనుగురించి ➻

స్త్రీలు విద్యనేర్వవలెనని. యిప్పటిజనులు, వర్తమానపత్రికలలోను, ప్రబంధములలోను. చాలారీతులుగా, వ్రాయుచున్నారు. అట్లు నేర్పుటచే, ప్రమాదమునకు కారణమగుచున్నది. లోకములో ప్రతిపురుషుడు, బుద్ధివంతుడుగా వుండజాలడు. అట్లు విద్యనేర్వక, బుద్ధివంతుడుగాని వానికి, చదువరియైన పెండ్లాము దొరకిన. భర్తను యంతఅలక్ష్యముగా చూచునో, యోచించుడి. భర్తను అలక్ష్యముగా జూచుట ప్రకటమెగాక యింటిలోపని పాటలు చేయక శృంగారరసమును కల బిల్లుకొన్ని పుస్తకములను ముందరవేసుకొని. తనకు సరియగు స్త్రీలను, గూర్చుండబెట్టుకొని, పుస్తకములను జదువుచు, అనర్థములు బోధించుచు, అహల్యాదేంద్రుని గూడలేదా, తారచంద్రుని వరించలేదా, ద్రౌపదికైదుగురు పతులుండినను. ఆరవవాడగు కర్ణునియందు, ఆశయుండలేదా, హేసఖియలారా, ప్రాయమును వృథాయాల బోగొట్టుకొనుచున్నారు సుఖమునకేకదా యౌవనము ముఖ్యకారణము, వీరివీ యిట్టాను.

సారముగా, మీకు కావలసిన పురుషులతో, గలసి, భోగించి సుఖించ రాదా, మీకు కావలసినవారికి. లేఖలు వ్రాసిపంపరాదా, మీరుకూడా చదువరులైనారే. చదువు నేర్చినదానికి సార్థక్యమును పొందించుక, యేల యీజన్మమును, వృథా కడతేర్చుచున్నారని బోధించుచు, అదిమొదలు స్త్రీ సంఘములను చేయుచు స్త్రీ సంఘములలో (ఒక స్త్రీ) పురుషులకన్నను స్త్రీలు హెచ్చుగుకామము కలవారని గ్రంథములలో జెప్పియున్నది. మనకుకూడా అనుభవములోనె వున్నది. అట్లుండియు పురుషులు హెచ్చనియూమనము కమ్మిఅనియు యెందుకై యోచించవలెను, దేహమంతయు వకటేకదా, తినుపదార్థము లన్నియు వకటేకదా మగవాడు తన స్వేచ్ఛానుసారముగా తనకింటికి రమ్యమైనదానితో సాంగత్యము చాయవచ్చును. ఆడుది చాయరాదా, చూచితిరా యెంత అన్యాయము నామాట మీరువినుడి మీకు ఇష్టులైన పురుషులకు కాకితములు వ్రాసి పంపుడి, వారితో సంభోగాది విషయములలో మనస్సు సంతోషపెట్టుడి, యీజన్మమును వృథాచేయకుడి, అని యీలాగు మంచి నడతగల స్త్రీలను చెరచుటకు విద్యనేర్పుచున్నారె కాని మరేమియూలేదు విద్య వచ్చినమాత్రమున మంచి పతివ్రతల చరిత్రములు, చదువుచు పతిభక్తి కలిగి పతిసేవచేయుచు, ఉండకూడదా దైవమున కన్నమూ పతియేముఖ్యదైవము, వ్రతములతోటి పూజలతోటి మడుగు ఆచారము ఉపవాసములతోటి నేమి ప్రయోజనముండదుగాన, స్త్రీలువిద్యనేర్పుట చాలా అన్యాయమని నాయభిప్రాయము యీ విషయమై కాళిదాసుచరిత్ర 8 పేజీ జూడవచ్చును. ఇందుకు విరుద్ధముగా ముద్దగిరితాలూకా మిడిగెశి పండితనంజుండ శాస్త్రులవారి కొమారుండగు మ-రా-రా-శ్రీ, చంద్రశేఖరరావ్ గారి యభిప్రాయము, వారి యభిప్రాయమేమన స్త్రీలువిద్యనేర్పుట మంచిదనియు నిపుణత కలవారగుదురనియు, గృహకృత్య

వివయుమై లెక్క-పక్కలు మొదలుగాగలిగిన ధనధాన్యములను నాజూ కుగా చూచుకొనుటకు, పతి అజ్ఞానియై నప్పటిలో పతికి గ్రంథములు జదివి బోధించి జ్ఞానవంతునిగా జేయుటకు విచక్షణకలుగుటకు పతివ్రతల చరిత్రల చదువుటకు యంతవిద్య కావలెనో, అంతయే చాలునుగాని పాశ్యనులై తలవిసురుకొని తిరుగు, విద్యకూడదని వారియభిప్రాయము, నేను నహావిద్య వలదనిజెప్పను. విద్యవచ్చిన దానికై పతిని నారాయణ మూర్తిగా భావించి సర్వకాల సర్వావస్థలయందును పతిమాటకు బదులు జెప్పక పతియెట్టి దుర్వృత్తియందుండినను దాని కనహ్యాపడక పతివ్రత యని పేరొంది, యుండవలయును.

పతివ్రత లక్షణములు.

శ్లో॥ కోకిలానాంస్వరంరూపం పాతివ్రత్యంతుయోషితాం।

విద్యారూపంకురూపాణాం క్షమారూపంతపస్వినాం

కోవిలకు స్వరమేసౌందర్యము, స్త్రీలకు పాతివ్రత్యమె సౌందర్య ముకురూపులకు విద్యయేసౌందర్యము తపస్వులకు శాంతియెసౌందర్యము పతివ్రత ఉదయమున లేచినలోదన, పతిపాదములకు నమస్కరించి గృహకార్యములుజేయుచు, మధ్యాహ్నమునకు దేవుడిచ్చుదానిని గొప్ప గా భావించుకొని పచనముచేసి, భక్తితో ఆదరణతో, పతికి భోజనము పెట్టి పతిభోజనానంతరం పతికి తాంబూలమునిచ్చి తాను భుజించవ లెను రాత్రివేళ పతిమనస్సుకు సరియగానుండి, పతినిద్రబోవు వరవుకు పతిశుశ్రూషజేయుచు పతి నిద్రబోయిన పిదప తాను నిద్రబోవలెను.

శ్లో॥ కార్యేషుదాసీకరణేషుమంత్రీ రూపేచరంభాక్షమయాధరిత్రీ।

భోజ్యేషుమాతాశయనేతువేశ్యా షాడ్గుణ్యయుక్తాకులధర్మపత్నీ॥

అనురీతిగా పోషించడములో తల్లికన్న హెచ్చైన మమకారము కలయునటుంచు వేశ్యకన్నను హెచ్చైన సుఖము నివ్వడము, మొదలు గాగల షడ్గుణములతో యుక్తురాలుగా, వుండవలసినది.

శ్లో॥ సాభార్యాయాపతిప్రాణా సాభార్యాయాప్రజావతీ।
మనోవాక్కర్మభిశ్శుద్ధా పత్యాదేశానువర్తినీ॥

పతిప్రాణమును తన ప్రాణమువలనె జూచుకొనునది యూసంతానము కలదియు మనోవాక్కర్మములచే పతిసేవచేయుచు పతియిష్టానుసారముగా, నుండునట్టిదియే పతివ్రతయనఁబడును. పతిగ్రామాంతరము బోయిన, మంచి హెచ్చువెలయగు చీరలు ధరించక జడవేసుకోక చక్కగా సొమ్ములన్నియూ ధరించక మలినాంబరమును గట్టుకొని పతినేమనస్సున సర్వకాల సర్వావస్థలయందు. ధ్యానించుచు, పతియాగమనమును. నిరీక్షణ జేసుకొనుచు పతియింటికి వచ్చిన యేమిదెచ్చినను, దెచ్చకున్నను, యల్లప్పుడు పతినిజూచి సంతోషభరితస్వాంతయై పతివ్రతయుండవలసినది.

(విధవకొరకు జెప్పుట.)

శ్లో॥ ఋతుస్నాతాతుయానారీ భర్తారంనోపసర్పతి।
సామృతానరకంయాతి వైధవ్యంచపునఃపునః॥

ఋతుస్నానవైభర్తను సంతోషపెట్టకయుండుట మొదలగు పాతకములచే మీాకు నరకముకలిగినది. ఆనరకముముగిసి మరల జన్మముకలిగినది ఆ పాతకముచేతనే యీా జన్మమందు వైధవ్యముకలిగినది మరల నరకమునకు ప్రయత్నముచేయక ఓర్పుకలిగి భర్తతోడి స్వర్గమును ఈ మాార్గైనను పొందుడు.

ప్రస్తుత స్త్రీచర్య.

లోకములో కొందరిస్త్రీలయొక్క విద్యమానమేమియన యప్పుడు చూాచినపతిని దుర్భాషలాడుచు, యింటిలో కూర్చుకొనియుండేటి మధ్యాహ్నమునకు యట్లవచ్చుచున్నది. సంపాదిస్తావా, సొమ్ములుచేవిస్తావా నీవేమి జేసిస్తావు, నీముఖము ఫో ఇగింటిలోచూాడువాని భార్యకు,

యంతసొమ్ములు చేయించినాడు, సిగ్గులేదా అని గద్దించుచూ పలచనగా చూచుచు కొందరు వర్తించుచున్నారు. మరికొందరి విద్యామానమే మున రాత్రివేళ పరుండుసమయమునందు, ప్రక్కలోకి భార్యవచ్చి పరుండి వీనికోర్కెను దీర్చుచుండా నాకు అడ్డికెలు చేయించుచున్నానని చెప్పితిరి, ఇంకా చేయించలేదు. వంకీలు, నాగబందెలు, మొదలగునవి పెట్టుకొందామని యంతో భ్రమ అవుచున్నది. యెన్ని దినములు చూచిన ఇంతే. అనుచు వీనిమనస్సునకు, యంతవిసుకు కానలెను. అంతచేసేది, అప్పుడు వీనికి ఆతురసమయముగాన, రేపుచేయించెదను. మర్నాడు చేయించెదను, అనిచెప్పచు నెలదినములు వరకు గడపేది. వీనికి యక్కడికి యత్నములేక రాత్రిపూట యిల్లుచేరడమే పెండ్లాము దగ్గరపండుకొనడమె నున్నదేనేది. అక్కడనుంచి వీనుకామము పట్టజాలక వేర యింకొక స్త్రీని చూచుకొనేది. మంచివనిత అయితే మంచిమాటలచె, సొమ్ములు రాత్రిపూటనే, అడుగుచున్నది. గయ్యాళియైన పక్షమందున, ముందుచెప్పిన రీతిగా, చూచున్నది. నేను పరపురుషుని సాంగత్యము చాయలేదు. నేను పతివ్రతను అనుకొని యుండేది, పరపురుష సాంగత్యమును చాయకుండిన మాత్రమునను పతివ్రతయగునా, కానేరదు. ముందుచెప్పిన రీతిగా, పతిశుశ్రూషచేయుచుపతినిదైవముగా భావించుకొన్నదే పతివ్రత, యీ విషయములో మ॥ రా॥ రా॥ శ్రీ, ముద్దగిరి శాలూరు మకిగేసి సకలవిద్యాప్రవీణులగు చంద్రశేఖరరావ్ గారి, అభిప్రాయము, తెలపరచెదను. స్త్రీపురుషులు భయులు, పరికొరకు శుశ్రూషలు చేయవలయును. స్త్రీ అర్ధాంగిగావున, స్త్రీచే, శుశ్రూష చేయించకూడదు, పురుషుడు యావకార్యములలో, యేవిషయములలో యావసందర్భములలో యావసమయములలో, యంతటివాడో స్త్రీ పరా, అంతటిది యే, శాస్త్రపద్ధతిమేరకు సమస్తమైన కర్మలకు సమస్తమగు కార్యములకు స్త్రీసహాయము లేకుండిన యట్టికార్యములైనను

జరుగవు స్త్రీకి, వేదాధికారము. కలదు, ఉపనయనము కలదు బాల్య వివాహము కూడదు, విధవవివాహముగా వచ్చునని, శాస్త్రి సమ్మతిచే వీరి యభిప్రాయము.

ముందుచెప్పినరీతిగా, స్త్రీలు, తెలివిమాలినవారలై, పతిని, రాత్రిపూట, యిల్లుజేర్చకచేసి, అతడు ఇతరస్త్రీలతో సాంగత్యము చేసిన మాత్రముననే, మేహ, చర్మాద్యుపద్రవములు కలుగ జేసుకొని. వైద్యులను బతిమాలి. ఔషధములు దీసుకొని దానిచే యడగేగని రోగములు గలవారలై. దేహము కృశించి, పురుషునకు రక్తము. వీర్యము చెడి. స్త్రీలకు గర్భకమలము జెడి. సంతానము నిలువక. నిలిచినను మధ్యమే జారిపోయి. లేక నవమాసములై ప్రసవించినను. తత్క్షణమే, పుట్టినబిడ్డ చనిపోవును. అట్లు చనిపోక బ్రతుకియుండిన, పుండు, పొక్కులు మొదలగువాటిచే, ఆవరింపబడియుండు అసహ్యముగల. బిడ్డగా నుండును. అప్పటిలో మనుస్సుకు వినుకుజెంది. దేహము స్వస్థతజేసుకొందమని. వైద్యులనాశ్రయించి, ఔషధములు, తీసుకొనుచున్నాడు.

ప్రస్తుత స్త్రీచర్యలో వైద్యులపద్ధతి

శ్లో॥ నాతిధైర్యం ప్రదాతవ్యం. నాతిభీతిశ్చరోగిణి।
నైశ్చింత్యా దాదిమేదానం, నైరాస్యాదేవ నాస్తితె॥

వైద్యుడు రోగికి వ్యాధితప్పక కుదురునని అతిధైర్యమును నీయగూడదు, ఇకబొత్తిగా కుదురదని నిరాశను చెప్పకూడదు, అతి ధైర్యముగా చెప్పుటవలన వ్యాధి కుదురునను నిశ్చింతచే వైద్యునకు ధనము పగడు వ్యాధియట్లులైనను కుదురదను నిశ్చింతచేతనైనను ధనమొసగడు.

శ్లో॥ భిషజ్యాతు యథాకామం, పథ్యంతుకఠినంవదేతు।
ఆరోగ్యంవైద్యమాహాత్మ్యా, దన్యథాత్వేతుపథ్యతః॥

వైద్యుడుతుండును, ఇష్టమువచ్చినదానిదేనినైనా ఇవ్వని, పథ్యముమాత్రము, కఠినముగా చెప్పవలయును. వ్యాధిగుణమాయెనా, నా

మందువలన కుదురిన దనవలెను. కుదరకపోయినా, నీవు సరిగా పథ్యము వుండలేదని, తప్పించుకొను చూడవలయును.

శ్లో॥ రోగస్యావక్రమసాంత్యం, మాధ్యాకించిద్ధనవ్యయః।
శనైరనాదరశ్శాంతౌ, స్నాతో వైద్యం, నపశ్యతి ॥

మనుజుడు రోగము బొడమినప్పుడు, వైద్యుని బ్రతిమాలుకొనును, నడుమ వైద్యునకు కొంచము ధనమునిచ్చును, వ్యాధి కుదురగానే, వైద్యుని కొంచము నలక్ష్యము జేయును, స్నానము జేశినపిదప, వైద్యుని వంకయైజూడడు, యీలాగు, వైద్యుడు ఔషధమిచ్చినను, కుదరకబోయిన, అక్కడనుంచి ఇది గ్రహచారమని, జ్యోతిష్కులవద్దకువచ్చి మహాశ్శాతోస్యులవారు. నాకుగ్రహగతి యేలాగువున్నది. నేను యీ రోగముచే. జచ్చెదనా, లేక బ్రతుకెదనా అని యడుగగా.

ప్రస్తుత స్త్రీచర్యలో, జ్యోతిష్కుల పద్ధతి.

శ్లో॥ ఆయుఃప్రశ్నే దీర్ఘమాయుః, వాత్సర్యం మాహూర్తికస్సదా।
జీవంతో, మహామన్యంతే, మతాఃప్రత్యంతికం పునః ॥

యీరోగముచేత బ్రతుకెదనా, జచ్చెదనాయని యడుగగా. అందుకు నీవు, చాలాకాలమే బ్రతికి యుంటున్నావనే, చెప్పవలయును అట్లు చెప్పుటవల్ల. యేమిలాభము, వాడు జీవించెనా, నీవు చెప్పినది వాస్తవమని నమ్మించుచున్నాడు, లేక. జచ్చెనా, నీవాళ్లు చెప్పిరివని. పునహా యవ్వరినడుగును గాన, యవడైనరోగివచ్చి, చస్తానా, బ్రతుకుతానా, అని ప్రశ్నచేస్తె, నీవు బ్రతుకుతావనియే చెప్పవలెను.

శ్లో॥ పుత్రఇత్యేవపితరి, కన్యకేత్యేవమాతరి।
గర్భప్రశ్నేషుకథయన్, దైవజ్ఞో, విజయీభవేత్ ॥

యేశిశువు కలుగునని, ప్రశ్నచేయగా, పురుషునితో, మగశిశువు పుట్టుననియు, స్త్రీతో ఆడశిశువు కలుగుననియు, చెప్పవలెను.

స్త్రీ శిశువుజనించిన. పురుషుడువచ్చి, జోస్యులువారు. యీలాగు జెప్పితిరే, అబద్ధమాయెనే, అని ప్రశ్నచేయగా, అయ్యా, నీభావనను బట్టి నీకు సంతోషకరముకొరకై, పుత్రసంతానముగునని, హాస్యముగా జెప్పితిని, అప్పుడే నీభార్యతో, యేమి జెప్పియున్నానో విచారించుకో అని యుక్తిగా తప్పించుకొనుచుండవలయును.

శ్లో॥ శతస్యలాభేతాంబూలం, సహస్రస్యతుభోజనం ।
దైవజ్ఞానాముపాలంభో, నిత్యంకార్యవిపర్యయె ॥

యవరైనను వ్యాపారవిషయమై. లాభమువచ్చునా రాదా అని ప్రశ్నచేసిన లాభమువచ్చునని చెప్పినపిదప. నూరు లాభమువచ్చెనా, ఒక తాంబూలము దొరకుచున్నది. వెయ్యివచ్చెనా, సృష్టుగాభోజనము లభించుచున్నది. చెప్పినది జరుగునెడ, తాంబూలముమాత్రం దొరకును, తాంబూలము దొరకక పోయినను పోవునుగాని, జెప్పినది దప్పునెడ దిట్టుమాత్రము దప్పనేరవు. యీలాగు జ్యోతిష్కులు జెప్పుదబ్బరలను గ్రహించి. అందుచేత, మనస్సు నిశ్చితములేక, చాలామద్దు, వ్రయము జేసుకొని. అప్పులవాండ్లు పాలై క్రేమలు జెందుచు.

ప్రస్తుత్త స్త్రీచర్యలో అప్పులబాధ.

శ్లో॥ సృతసీదంతిగాత్రాణి, సృష్టిప్రజ్ఞావినశ్యతి ।
అహోమహాదిదంభూత, ముత్తమర్ణాభిశబ్దితం ॥

అప్పుయిచ్చినవానిని మనస్సున దలంచగ నవయవములు గడగడవణంకుచున్నవి వాడుకనుల కగుపడగనె తెలివియు దప్పుచున్నది, అప్పుయిచ్చిన వాడన పెనుభూతమియగును, వానివద్ద ధనముతీసుకొనినవానికి పెనుభూతమువలనె కనుబడచున్నాము.

శ్లో॥ సపస్యామోముఖేదష్ట్వాం సహాశంవాకరాంచలె ।
వృత్తిమర్ణమవేశ్యైవ, తథాప్యుద్విజతేమనః ॥

అప్పిచ్చినవాని, ముఖమునందు. కోరపల్లులు, చేరియుండు. నాగ
పాశముగాని. కనుబడవు, యమలక్షణములు లేవు. అయినను. వానిని
చూడగనే, మనస్సుకంపమొందు చున్నది యీలాగు అప్పులవాండ్లచే
తిక్క వాండ్లచే బాధనొందుచు. చాలాకష్టములకు గురియగుట. దుర్మా
ర్గస్త్రీలచేతనేగదా, యిదియునుగాక. ఆడుబిడ్డలు విద్యనేర్చి యుంటు
న్నారు. అట్టిబిడ్డను. విద్యాహీనునకు ఇవ్వడమునకు బుద్ధిపుట్టదు.
స్త్రీలు. మిక్కుటమైన విద్యనేర్చినగదా. పురుషులు విద్యాహీనులని
తెలియుట, అట్లుతెలసి. తమబిడ్డలను యెవ్వరికి ఇచ్చుటకు బుద్ధిపుట్టక.
లోకములో వరుడు దొరకడమే. మహాదుర్లభముగా నున్నది. కాబట్టి
స్త్రీలు అతివిద్యనేర్చుటలో, పురుషుని ప్రయత్నం సాగనివ్వరు. పురు
షుని లక్ష్యపెట్టరు, ఇదిగాక మహాప్రమాదములకు కారణములగుచు
న్నవి. స్త్రీలు విద్యనేర్చిన మాత్రమున. తగ్గినడవరు. అయితే. నేను
యీలాగు చెప్పియుండుటవల్ల, చాలా స్త్రీలు దీనిని విరుద్ధముగా.
దలంతురు. లోకములో, విద్యనేర్చిన స్త్రీలనుజూచి. అనుభవముపైనను.
కొంతమంది పురుషుల అభిప్రాయముపైనను. యీలాగు వ్రాసియున్నా
ను. గాన స్త్రీలు ముందుచెప్పిన రీతిగా తనపతి మనస్సునకు, విసుకుచెందని
వ్యక్తి పతి స్వేచ్ఛానుసారముగా, వర్తించిన లోకములో, వస్తువులకుయుం
డుకు కష్టములు తటస్థించును. ఇది వరకటిలో స్త్రీలు పురుషులను కష్ట
ములు తటస్థించునట్లుగా చేయుదురు గాని, మిగత విషయములలో స్త్రీ
లు పురుషులకు, యేలాటికష్టములును గలుగచేయరు. పురుషులుమా
త్రము స్త్రీలను అనేక కష్టముల పాల్పడునట్లుగా, గురిచేయుచుందురు.
సమస్తప్రాణులు దైవాధీనముతప్ప, ఇతరుల అధీనము లేక. వివాహమైన
సవినహా అందరు, తమతమ దేహములకు స్వతంత్రులే. బుద్ధిలేని చిన్న
దానిని, అతిబాల్యములో. విద్యాహీనునకు నిర్ధనునకు మరూపికి ఇచ్చి
నట్లయిన, వాడు యెట్లు యాదిన్ను దానిని, ఉత్తరోత్తర, పాలించగలడు.

దటాలున, బాల్యవయస్సునందు బుద్ధిరాని పసిపిల్లలను కొరతకు యిచ్చిన మాద్రిగా, వరగాటికి కట్టివేయుచున్నారు. అక్కడ మేతనీళ్లు, అదృష్టానుసరణిగా, వచ్చునని, దలంచి, యీ క్రూరకార్యమును జేయుదురు. ఆపసిపిల్లలను బాల్యాదిగా సాకి, యిదిమంచి, యిదిచెడ్డ, అనుట దెలియకుండు నప్పుడు వివాహముచేయుట, అన్యాయముగదా చిన్నది ఋతుమతియై, ప్రస్తుతమై యింటికి బోయిననంతరము. కష్టసుఖములు. తాను అనుభవించునుకాని, తలితండ్రులకు తెలియునా, తెలియదు, కాబట్టి బాల్యవివాహము అతిదూష్యము.

⁂ బాల్యవివాహము. ⁂

మనుసంహితయందు అష్టవర్షముల, గౌరికి వివాహమున్నూ నవవర్షముల రోహిణికి, వివాహమున్ను, ఆమోదించు వచనములు కనబడుచున్నవి. ఋతుమతిఅగుటకు పూర్వమందే, కన్యకకు వివాహము. చేయతగినదియని, ఉక్తవచనముల, తాత్పర్యము. దెలియుచున్నది అట్లనే. అనేకులు సహా జెప్పుచున్నారు. (పరాశర)

శ్లో॥ ప్రాప్తేతుద్వాదశేవర్షే యఃకన్యాంనప్రయచ్ఛతి ।
మాసిమాసిరజస్తస్యాః పిబంతిపితరానిశం ।
మాతాచైవపితాచైవ జ్యేష్ఠభ్రాతాతథైవచా ।
త్రయస్తేనరకంయాంతి దృష్ట్వాకన్యాంరజస్వలాం ॥

12 వర్షములగు ననుపవకు, కన్యకకు వివాహము కాకుండినపుడు, వివాహపూర్వమె చిన్నది ఋతుమతియైన, నెలనెలకు బైటబడురక్తమును. తమ పితృవులు త్రాగుచురనియు. తల్లి,తండ్రి, అన్నకు, యీచిన్నదానిని చూచిన మాత్రమునను. నరకప్రాప్తి కలుగుననియు.

శ్లో॥ యస్తాంసముద్వహేత్కన్యాం బ్రాహ్మణోమదమోహితః ।
అసంభాష్యో, హ్యపంక్తేయః, సవిప్రోవృషలీపతిః ॥

అట్టి చిన్నదానిని, మదముచేత యుక్తుడై, యువకు వివాహము చేసుకొనుననూ, అతను మాటలాడుటకైనను, సపంక్తి భోజనమునకైనను, యోగ్యుడుకాదని చెప్పియున్నారు. యందుకు చెప్పియున్నారనగా, ఋతుమతిఅయితే కన్యావ్యాపియ మందు భోగలాలస బుట్టుటకాకనె, అప్పుడు పెండ్లిచేయక పోయినట్టయిన ధానిచరిత్ర, భ్రంశమునకు, ఆశంక బుట్టుచున్నదని.

శ్లో॥ అతోప్రవృత్తిరజసీ కన్యాందద్యాత్పితాసకృతు ।
తస్మాదుద్వాహయేత్కన్యాం యావన్నర్తుమతీభవేత్ ॥
ప్రాకృతో స్తస్యాపూర్థ్వంకుర్వా సదోషభాక్॥ ఇత్యాది.

అనేక వచనములలో ఋతులాభమునకు పూర్వము, కన్యాదానమునకు కాలనిర్దేశము గలిగియుండకను గాకనె, ఋతువైన బిడ్డను సహా కన్యాదానముచేయుటకు విధాయకమైన, శృతియేన్నదియున్నది. మరియు ఋతుమతియైన, బిడ్డను, కన్యకకు వివాహము చేయుట అధర్మ జనకమైనదనియు చెప్పియున్నది. అవన్నియు, వచనములను పట్టుగూడి, యభిమానములేకనే యోచన చేసినట్టయిన, ఎనిమిదిసంవత్సరముల చిన్నదానికిగాని, తొమ్మిదివర్షముల చిన్నదానికిగాని, వివాహము చేయుట శాస్త్రిసమ్మతమని అంతగాచెప్పుటకు అవకాశము లేదు.

"శ్లో॥ అష్టవర్షాభవేద్గౌరీ॥ అను ఇత్యాదివచనములకు, రజోయోగానంతరం వ్యభిచారశంక, గలుగుచున్నదని, కారణముచె, రజోలాభమునకు పూర్వమె, కన్యాదానము ప్రశస్తమని, అర్థము చేయవలయును. గౌరీ, రోహిణి, యనుపదములకు, యనిమిది వర్షములలోగాని తొమ్మిది వర్షములలోగాని, యని అర్థముగాదు, గృహ్యాసంగ్రహమను గ్రంథమందు.

శ్లో॥ అప్రాప్తరజసాగౌరి ప్రాప్తేరజసిరోహిణి ।
అవ్యంజితాభవేత్కన్యా కుచహీనాచనగ్నికా ॥

అనుకశ్లోకార్థము నిరూపితమైనది రజోయోగమునకు పూర్వమే గౌరి యనియూ, రజోయోగానంతరం రోహిణియనియు, యవ్వనవిశేష చిహ్నములు, ఉద్భూతమగు పర్యంతరము కన్యాయనియు, కుచోద్భవము నకు పూర్వము నగ్నికయనియూ, తాత్పర్యము. ఇప్పుడు "అష్టవర్షా భవేద్గౌరి" "నవవర్షాతు రోహిణీ" యని చెప్పియుండు వచనములయందు, పయినచెప్పబడిన సంగ్రహకారుల వచనములను చేర్చి ప్రకృతార్థము యేమగుచున్నది. "గౌరి" "రోహిణీ" యులవివాహమనిన రజోయోగమునకు పూర్వమే, చేయవలశిన వివాహమని, మొదలుయోచించితిమి, ఇప్పుడు పైవచనముచె, అది సరికాదని, చెప్పవలశివస్తున్నది కదా. "ప్రాప్తేరజసి రోహిణీ" రజస్వల వివాహమనిననూ, "రోహిణీ" వివాహమనినను, వగటే అర్థమును, సూచింపబడుచున్నది. తొమ్మిదివర్షములు గలదానికి "రోహిణి" యనియు అపూర్వవయస్సు గలదానికి "గౌరి" యని మనువుచెప్పడము. సమన్వయము కాచాలను, బాల్యవివాహ పక్షపాతముగల వారలు ఉక్తవచనములను మనువుయొక్క నోటిలో, వేశినట్టుగా దోచబడుచున్నది. అదేమనువు మరివకస్థలమందు.

శ్లో॥ త్రింశద్వర్షోవహేత్కన్యాం హృద్యాం ద్వాదశవార్షికీం ॥

ముప్పై సంవత్సరములవాడు పండ్రెండు సంవత్సరముల చిన్నదానిని వివాహము చేసుకొనవలయును. యని చెప్పియున్నాడు, సాధారణముగా, ఆడిచిన్నవాండ్లు, పండ్రెండు సంవత్సరములలోపల రుతుమతులై యుంటున్నారు. అప్పుడు వాండ్లకు, వివాహము చేయవలయునని మనువు పైవచనమందు. చెప్పియున్నాడు. మరివక వచనప్రకారము పది సంవత్సరముల నంతరం, ఆకన్యరజస్వలయని, అట్టిదానికి వివాహము చేయడము మహాపాపమని, చెప్పియున్నాడు యివి పరస్పర విరోవచనములుగావా. అష్టవర్షా" మొదలైన. వచనములు, ప్రక్షిప్త

వచనములుగాక, మనువుయొక్క వచనములు అయితే, కన్యా, రజో యోగమునకు పూర్వమందు, అథవా, దానికి అవ్యవహితముగు, పర మందు. వివాహము చేయవలయునని. ఆవచనములకు, అర్థము చేసి నట్టయిన, అప్పుడు అవి సార్థకమగుచున్నవి. అట్లు అర్థమునుచేసి, వచ నములను, సార్థక్యతను బొందించితే, బాల్యవివాహము, మనువు ఆమో దించి. యుండలేదని స్పష్టముగా చెప్పినట్లు, అగుచున్నవి. మహాభారత మును జూచితే, ముప్పైసంవత్సరముల పురుషుడు, పదియారు సంవత్స రముల "నగ్నిక" యను. దానిని. వివాహము చేసుకొనవలయునని, వేదవ్యాసరుషి, వచనములు జెప్పుచున్నవి. "నగ్నిక" యనుశబ్దము, అక్కడను, ప్రయోగమైన కారణముచే, "అనాగతార్థవే" (రుతుమ తియైన కన్యా,) యని అర్థముచేసితే, స్మృతికి విరోధముగా, నుండునని కొందరు చెప్పుదురు అదియుసరియని తోచదు కొగబీశితరాలై. నుం డడముకాకనే. పదహారు సంవత్సరముల చిన్నది. రుతుమతి, కాకుండ డము. అసంభవము, మరికొందరు "కుచహీనాచనగ్నికా" యను వచ నమువలనే, "నగ్నిక" శబ్దార్థమును జేయవలయునని, "భారత" మందు చిన్నవాండ్లకు, పదునారు సంవత్సరముల ప్రాయమందు, రజో యోగముగాని, స్తనోద్భేదముగాని, అగుచుండుటలేదని, అభిప్రాయ పడుదురు. శాస్త్రము, పురాణము, కావ్యము, మొదలైన పురాతన గ్రంథములను జూచితే. పదునారు సంవత్సరముల చిన్నవాండ్లు, వయ స్సుకలిగిన స్త్రీలవలనే, వర్ణనచేయబడియున్నారు. "నగ్నికా" యను సామాన్యపదమునకు యావదర్థమును, కల్పన చేయవలసినదైనను, వయ స్సును సూచింపబడు సంఖ్యావాచకమైన, పదునారు. అను దానికి అర్థాం తరమును. కల్పనచేయడము. గాచాలదని, దోచుచున్నది. ఆకారణ ముచే. పదునారు సంవత్సరముల పర్యంతరము. కన్యకకు వివాహము చాయవచ్చునని, శాస్త్రరీత్యా, చెప్పవచ్చును. "మహాభారతమందు"

"షోడశవర్షాం భార్యాం, విందేతనగ్నికాం" యను "వ్యాసవచనము" స్పష్టమైనది. గాంధర్వ వివాహమునందు మాత్రమె, ఋతుమతికి వివాహము, ఉక్తమైనదనియు. తదితరమైన, బ్రాహ్మ్యాది. వివాహములందు, అదినిషిద్ధమనియు, అనేకులు జెప్పుచున్నారు, "పూతికూశ్మాండాయిత మైన; యీమతమును. గూర్చి, ఆలోచనజేయుటకు సమయము లేదు. బ్రాంహ్మ్యాది విధానములయందు, రజస్వలవివాహము. నిందితముగాదు, వైవాహికమైన వేదమంత్రము. రజోయుక్తమైన. దాని వివాహమును, సమర్థన చేయుచున్నది. "సోమః ప్రథమోవివిదె గంధర్వో, వివిదఉత్తరః తృతీయో, అగ్నిష్టేపతిః తుర్యాస్తే, మనుష్యజాః" యని, ఋగ్వేద, వైవాహికమంత్రము, ఉక్తమైనది, సోముడు, మొదటిపతియనియు. అనంతరము గంధర్వుడనియు, అగ్ని మూడవవాడనియు. నాల్గవవాడగు, మనుష్యుడు, సోమ, గంధర్వ, అగ్ని, వీరు సంభోగము జేసిన నంతరము, మనుష్యుడగు వరుడు, కన్యను, సంభోగము జేయును. ఆకారణముచే వారు నాల్గవపతి, సోమ, గంధర్వ, అగ్ని, సంభోగకాలము, శాస్త్రియుందే ఉక్తమయినది. పైన చెప్పబడిన సంగ్రహమందలి,— "వ్యంజనేతు సముత్పన్నే, సోమోభుంజేతు కన్యకాం" పయోధరైస్తు గంధర్వా, రజసాగ్ని ప్రకీర్తితాః। వ్యంజనోపలక్షితకాల పరియంతరము, సోముడు, పయోధరోద్భేద కాల పరియంతరము, గంధర్వుడు, రజోయోగ కాలపరియంతరము, అగ్నియు, కన్యకను సంభోగము జేయుచున్నారు. అగ్ని సంభోగకాలము రజోయోగ మనగా బహును. అగ్ని మూడవపతి నాలగవవాడు, వరుడైనందునుంచి, రజోయోగానంతరం, కన్యను సంభోగము జేయు వాడాయను. యీవిషయము, గర్భాధాన కాలమందు జెప్పవలసినదనియు దానికి మొదలు వివాహమగునేగాని, సంభోగముగా జాలదనియు కొందరు జెప్పుదురు. అటువంటివియుక్తి. అవకాశములేదు మంత్రము

వివాహమునకు అంగమగును. వరుణ్ణి నాల్గవపతియని చెప్పబడె, మంత్ర విశేషత్వము, పతిత్వమే, వివాహమునకు ఆత్మభూతమైనది. సంభోగముగాదు, సంభోగకాలమును, మంత్రము దెలుపునదైతే, యావలింగబలముచే, వివాహప్రకరణమందు ఉక్తము, ఉండవచ్చు ననుట, పండితులే, ఆలోచించి చెప్పవలెను, వివాహాంగమైన, హోమ మమంత్రమందు. "సోమోదదద్గంధర్వాయ గంధర్వో దదదగ్న యే, రయించపుత్రాంశ్చాదద దగ్నిర్మహ్యా, మథోఇమాం" యనియు న్నది. సోముడు యాచిన్నదానిని, గంధర్వునకు ఇచ్చియుండెను., గంధ ర్వుడు అగ్నికి యిచ్చియుండెను. అగ్ని నాకుయిచ్చెను, నాకు పుత్రులను ధనమును యివ్వగలడు, 'అని హోమమంత్రముయొక్క అర్థము, అగ్ని తనకుదానముచేసెనని వరుడు చెప్పుచున్నాడు. అగ్ని రజోయోగ పర్యంతంవరకు సంభోగము. జేయుచు, తత్పరమే ఆ చిన్నదానిని దానముచేశినాడు, దానప్రవృత్తియిచ్చట, పరిస్ఫుటమైన, భావముచే, విద్యమానమైనది. సంభోగకాలముయొక్క, ప్రవృత్తియైతే నో, అపరిస్ఫుటమైనది. వివాహమంత్రము, వివాహప్రకాశకమైనది మంత్రము చిరకాల కర్మప్రకాశకమైనది. కర్మప్రకాశమైన, ఆమం త్రము ఆకర్మప్రకరణమందే, యుక్తమైనది, శాస్త్రజ్ఞులైన పండితులు, దీనిని తెలిశినవాండ్లుకాలేదు. యీకాలము పండితులు, వైవాహిక మంత్రములను వేరెవిధముగా దెలుసుకొని వర్తించుచున్నారు. ఆవిధ ము, యీప్రబంధమందలి, విచార్యమాణమైనదిగాదు. సోమ, గంధర్వ అగ్ని, వీండ్లు యువరైనది. యిక్కడ ఆలోచనచేయతగ్గ, విషయము కాదు. యిక్కడ చెప్పునది యింతే, యేమనిన. రజోయోగానంతరమే, వివాహమని. తెలుసుకొనదగినది. రజస్వలయైన చిన్నదానిని, వివాహ మందు, ఉత్తమగు దోషశ్రుతి, ప్రాయశ్చిత్త విధియుగా. నివారిత మగును. ఋతుమతియైన కన్యకకు వివాహము, దోషావహముగాదు,

" నిర్ణయసింధు " అను గ్రంథమందలి; రజస్వలయైనదానికి. బ్రాంహ్మ్య
వివాహము. నడవవచ్చునని, చెప్పబడియున్నది. అయితే, ప్రాయశ్చిత్త
పూర్వకముగా నడవవలయునని చెప్పినది. బాల్యవివాహ సాంప్రదా
యము. ప్రారంభమైన పిమ్మటనే, ప్రాయశ్చిత్త ప్రకరణము స్పష్టమైన
దని వ్యక్తమగుచున్నది. క్షత్రియాది యితరవర్ణముల కన్యకల వివా
హము, యవ్వనమునందు, గావచ్చుననియు, బ్రాంహణులకు మాత్రం
అది యుక్తముగాదనియు, కొందరు చెప్పుదురు. ద్రౌపతి, కుంతీ, సావి
త్రి, శకుంతల, మొదలైనవారలు, పెద్దవారైనమీదట వివాహములై
రనియు, బ్రాంహణులకు, అలాగు కాకూడదనియు, ఉదాహరించెదరు.
అట్లుచెప్పు మహాత్ముల జ్ఞాపకార్థముకొరకై, " భవిష్యత్పురాణ " విష
యములను ఉదాహరించెదను. శిల, కౌండిన్యఋషిభార్య, సుమంత
ఋషికొమార్తె. అమెవయస్సునందు అనుమానముంచువారలు పురా
ణమునందుండు, శ్లోకమునే, జదవవచ్చును.

" దృష్ట్వాసుమంతః తాంశీలాం, కదాచిత్ ప్రాప్తయవ్వనాం, తాంద్రృ
ష్ట్వా చింతయామాస, వరాళవిగణయాన్భువి॥ ఇటువంటి దృష్టాంతము
లేమో, అభావములేక యున్నవి, దేవయాని అహల్య, మొదలైన వా
రల అనేక దృష్టాంతరములు గలవు. వేదాది శాస్త్రములయందు,
యుక్తకులవివాహము, అను బోధింపబడియున్నది, మంటియందు ఆడు
కొనుచుండు పిల్లకాయల వివాహము యచ్చటను, చెప్పబడియుండలే
దు. యింకా కొన్నిదృష్టాంతములు, ఇచ్చట వివరించుచున్నాను. "తై
త్తిరీయ్యే కాగ్నికాండ" గృహ్ణామితే; సుప్రజాస్త్వాయ, హస్తంమయా
పత్యా, జరదష్టర్యథా సహా "సత్సంతానము కొరకున్ను, మీపతియగు
నేను జీవితకాలమంతయు, గడపుటకొరకు, మీహస్తమును చేకొంటి
నాను. " వీరసూర్దేవకామ స్యోనశన్నోభవ " శూరులగు, పు
త్రులన్ను జనియించి దేవతలుకు ప్రియురాలవై, మాకు సుఖములొస

గుము, అని యీలాగువరుడు వివాహముగు కన్యకు చెప్పుటకదా, యీ విషయమున చిన్నది వయస్సురాక యీ విషయమును, దెలుసుకొనక యుండిన యేమిప్రయోజనము, యీవిషయముచే, యుక్తవయస్సు కలిగియుండవలయునని, స్త్రీలకు సహవేదాధ్యయ నాధికారము, కలదని, సూచింపబడుచున్నదో లేదో శాస్త్రజ్ఞులైన వారలే యోచించవలెను. "సఖా సప్తపదాభవ సఖాయౌసప్త పదాబభూవ" యేడడుగులు నడచి, మిత్రురాలవుకమ్ము, ఏడడుగుల నడచి, స్నేహితులమైనాము. జైమిని గృహ్యాసూత్రమందు" "తావేహసంభవావ, సహరేతోదధావ హైపుంసే పుత్రాయవేత్తవే" రమ్ము మనమిద్దరము. పుత్రసంతానము కొరకు తగుప్రయత్నము చేయుదము. అని ఈలాగు, చెప్పుటవలన, యుక్తవయస్సు వచ్చియుండడము చేతనేకదా, యీలాగు చెప్పుట మను "ఉత్కృష్టాయాభి రూపాయ వరాయ సదృశాయచ, అప్రాప్తామపి తాంతస్మయి, కన్యాందద్యాద్యథావిధి" ఉత్తమమై రూపవంతుడై, సమానుడైన, వరునకు యుక్తవయస్సురాలు కాకుండినను సమానుడగువరునకు కన్యనిచ్చి యథావిధిగా వివాహము జరిపింపవచ్చును, యుక్తవయస్సురాలు కాకుండినను, అని చెప్పుటవలన సమానుడై రూపవంతుడైన, వరుడు దొరకినప్పటిలో, అట్టివరుడు ఇట్టి సమయమును విడిచిన, పునహ దొరకడను భావనచె, యుక్తవయస్సు కాకుండినను. వివాహము చేయవచ్చునని మనువే చెప్పియున్నాడు. యుక్తవయస్సనగా రజోదర్శనము పిదప. ముందు చెప్పినటువంటి వరుడు దొరకనిపక్షమందు, యుక్తవయస్సగుట వరకును, వరునివెదక వచ్చునని, యుక్తవయస్సయినను, వివాహము జాయవచ్చునని, స్పష్టమగుచున్నది. "త్రీణి వర్షాణ్యుదీక్షేత కుమార్యృతుమతీసతి, ఊర్ధ్వంతు కాలాదేతస్మాత్, విందేతసదృశంపతిం" కుమారి ఋతుమతిఅయిననంతర్గం మూడు సంవత్సరములు నిరీక్షించి పిమ్మట సమానునకు పతినిజూచి, యిచ్చి వివాహ

ముచేయవలసినది. యీలాగు మనువు స్పష్టముగా జెప్పియుండుటంబట్టి సందేహము కించిత్తయినను లేదు. ఋతుమతియైన మూడుసంవత్సరముల పిదపనైనను తండ్రి సమానుడగు వరుని, విచారించి దన్ను యివ్వకుండిన.

శ్లో॥ అదీయమానా భర్తారం అధిగచ్ఛేద్యదిస్వయం ।
నయనఃకించిదవాప్నోతి నచయంసాధిగచ్ఛతి ॥

ఋతుమతియైన మూడుసంవత్సరముల పిదప సమానుడగు వరుని జూచి, తండ్రి, యివ్వకుండిన, తానే, స్వతంత్రముగా, వెళ్ళి సమానుడగు వరునిజూచి, వివాహము చేసుకొనవచ్చుననియు ఇందుచే దోషము కలుగదనియు, మనువు చెప్పి యుంటున్నాడు. మనపూర్వికులు, పురుషపక్షపాతము కలవారని జెప్పుటకు సందేహించు టయినను లేదు, అతిబాల్యవివాహములు జేసిజేసి, లోకమునయంతయు, వితంతువులు ఎక్కువగా నుండుటచే, యీలోకము. సంతానాభివృద్ధిలేక మనస్సునకు ఉత్సాహములులేక యున్నది యావితంతువులు కామము బట్టజాలక, పురుషసాంగత్యము జేసి, గర్భముధరించి, బిమ్మట శిశుహత్యకు బాల్పడుదురు యహహా! జూచితిరా యట్టి క్రూరకార్యము లిట్లు లోకములో రహస్యగర్భస్రావములు జరిగిజరిగి, శిశుహత్యకొల లోకమందంతట బుట్టుకొని అధర్మ ప్రవాహములబలమై, వర్షమునకు ప్రతిబంధకములై యున్నవి వితంతువు కామబాధచే, కుమిలించుట ఒకటి. శిశుహత్య యొకటి క్రూరకార్యములుగు యివిరెంటిచే లోకమునకంతయూ వారిగోడు జుట్టుకొని నానాటికి భరతఖండము క్షీణదశకు వచ్చియున్నది. అతిబాల్య వివాహముచే, గ్రహచారవశాత్తుగా, బాల్యములోనె వితంతుకావడము యొకటి (యిందుకు దృష్టాంతము) ఒకభూమియందు విత్తనములు విత్తగా విత్తనములన్నియు కోమలముగా బుట్టును. రాగరాగ నానాటికి యొకటియొకటె చనిపోవును పదిసంవత్సరములు అయ్యేవేళకు యావృక్షములు బాల్యమందె చాలా చనిపోవును. 100 యేండ్లు అగువేళకు నిల్వ

చేయుట. 4 భాగములలో 1 భాగమే, బాల్యమందున్న చనిపోవు వారలు. బహుమంది చాలాకాలము జీవించియుండు వారు కొంతమంది గాన బాల్యమందు వివాహముచేయరాదు.

బాల్యమందు ప్రథమసంభోగముచే, గర్భమునిల్చి ప్రసవించిన వారిగతి యేమయియున్నదో, తెలిసికొనియున్నారా? బాల్యమందనగా, పదునాలుగు వర్షములలోపల స్త్రీకి సంభోగము, దూష్యమనియు పదునెనిమిది సంవత్సరములలోపల, పురుషునకు సంభోగము దూష్యమనియు, చెప్పియున్నది. 11-12 సంవత్సరముల పురుషులు స్త్రీలు, యిట్టివయస్సునందే, సంభోగమునకు మొదలిడుచున్నారు యిందుకై దేహపాటవము దప్పి బాల్యమునకే, దారుణము మిక్కుటమై చల్ది మొదలగు, రోగాద్యుపద్రవము లుద్భవించి నానాటికి ఆయువు క్షీణించి, స్త్రీపురుషులు దుర్బలులగుచున్నారు "తలితండ్రులు దుర్బలులైనప్పుడు, వారికి జనియించు బిడ్డ, అట్టి దుర్బలత్వముచే గలదియగునని, ముందే గర్భిణీ విధానమునందు, చెప్పియున్నాను. అట్లు బాల్యవివాహములుచేసి కట్టిబొమ్మలు మాత్రదివారిని జూచి సంతోషించి వారిబలము నానాటికి క్షీణించి. వారిసంతానముకూడా బలరహితమైనదై, మనభరత ఖండము, ఆయుస్సు యెక్కువగానుండు వారలేకే క్షీణదశకు వచ్చియున్నది.

(యిందుకు దృష్టాంతము.)

ఒక వృక్షమునుంచి ఫలముకు యివ్వవలెనని మనకు కోర్కె యుండిన మొదట యావృక్షము వేయుభూమి సారవంతమై సత్తువగలది గా యుండవలయును. సత్తువలేని భూమియందు విత్తనమువేసిన మొలకపోవును, వచ్చినప్పటికిని బలహీనమై యంతవరామురికగా చూచుకొన్నను కాయ్యములు లేకుండ యెదిగిలోపల చనిపోవును. యికవేళ బ్రతికినను మంచిఫలములివ్వకపోవును యిట్టిచెట్లునందు పుట్టువిత్తనములు భూరల

వి త్తినట్లయిన దుర్బలమైన చెట్టు బుట్టి హీనమైన ఫలమునిచ్చు బొ త్తిగ విత్తనములేకయే నశించి చెట్టుతాపము లేకయే పోవునుగాన ప్రాయము వచ్చి శరీరదార్ఢ్యము కలిగిన నంతరం వివాహముచేయవలెను.

"అయ్యో" మనమెంత బుద్ధిహీనులు, మనపూర్వపువారలు ... తెలియనివారలు, యీవిషయములను పండితులైనవారలు గమనించి, స్త్రీలు రుతుమతులగుటకుమునుపే వివాహముచేయక వాండ్లకు యిదిమంచిది యిదిచెడ్డఅని, దెలయుట వరవకు నిదానించి యుండవలెను యీ చినదాని తలి తండ్రులు మాభారము మేము దెంచుకొంటే చాలును. అను, పిచ్చియూహానువిడచి. వారుస్వతంత్రించివరుని, వప్పుటవరవకు, లగ్నముచేయుకుండురనియు నమ్మి, జెప్పియున్నాను. "యిట్లువ్రాయుట అన్యాయమనియు. దూష్యమనియు. పితురాచారము, కాదనియు, స్త్రీపక్షపాతియనియు. నన్ను దూషించక యిచ్చటవ్రాసియుండు విషయములను కన్నులారనుజూచి, సంతోషించి, బాల్యవివాహములువదలి స్త్రీ, షేమాభివృద్ధికి, పాల్పడుదరని, ప్రార్థనచేయుచున్నాను. యికనూమీాకు సందేహముండిన మాకు జాబులు వ్రాశినపక్షమున చాలా ధర్మశాస్త్రములు జూపుచున్నాము. యీవిషయమై సందేహపడక వర్తించెదరని, నమ్మియున్నాను.

బాల విధవా వివాహము.

మునుచెప్పినరీతిని విరోధమై వర్తించిన బాల్యమునందే. యుక్తవయస్సురాకనే. యిల్లు తెడునా యేమోయను శంకతోని యుండవలశినది యీకాలమునందు. తుణమాయన్న కలవారలుగాయున్నారు. లోకములో. అధర్మప్రవాహముచే. ప్లేగు, మారికామ్యుపద్రవములుం. మెండుగాప్రబలి జనులను అపమృత్యువు పాలుగా. జేయుచున్నవనుట. అందరికి అనుభవసిద్ధమే అట్లు తెలిసి తెలిసి బాల్యమునందు వివాహముచేస్తూ

ఘూధిన్న దానిపత్తి అపమృత్యువు నొందబడగ చిన్నది. దిక్కు-దరిదాపు లేక యుండగా, పైకనపరచియుండు విషయములను గ్రహించి, అను మానములేక యీవిషయములు. వకరికొకరు చూచుకొని పదిమంది వకకంఠో క్తిగా, నిలచిననేను చెప్పియుండు అంశములు జారిలోకి వచ్చు చున్నవి. పిమ్మట వకరికొకరు చూచుకొని దేశమందంతటను. వ్యాపించు చున్నది. ఇప్పుడే దేశమంతటను వ్యాపించియున్నది. మనమధ్యరాష్ట్రము నందు మాత్రము, తెలివిలేక, దిక్కు-దోచకాపితురాచారము, పితురా చారము అని అన్యాయముగా జెడిపోవుచున్నారు. ఏమిపితురాచారమో తెలియను పితురాచారమునకు. వ్యతిరేకముగా, నడచుట నిషిద్ధమని,కొం దరంటురు, మనము యిపుడు నడచునవన్నియు. నిషిద్ధములుగా వానద్యా వివాహ ప్రకరణములో జెప్పియుండురీతి ఉపనయన ప్రకరణములో. జెప్పి యుండురీతి, సంధ్యావందన, ఔపాసనాగ్ని కార్యనిత్యనైమిత్తిక కర్త లుచేయువారెవ్వరు ధర్మశాస్త్ర విషయములను తెలసి, ప్రవర్తిం చువారెవ్వరు. నిషిద్ధములగు మనము దినుపదార్థములలో కొన్ని విడచియుండు వారెవ్వరు, సముద్రయానము, దూరదేశప్రయాణ ముల, విషయములలో ఆచారములు సరిగా జరుపుచున్నవారలా నల్లీలు మొదలగువాట్లలో నీళ్లుద్రాగక యుందురా, అజాతిబిడ్డతో సమానమగు హోటలు మొదలగువాట్లలో, భుజించక యుందురా, పరనారీసోదరుడై, పరధనముల కాసపడక, ॥యదృచ్ఛాలాభసంతుష్టః యంతదొరికితే, అంతలో దృప్తిని జెందుదురా, కోపములేకయుందురా, యివన్నియు, శాస్త్రనిషిద్ధములుగావా, ॥ఇవన్నిటినీ, సరిగా, ప్రవర్తిం చగల, మహాత్ములు వున్నారా. వారికి యీ విషయములు, తెప్పనేల, ॥కలియుగ మహాత్మ్యమును జరుపు, మనకుమాత్రము యీ విషయము ను తెప్పియున్నాను॥ యీలాగు శాస్త్రనిషిద్ధములగు పనులన్నియుజే యుచు, అబలలగు స్త్రీల విషయములో, ధర్మని రూపణజేయుచున్నా

ము, వారు దిక్కులు లేని వత్తులుగానుండిన గదా, మనము యీలాగు జేయుచుండుట, మనకు రెండు, మూడు, నాలుగు, వివాహములు గావచ్చును. స్త్రీలకుగారాదా, స్త్రీలకు వెదాధ్య యనాధికారమున్ను వుపనయమున్ను, వివాహమున్ను, యివన్నియు గావచ్చునని, చెప్పియున్నది పురుషులకెన్ని విషయములలో, ప్రవేశతకలదో, అన్నివిషయములలో స్త్రీలకు, ప్రవేశతకలదు అట్లుండియు, విధవకు, పునర్వివాహ విషయమై, పురుషులు, మనస్సుకుదెచ్చుకొనక, పురుషపక్ష పాతులమై వాండ్లనుగుట్ల చెట్లుపాలుజేసి సంకటపడునట్లుగా, జేయుచున్నాము అహహా యంతఅన్యాయము, యంతఅన్యాయము. బాల్యమునందే, వివాహమై, విధవయైన, వనిత, విషయములో, మనువు యీలాగు జెప్పియున్నాడు.

శ్లో॥ కామంతుక్షపయేద్దేహం పుష్పమూలఫలైశ్శుభైః।
నతునామాపిగృహ్ణీయాత్ పత్యౌప్రేతేపరస్యతు॥
మృతేభర్తరిసాధ్వీస్త్రీ బ్రహ్మచర్యేవ్యవస్థితా।
స్వర్గంగచ్ఛత్యపుత్రాపి యథాతేబ్రహ్మచారిణః॥

కామము బిగబట్టిన దేహముకలదై, శుభమగు పుష్పఫలములను విడనాడి, మరియొక వరుని నామము నైనను, మనస్సున దలంచక, బ్రహ్మచర్య వ్రతమునునుష్ఠించిన, పుత్రులు లేనిదైనను, స్వర్గప్రాప్తికలుగునని, మనువు చెప్పియున్నాడుగాని, బ్రహ్మచర్య వ్రతమునే, అనుష్ఠించవలెనని, కంఠోక్తిగా చెప్పలేదు. ఈ విషయమంతయు అనుమానమింతయు లేక పారాశరులు సహా॥.

నారద॥ శ్లో॥ నష్టేమృతేప్రవ్రజితే క్లీబేచపతితేపతౌ।
పంచస్వాపత్సునారీణాం పతిరన్యోవిధీయతే॥

పతినష్టుడును అనగా దేశాంతర గతుడును, మృతుడును, సన్యాసియు, నపుంసకుడు, పతితుడును అయిన యీ అయిదాపదలయందును అన్యుడుపతిగా విధింపబడుచున్నాడు.

శ్లో॥ అష్టవర్షాణ్యుదీక్షేత, బ్రాహ్మణీప్రోషితంపతిం।
అప్రసూతాతుచత్వారి, పరతోఽన్యంసమాచరేత్॥

నష్టభర్తృకయగు బ్రాహ్మణస్త్రీ పతిని ఎనిమిదేండ్లు యెదురు చూడవలయును, అప్రసూత నాలుగేండ్లు వెనుక నింకొకని నాశ్రయింపవచ్చును.

శ్లో॥ క్షత్రియాషట్సమాస్తిష్ఠే, దప్రసూతాసమాత్రయం।
వైశ్యాప్రసూతాచత్వారిద్వేవర్షేత్వితరావసేత్॥

క్షత్రియ స్త్రీ ఆరేండ్లుండవలయును. అప్రసూత మూడేండ్లు. ప్రసూతవైశ్య నాలుగేండ్లు అప్రసూత రెండేండ్లు యీనష్టభర్తృకులకు చెప్పినకాలము శూద్రస్త్రీకి చెప్పబడలేదు. బ్రతికియుండిన సమాచారము తెలిసియుండినా యీవిధిద్విగుణమగును అటువెనుక భూత ప్రవృత్తి నిలచిపోయినయెడల అన్యుని వివాహమాడవచ్చును.

శ్లో॥ అతోఽన్యగమనేస్త్రీణాం। యేషదోషోనవిద్యతే।

తేఁ అటువెనుక అన్యునితో సంగమించిన స్త్రీలకు దోషము లేదు అయితే నిర్ణయము రెండేండ్లు మూడేండ్లు అత్యల్పకాలము గావున యీవిధిమాత్రము పునర్వివాహమునకు అనర్హము,

యిట్టివిషయమునకే పునర్వివాహము చెప్పియుండునప్పుడు భర్తమృతుడయిన పునర్వివాహము నిషేధమా, కాదు.

"యస్మయివాచాదత్తాన వివాహమంతరేణాస్యాః పతిరిత్యనేనాపామ్యతే" యవనికొరకు కన్యావాచాదానము చేయబడెనో వాడు వివాహములేకయే దానికి పతియని యీవచనముచేత తెలియపడెనని విజ్ఞా

నేశ్వర భగవత్పాదులవారు వివరించియున్నారు వాగ్దాన మాత్రమున పతియగుటచే బట్టి అట్టి స్త్రీని వాగ్దానముచేసినవాని కివ్వక మరియొక నికి యిచ్చుటలేదా, యిది పునర్వివాహప్రశంసకాదా (యికను నార దులవారు.)

శ్లో॥ ప్రతిగృహ్యతుయః కన్యాం, వరోదేశాంతరంవ్రజేత్ ।
త్రీనృతూన్ సమతిక్రమ్య, కన్యాన్యాంవరయేద్వరం ॥

వివాహమాడినవాడు దేశాంతరముపోయిన మూడు ఋతువులు చూచి ఆకన్యయన్యుని వివాహము చేసుకొనవలయును, అని నారదుల వారు జెప్పియుండుటను జూడగా విధవ ఋతువైన బిమ్మటను వివాహ ము గావచ్చునని సూచింపబడుచున్నది.

"కౌమారా పూర్వవచనే" పాణినీయము 4 వ అధ్యాయము 2 పాదము 13 వ సూత్రము, ఇందులవృత్తి సిద్ధాంతము (కౌమారే త్య విభక్తికో నిర్దేశః అపూర్వత్వే నిపాత్యమిదం అపూర్వపతిం కుమా రీం పతిరుపపన్నః కౌమారపతిః) అపూర్వపతియయిన (అనగా) అదివరకు పతిలేనటువంటి కుమారిని పొందినపతి కౌమారపతి, స్త్రీలకు కౌమారపతి యనగా ప్రథమపతియొక్కడే ధర్మ్యమను అపదలయందు నియోగము చేత సంతానముకొరకు అన్యుడు చెప్పబడియున్నాడు.

శ్రుతి। సోమాంశయుత్రా విధవేవదేవరం,
మర్యంనయోషాకృణుతేసధస్థఆ.
యీశ్రుతి పునర్వివాహమును సూచింపబడుచున్నది.

శ్రుతి॥ యదేకస్మి న్యూపేద్వేరశనే పరివ్యయతి ।
తస్మాదేకోద్వేజాయే విందతే ।
యన్నైకాగ్ం రశనాంద్వయోర్యూపయోః
పరివ్యయతి తస్మాన్నైకా ద్వౌపతీవిందతే ॥

యుందుచేత వకయూపమునకు రెండురశనలను జుట్టుదురో అం దుచేత వకడు ఇద్దరు భార్యలను ఏకకాలమందు వివాహము జేశికొనును, రెండుచేత వకరశను రెండుయూపములకు జుట్టరో అందుచేత వకతె ఇద్దరు భర్తలను యేకకాలమందు వివాహముజేశికొనదు యీశ్రుతియొక్క అర్థమును బట్టి భిన్నకాలమందు మరియొక భర్తను వివాహముజేసుకొనవచ్చునని సూచింపబడు చున్నది.

(అధర్వణవేదము) యాపూర్వంపతిం విత్వా అథాన్యంవిందతే పతిం, పంచౌదనంచ తావజందదా నవియోషితః, సమానలోకోభవతి పునర్భువాపరఃపతిః, యోజనం పంచౌదనం దక్షిణా జ్యోతిషగ్ందదాతి అజాపంచౌదన దానమువలన పునర్భువు, ధిధిషువును, సమానలోకమును సుందురని యర్థము ఇది విధవా వివాహమును సూచింపబడుచున్నది.

(వ్యాసులవారు.)

కన్యాన్యస్మయిప్రదాతవ్యా, వాగ్దానేతుకృతేవరే।
మృతేన్యస్మయి ప్రదాతవ్యా మృతేనప్తపదాత్పురా॥

వాగ్దానమాత్రమునకు పిమ్మట వరుడు మృతిబొందిన ఆకన్యను యన్యుని కియవలశినది, సప్తపదమునకు ముందు మృతిబొందిన. ఆకన్యనన్యుని కియవలశినది.

(వశిష్ఠులవారు.)

శ్లో॥ పాణిగ్రహే మృతేబాల, కేవలంమంత్ర సంస్కృతా।
సాచెదక్షతయోనిస్యా త్పునస్సంస్కారమర్హతి॥

మంత్ర సంస్కార మాత్రమయిన యక్షతయోనికి మరల సంస్కారమును జేయవచ్చును అని చెప్పియున్నారు.

శాస్త్రి(ప్రదీపమందు.)

శ్లో॥ కన్యాన్యస్మయి ప్రదాతవ్యాత ఖాసప్తదాపత్పరం॥

అనుటవల్ల, సప్తపది అనంతరముకూడా పునర్దానము చేయవచ్చును.

(బ్రహ్మపురాణము.)

శ్లో॥ అశ్వాలంబంగవాలంబం, సన్యాసంపలపైతృకం।
దేవరేణసుతోత్పత్తిః, కలౌపంచ వివర్జయేత్ ॥

మనుధర్మశాస్త్రమందు విశేషముగా విధవలు సంతానము కొరకై దేవరునితో సంగమముచేసి సంతానము కలుగజేసుకొనవచ్చును అనిచెప్పియున్నది (బ్రహ్మ) యిది కలియుగమున విరుద్ధమనినారయిందుచే దేవరునికాక వేరెవానిని విధవ వివాహ మాడవచ్చునని సూచింపబడుచున్నదిగాని కలియుగమందు విధవా వివాహము కూడదని బ్రహ్మపురాణమందు యచ్చటను చెప్పియుండలేదు మనువు నహాజెప్పియుండలేదు. ఇంకయు, అనుమానముండిన, విధవయగు స్త్రీ, బ్రంహచర్యవ్రతమునసుష్ఠించితే, సంతానహీనురాలైనను, స్వర్గప్రాప్తిగలుగునని, జెప్పియున్నది.

శ్లో॥ స్మరణం కీర్తనం కేళి ప్రేక్షణం గుహ్యాభాషణం।
సంకల్పోధ్యవసాయశ్చ క్రియానిర్వృతి రేవచ ॥

పురుషుని స్మరణచేయకయుండుట, నోటిచేత,పురుషునియొక్క చర్యలను ఇతరులచే, అనుకొనకయుండుట, పురుషసంయోగలేక యుండుట, పురుషుని జూడకయుండుట, రహస్యముగా పురుషునిచే, మాటలాడక యుండుట, నమ్మకముగా, పకనిమీద మనస్సుచేయక యుండుట పరపురుష సాంగత్యమందు ప్రయత్నము జేయకుండుట, సాంగత్యము చేయుట, మనస్సున వ్యాకులము నొందుట, ఇవేమొదులుగాగలిగిన, (అష్టవిధమైధునాభావాత్ప్రశస్తా, వర్ణిలింగి (బ్రంహచారి) యనబడుచున్నదిగాన. అష్టవిధమైధునములచే, ప్రశస్తమైనదే; బ్రంహచారి యనబడుచున్నది, యిప్పటికాలములో బ్రంహచర్య వ్రతమున నుష్ఠించక

యుండువిలంతువులకు నరకప్రాప్తి తప్పునుకదా. యట్లయినను నరక ప్రాప్తితప్పదు అని భావనచేసుకొని ఇట్లిప్రవర్తించకూడదా, ఇట్లు ప్రవర్తించుట, యిహలోక సుఖము జరుగును, పరలోక సుఖము నహి, జరుగుననుటకు (పరాశరుల) వాక్యమేకలదు. వుభయ భ్రష్టత్వమునకు పాల్పడక దేహపోషణకలుగ జేసుకొనవలయును. అయితే యవరెవరిమతము. యేయేయుగములందు ఉపయోగపరచవలెననగా,

శ్లో॥ కృతేతుమానవాః ప్రోక్తాః త్రేతాయాం గౌతమాస్మృతాః।
ద్వాపరేశంఖలిఖితౌ కలౌపారాశరస్మృతాః॥

కృతయుగమునందు, మనుధర్మశాస్త్రమున్ను, త్రేతాయుగమునందు, గౌతముల ధర్మశాస్త్రమున్ను, ద్వాపరమందు శంఖలిఖితులధర్మశాస్త్రమున్ను, కలియుగమునందు పరాశరుల ధర్మశాస్త్రమునున్ను, అనుసరించి వర్తించవలెనని చెప్పియున్నది. కొన్నివిషయములు, అట్లను చెప్పియున్నారు. ఇట్లను నహిచెప్పియున్నారు. అటుయిటు చెప్పియుండు కారణముచే, మనకిష్టమైన దానియందు, మనము ప్రవర్తించవచ్చును ఈ విషయమై, ఇంకాఅనేక పంక్తులుగలవు. ఇచ్చట గ్రంథవిస్తర భీతిచే, కొన్నిమాత్రము చెప్పియున్నాను. వెలనాడు వారు ములికినాడు, వారు వంగిపురము వారు తెలగాణ్యం, వారు ఈనలుగురు పరస్పరము ఇచ్చి తీసుకోవడము. చాయవచ్చును, ఈ విషయముగా అనేక పంక్తులు దృష్టాంతములు గలవు. వెలనాడు ములికినాడు, వంగిపురము తెలగాణ్యం ఈనాలుగు గ్రామములు వకటేస్థలమునందుండినవి యనియు, కాలానుసరణి, ఈనాలుగు తెగలవారు, వారి వారి కిష్టమైన స్థలములయందు వచ్చి చేరియున్నారనియు ఈ నలుగురికి పరస్పర వివాహములు జరుగుచుండెననియు, చాలా, పురాతన గ్రంథములయందు తేటగానున్నది. జగద్గురువులగు శ్రీ శృంగేరి సచ్చిదానంద భారతీ స్వాములవారు 2 సంవత్సరములక్రింద మనభరత ఖండ

నివాసులగు బ్రాహ్మణులకు అనుజ్ఞ యిచ్చియున్నారని విన్నాను, (యేమన) పంచనాడుల వారు (అనగా) వేల్నాడు, ములికినాడు, బడగనాడు, సీర్నాడు వేగినాడు. వీరు పరస్పరవివాహములు జేసుకోవచ్చుననియు, పంచకంబులు, పంచద్రావిడులు, వీరందరు, పరస్పర వివాహములు చేసుకోవచ్చునని అనుజ్ఞ దయచేసినారు. ఈ విషయములు మనకెవ్వరికిని తెలియకనె పరస్పర వివాహకార్యములు జరగకమును, అనుచితములని, కొందరు పెద్దవాదములు, జేయుచున్నారు. ఈ విషయమందు, ఇంచుకైనను సందేహములేక ఈ నాలుగు తెగలవారు, పరస్పర వివాహములు జేసుకొనవచ్చును. ఈవిషయమును గమనించి, ఈనాలుగు తెగలవారు పరస్పర వివాహముచేసుకొని, భరతఖండమును వృద్ధిపరచుటకు ముఖ్యోద్దేశమిదియె, ఇప్పుడు ప్రస్తుతము, బెంగళూరు, మహిసూరు, ఈ ముఖ్యపట్టణములయందు వెలనాడు ములికినాడువారు, పరస్పర వివాహములు, జేసుకొనియున్నారు. ఈ విషయమందు, పరస్పర వివాహములు, జేసుకొనవచ్చునని, నిర్దేశించిరి. బ్రం॥శ్రీ॥ మద్దగిరి, స్కూల్ హెడ్మాస్టరుగారగు వేదాధ్యయన సంపన్నులైన, సమస్తభాషలయందు పురాణేతి హాసములను ప్రవర్తించు, మహానుభావులైన భూలోకమునందు, నెంకిరే సరస్వతియని కీర్తివహించి యుండునట్టి, శ్యామశాస్త్రిలవారికి, వ్రాసి తెలుసుకొనవచ్చును. ఈ విషయమున ఇంచుకయైనను సందేహములేక, నమ్మకముగా, ఈనాలుగు తెగలవారు ఈ పంచనాడులవారు పరస్పర వివాహములుచేసుకొనవచ్చునని, వారి యభిప్రాయముగలదు. భరతఖండనివాసులగు, ఓ భ్రాతలారా ముందునేను చెప్పియుండు బాల్యవివాహము. విధంతు వివాహము, క్రింద కనుపరచియుండు వారికి పరస్పర వివాహములు. మొదలైనవి, చూచి, అందలి విషయములను గ్రహించి యువిదూష్యములని యెంచక, దేశాభివృద్ధికొరకు, పాటుపడుమరని, మిక్కిలి విధేయుడై, ప్రార్థ

నాపూర్వకముగా జెప్పియున్నాను. దేశము గోవుల ధర్మశాస్త్రము లంతయు వకటేకదా, యీదేశమునకు వేరు ఆదేశమునకు వేరు కలదా, ఈరీతి వచనములు జెప్పియుండుట చూడ, వకరుపి వివాహము కాకమునుపే ఋతుమతి అయి దురాచారము నడచుచుండిన స్త్రీనిచూచి అతనికి సహింపులేక అది దూష్యమని అతను చెప్పియుండవచ్చు, మరి వకరుపి సహింపుకలిగి అతను అట్లు చెప్పియుండవచ్చునని యోచించవచ్చును గదా. యిదిగాక పూర్వమందలి మనపెద్దలు ధప్పము గుడ్డలు గప్పుచు గట్టుచు. మంటిపాత్రలలో వంటజేయుచుండిరి యిపుడు అవిపోయి మంచిబట్టలు వచ్చినవి మంచిపాత్రలు వచ్చినవి ఆలాగుననే పితురాచారమని వాట్లనె మనము అనుభవింపరాదా పితృవులు ఆచరించుచుండిన విషయములన్నియు మనము పునహా వారిలోకి దెచ్చిపెట్టుచున మన పిదితురాచారమె అదికాక స్త్రీలయందుమాత్రము పితురాచారము మాయందులేదా దేశమందంతటను వకటేశాస్త్రము వుండగా దేశములలో యన్నివిషయములు మారినవి మనకుమాత్రము బుద్ధితక్కువవారై వర్తించుచున్నాము. అట్లు వర్తించక బాల్య వివాహము విడచి, ఋతుమతి వివాహములు బాల విధవావివాహములు జేయుచు ఐకమత్యము కలిగి దేశాభివృద్ధికై పాటుపడుచుండవలెను బాల్యవివాహముజేయక ఋతుమతి వివాహము జేసిన నంతరం విధవవైన వనితకు పునర్వివాహము జేయకూడదు బాల్యమందు వివాహమై ఋతుమతికాకముందు పతి చనిపోయినను ఋతుమతియైన పిమ్మటను పతి సంభోగములేని ముందు పతి జనిపోయినను పునర్వివాహముగావచ్చును. పతిసంభోగానంతరం పునర్వివాహము దూష్యము మంటియందు ఆడుపిల్లలకు పతి చనిపోయిన పునర్వివాహముజేసి నక్కులమునందు వనిటాటులకు గలుపుటకు యిష్టములేనియడల ఆ తెగను వేరె వుంచవచ్చును భోజన ప్రతిభోజనములు గావచ్చును అది నహా వారివారి యిష్టానుసరణి గావచ్చునుయీలాగునర్వులుగమనించి ప్రవర్తించవలెను.

పురుషవిద్యా.

స్త్రీలు విద్య నేర్చిన పురుషులను విద్యాహీనులని, దూషించుచున్నారని చెప్పియున్నాను. యీ కారణమునుబట్టి పురుషులు విద్యను చక్కగా అభ్యసించవలనే కాని స్త్రీలు కొంచెముగా విద్య నేర్వవలెను,

శ్లో॥ విద్యానామనరస్యరూపమధికం ప్రచ్ఛన్నగుప్తంధనం।
విద్యాభోగకరీయశస్సుఖకరీవిద్యాగురూణాంగురుః।
విద్యాబంధుజనోవిదేశగమనేవిద్యాపరాదేవతా।
విద్యారాజసుపూజ్యతేనహిధనం విద్యావిహీనఃపశుః॥

విద్యపురుషునికి మంచిరూపమునిచ్చును రహస్యముగా దాచిన ధనముగాను, భోగము నిచ్చునదిగాను, మంచికీర్తియుతునిగా చేయదగినదిగాను, మంచిసుఖమును జేయదగినదిగాను, సమస్తమైన వారిని శిష్యులునుగా జేయదగినదిగాను, దేశమందరిని బంధువులనుగా జేయదగినదిగాను, సమస్తదేశములను జూపించునదిగానున్న ముఖ్యమైన దేవత సహాయముగా నుండినట్లుండును. రాజులచేత సహాపూజింపబడును. ఎంతధనము వుండినను ప్రయోజనము లేదు, విద్యలేనివాడు పశువుతో సమానము.

గీ॥ త॥ విద్యయొసగును వినయంబువినయమునను।
బడయుపాత్రత పాత్రతవలన ధనము।
ధనమువలనను ధర్మంబు దానివలన।
నైహికాముష్మిక సుఖంబులందునరుడు॥

విద్యనేర్చిన వినయముకలుగును, వినయముచే, యితరులచేత మెప్పించుకొనుటకు శక్తుడగును. యిప్పించుకొనుట శక్తుడగు కారణమున, ధనముకలుగును, ఆధనముచే, ధర్మబుద్ధి పుట్టును. ధర్మబుద్ధిచే, యిహలోక పరలోకసుఖములు పొందగలడు.

శ్లో॥ రూపయవ్వనసంపన్న విశాలకులసంభవః ।
విద్యాహీనానశోభంతే పాలాశకుసుమంయథా ॥

మంచిరూపవంతుడై నప్పటికిని, యవ్వన ధనవంతుడైనను, మంచి కులమందు జన్మించినను, మోదుగ పుష్పమువలనే, విద్యలేనివాడు ప్రకాశించడు.

శ్లో॥ ఏబాలభావేనపఠంతివిద్యా కామాతురాయవ్వనసష్టచిత్తాః ।
తేవృద్ధభావేపరిభూయమాన దహంతిగాత్రంశిశిరెయథాబ్జం ॥

బాల్యములో యవ్వడు విద్యనేర్వక పోవునో, యవ్వనమునందు కామాతురముచే, మనస్సు చపలమైనవారలై, వర్తించుచున్నారు, వృద్ధత్వమున మంచి సభలకుపోయిన ద్రోప్పించుకొనినవారలై, అప్పటిలో బాల్యమందు విద్యనేర్వక పోతినే, కుంతికాయి అయితినే దైవమా నాయొక్క జన్మకీర్తికి కారణముకాకపోయనే, అని హృదయము కుళ్లుచున్నది, కాబట్టి హే మిత్రులారా, విద్యతో సమానమైనది. యావదిలేదు, సర్వప్రయత్నములలో, విద్యయే ముఖ్యకారణము.

శ్లో॥ మాతేవరక్షతిపితేవ హితంనియుంక్తే ।
కాంతేవచాభి రమతిత్యపనీయ్యఖేదం ।
కీర్తించదిక్షువితనోతి తనోతిలక్ష్మీం ।
కింకింనసాధయతి కల్పలతేవవిద్య ॥

విద్య తల్లివలెనె సంరక్షణ చేయుచున్నది. తండ్రివలనే, హితమును బోధించుచున్నది. భార్యవలనే, సుఖము నిచ్చుచున్నది, ఖేదమును పోవుచున్నది, దిక్కులయందు, కీర్తిని ప్రచురము చేయుచున్నది. లక్ష్మిని యిచ్చుచున్నది, యేమిటినికాని అసాధ్యముగా చేసును, అన్నిటిని సాధ్యముగా చేసును కల్పలతతో సమానమైన, విద్యను సాధించవలెను.

శ్లో॥ గాఢంగుణవతీవిద్యా నముదేవినయంవినా ।
మూఖాాపవముదేభూయా న్మహాత్మ్యవినయాన్వితా ॥

హెచ్చైనగుణము కలిగినవిద్య, వినయములేకున్న ప్రకాశిం చను విద్య ఉండినవానివద్ద వినయముండిన, అందరివద్దను శోభించ బడును, గాన విద్యయే, భూషణమునకు ముఖ్యకారణము ధనముచేతనే, సర్వకార్యములు జయప్రద, మగును.

ధనము దానిచెడుపు.

శ్లో॥ ప్రకాశయత్యహంకారం ప్రవర్తయతితస్కరాన్ ।
ప్రోత్సాహతిదాయాదాన్ లక్ష్మీఃకించిదుపస్థితా ॥

సిరికొంచెము వచ్చినదై, అహంకారమును పెంపుజేయును, దొం గలును రప్పించును, జ్ఞాతులను, ప్రోత్సాహపరచును.

శ్లో॥ శృణ్వంతేవవపృచ్ఛంతి పశ్యంతోపినజానతే ।
విడంబనానిధనినాః స్తోత్రాణీత్యేవమన్వతే ॥

ధనవంతులు విన్నదానినే అదియేమని యడుగుచుందురు కని యు తెలిసికొన జాలకుందురు. తమనుయితరులు, పరిహాస్యజేయుచుండిన ను, స్తోత్రము జేయుచున్నారని, తలంచుచుందురు, ధనమురాగానే వివే కము పోవునని యభిప్రాయము.

శ్లో॥ తృణమాత్రంగ్రహావేశో యామమాత్రంసురామదః ।
లక్ష్మీమదస్తుమూఖాణా మాదేహమనువర్తతే ॥

గ్రహముయొక్క ఆవేశము తృణమాత్రమై యుండును, కల్లు యొక్క మదము, జాముసేపుమాత్రము యుండునుగాని, మూఢులకు, సిరివలన గలిగిన మదమైననూ, దేహముండువరకు నివర్తింపనేరదు గాన ధనము వుండినపుడు, పొగుడుచేత లోభిగాకుండక దానధర్మ పరోపకా

రములు చేయుచు ప్రవర్తించవలెను, లోభివిషయము కొంచెముగా ముందు చెప్పియున్నాను. ఇచ్చటను చెప్పబోవుచున్నాను.

లోభి.

శ్లో॥ కుచ్ఛ్రోపవాసోధర్మేషు భైషజ్యేషుచలంఘనం।
జపయజ్ఞశ్చయజ్ఞేషురోచతే లోభశాలినాం॥

లుబ్ధులకు సకలవ్రతములలో కటిక యుపవాసముండు వ్రతమే శ్రేష్టము, సకలచికిత్సలలో, లంఘనమే పరమౌషధము, సకల యజ్ఞములలో, జపయజ్ఞము. సర్వోత్తమమని, దోచుచుండును. ఇందుచే, లుబ్ధాగ్రేసర. చక్రవర్తులకు, అన్నివిషయముల, ధర్మము బోవునదేవియు నరిపడదు.

శ్లో॥ కింవక్ష్యతీతిధనికా ద్యావదుద్విజతేమనః।
కింప్రక్ష్యతీతిలుబ్ధోపి తావదుద్విజతేతతః॥

ధనములేనివాడు ధనమడుగుటకై, ధనవంతుని యింటికివచ్చి, అడిగిన నేమనునోయని, భయపడుచుండును, వీనిని చూచిన, ధనికుడును, వీడేమడుగునో యని, భయపడుచునే యుండును. లోభి ధనము విడుచుటకు, ప్రాణము విడుచువానివలె, భయపడుచుండును.

శ్లో॥ సర్వమాతిథ్యశాస్త్రార్థం సాధూక్కుర్వంతిలోభినః।
భిక్షాకబళమేకైకం పహిపశ్యంతి మేరువత్॥

అతిథికి పెట్టు ముక్కకబళము మేరుపర్వతముతో సమానమని, శాస్త్రములందు చెప్పబడియున్నది. లుబ్ధులు ముక్కకబళమును మేరుపర్వతము సమానముగా జూచి, బిక్షము పెట్టజాలకుండుటచేగాన, యాశాస్త్రార్థము వీరికి ప్రత్యక్షముగా గనబడుచున్నది.

శ్లో॥ లుబ్ధానాంయాచకశ్శత్రు శ్చోరాణాంచంద్రమారిపుః।
జారస్త్రీణాంపతిశ్శత్రుః మూర్ఖాణాంబోధకోరిపుః॥

లుబ్ధుడు యాచకుని శత్రువుగాచూచును, దొంగలు చంద్రుని శత్రువుగాచూతురు. జారస్త్రీపతిని శత్రువుగాచూచును, మూర్ఖులు బోధచేయువానిని, శత్రువుగాజూతురు. ధనమువుండి, లోభియైన వానికి లేకా, ధనముకలవానికే, సంపద్రోగమను, వకరోగముకలదు.

శ్లో॥ వికృతయతిగాత్రయష్టిం వాచంమూకయతి నయనమంధయతి।
బధిరయతికర్ణకుహరం సంపద్రోగోయమద్భుతంజగతి॥

సంపత్తుకలవాడు, వికారముగా చేష్టలుజేయుచు, దేహమును యేదో వకరీతిగా, కదలించుచుండును. యవరైనను వచ్చి మాట్లాడించిన తటాలున మాటలాడక యేదోవక విధమైన, మదముచేత, మాటలాడక మూగివానివలె వుండును. యన్నిమాపులుచూచిన మనుష్యులనైనను యేదోవక విధమైన గర్వముచే, యన్నడో నిన్నుచూచినట్లుండెనని చెప్పును. చెవిటివానివలే, విన్నదానినే తిరిగి యేమనియడుగును, గాన సంపద్రోగములచే యుక్తమైన, వారల చెంతకుబోయి, యాచించుట మహానీచపు పనికదా.

యాచ్ఞాదూషణ.

శ్లో॥ దీనాదీనముఖైస్సదైవ శిశుకై రాకృష్ణజీర్ణాంబరా।
క్రోశద్భిఃక్షుధితై ర్నిరన్నవిధురా దృశ్యానచేద్గేహినీ।
యాచ్ఞాభంగభయేనగద్గదగళ త్రుట్యద్విలీనాక్షరం।
కోదేహీతివదేత్ స్వదగ్ధ జఠర స్యార్థే మనస్వీపుమాన్॥

దరిద్రులగుటచేత, దీనమైనముఖము గలవారలై, ఆకలిచేత, బాధింపపడుచు రోధనముచేయుచున్న బాలురచేత, లాగబడుచున్న, వస్త్రముకలదియును, (అనగా) "అమ్మా అన్నమే అమ్మా పొప్పాలే" అనునట్టి బిడ్డలతోగూడుకొనిన, భార్యయందు, ప్రియముచే లోకములో ధీరుడైన యేపురుషుడు, పొట్టకొరకై యాచించినయడల, వ్యర్థ

మైపోవునేమోయను భీతిచేత, భిన్నభిన్నములై, మధ్యమధ్య నిలిచిపోవుచున్నవియును, అయిన యుత్తరములు కలుగునట్లుగా, దీనుడై అయ్యానాకు యేమైనా సహాయముచేయుమని యాలయించుగును, అడుగకుండుటయే మంచిదైనందువల్ల,—

శ్లో॥ ఉత్తమామానమిచ్ఛంతి ధనమానౌహిమధ్యమాః ।
అధమాధనమిచ్ఛంతి మానోహిమహతాంధనం ॥

ఉత్తములు గౌరవమును గోరుదురు మధ్యములు, గౌరవమును ధనమును గోరుదురు. అధములు ధనమునే గోరుదురు. ఉత్తములకు, గౌరవమే ధనముకదా. (అయితే) మనమిట్లు చెప్పుటవలన ప్రయోజనమేమి.

శ్లో॥ నబంధుమధ్యే ధనహీనజీవనం ॥

బంధువులమధ్య నిర్ధనుడై బ్రతుకియుండుట, శ్రేష్ఠమైనదికాదు, అయినను.

శ్లో॥ త్యజంత్యసూన్ శర్మచమానినోవరం ।
త్యజంతినత్వేక మయాచిత వ్రతం ॥

మానవంతులు, ప్రాణమైనను విడుచుచున్నారుగాని అయాచిత వ్రతమును విడువరు. పైనచెప్పినవారలు బంధువులనైనను యాచించుదురు. వారికి యీప్రమాణములు చెడ్డవేకదా. చద్దకైనను వారిస్వభావము పోవునా.

శ్లో॥ స్వభావోనోపదేశేన శక్యతేకర్తుమన్యథా ।
అంగారశ్శతధౌతేన మలినత్వంనముంచతి ॥

"ఇతి చాణక్యధృతం" యెవ్వడు వానిస్వభావమెట్టిదో దానిని విడువను తొగ్గునూరు పర్యాయములు కడిగినను వానినలుపు పోదు నను.

శ్లో॥ అర్థాతురాణాం నగురుర్న బంధుః ।

ధనార్జనము జేయువారికి గురువుబంధువని, దెలియక యాచింతురు అటుయాచించి కూడబెట్టిన.

శ్లో॥ అర్థానామార్జనే దుఃఖం ఆర్జితానాంచరక్షణే ।
నాశే దుఃఖంవ్యయే దుఃఖం కిమర్థం దుఃఖభాజనం ॥

ధనము సంపాదించునప్పుడు దుఃఖము సంపాదించిన, కాపాడునప్పుడు దుఃఖము, అదిపోయినయడల దుఃఖము, కర్చగునప్పుడు దుఃఖము, యిట్టి దుఃఖమునకు పాలగుటయేటికి, అనిన ధనమువలదనుటకాదు. ధనము వుండుట మంచిదే.

శ్లో॥ మాతానిందతినాభినందతిపితా భ్రాతానసంభాషతే ।
భృత్యఃకుప్యతినానుగచ్ఛతిసుతః కాంతాచనాలింగతి ।
అర్థప్రార్థనశంకయానకురుతే ప్యాలాపమాత్రం సుహృత్ ।
తస్మాదర్థముపార్జయశ్రుణుసఖే చార్థేనసర్వేవశాః ॥

"ధనము" చేత లేనివానిని, తల్లిదిట్టును, తండ్రి సంతోషించడు సోదరడు మాటాడడు సేవకుడు కోపగించును. కొడుకు వెంటరాడు భార్య కౌగిలించుకోదు, స్నేహితుడు డబ్బడుగననే యూహతో, కండ్లకగపడడు, కావున నామాటవిని, "యోమిత్రులారా" ధనము సంపాదింపుడు, ధనముచేతనే యల్లవారలు, వశులవుదురు, లోకములో దరిద్రుడైనను కష్టమే, ధనవంతుడైనను కష్టమే, యని కదా చెప్పియుండునది, ధనవంతుడైనప్పటిలో, లోభిగానుండుటనే కష్టము, లోభిగాలేక దాతయైయుండిన కష్టము లెందుకుగలుగును, దాతృత్వముచే కష్టములన్నియు తొలిపోవును, అందరు బంధువులే, అందరు దగ్గరవచ్చువారలే, రాజాధిరాజునైనను వశ్యము జేసుకొనవచ్చును, యిచ్చుటలో యింతొకటి వున్నది.

దత్తాపహారము.

శ్లో॥ అవర్ణః కురుతే వర్ణః కురుతే వదన్నపినకురుతే।
ఉత్తమ మధ్యమ నీచాః పనసామ్రః పాటలీవృక్షాః॥

చెప్పకనేయిచ్చువాడు, చెప్పియిచ్చువాడు, చెప్పియివ్వనివాడు, ఉత్తమ, మధ్యమ, నీచులనియు, పనస, మామిడి, దాసాన, చెట్లతో సమానులనియు జెప్పుదురు "అవియెట్లనగా" ఋతువాసన్నమైనతోడనే పనసచెట్టు, పుష్పమువేయకనే, కాయకాచును, చెప్పకయిచ్చువాడు పనసచెట్టుతో సమానమని చెప్పుదురు. మామిడిచెట్టు, ఋతువాసన్నమవుతూనే పుష్పమువిడచి కాయకాచును. చెప్పియిచ్చువాడు, మామిడిచెట్టుతో సమానమని చెప్పుదురు. దాసానపుచెట్టు, పుష్పము విడచి, చూచుటకు అందముగా నుండును. అదియెప్పుడు పుదిరిపోవునో, యెవ్వరికిని తెలియకనే, పుడురిపోవునుగదా, చెప్పినను యివ్వనివాడు దాసాన చెట్టుతో సమానమని, జెప్పుదురుగాన, నిర్భాగ్యులైన నీచులు, యిస్తామని, ఆశను కల్పనచేశి, యివ్వకుందురు. యిది యెట్టిక్రూర కార్యమో యోచించుడి, (ఇదిగాక) యిచ్చినదానిని వెనకకు దీసుకోవడము, మాటయిచ్చి తప్పడము. మహారౌరవాది, నరకమని శాస్త్రమునందు జెప్పబడియున్నది, (యితిహాసము) వైకుంఠవాసుడగు, నారాయణుండు లోకకంటకులగు రావణ కుంభకర్ణులవధార్థమై దశరథ రాజగర్భంబున కోటిసూర్య ప్రకాశమానుడై, సంపూర్ణాంశచేత జన్మించి తాటకిని వధియించి, అహల్యాశాప విమోచనంబుచేసి, సుబాహునిహావదచి, విశ్వామిత్ర యాగంబుగాచి, మునులకు మోదంబుబుట్టించి, హరవిల్లువిరచి, సీతను పెండ్లియాడి, పరశురాముని భంగపరచి, అయోధ్యప్రవేశించి. తండ్రియాజ్ఞచే, భార్యాతమ్మునియుతుడై, దండకారణ్యంబు ప్రవేశించి మునులకు దర్శనంబిచ్చి తమ్మునిచే, శూర్పణఖముక్కు చెవులుగోయించి ఖరదూషణ త్రిశిరాది రాక్షసుల సంహరించి లోకకంటకుడగు రావణు,

చే, భూజాత అపహరింపబడినదికాగ, మాయామృగమను మారీచుని సంహరించి, సీతను వెదకుచు, జటాయువునకు అగ్నిసంస్కారముగా వించి, శబరికి కైవల్యపదవినొసగి, సుగ్రీవునిచే సఖ్యంబుగావించి, వాలిని వధియించి, సుగ్రీవునకు కిష్కింధ రాజ్యపట్టాభిషిక్తము జేసి, ఆంజనేయులచే, సీతక్షేమమరసి, డెబ్బదిరెండువెల్వల కపిసైన్యముచే, దండువెడలి, వారిధిగట్టించి, మేఘనాథ, కుంభకర్ణ, అతికాయ, మహాకాయ, మహోదర, మహాపార్శ్వ విరూపాక్ష, అకంపన, రక్తాక్ష, హరినాక్ష, రావణుడే మొదలుగాగలగిన, సంఖ్యకు మిక్కుటమైన, మూలబలమును రావణుని వధియించి, సీత అగ్ని ప్రవేశంబు చేసినపిదప సీతతోగూడి, విభీషణసుగ్రీవ, ఆంజనేయ, జాంబవ, దంగద, నల, నీల, మైంద, ద్వివిద, శరభ, రుషభ, కేసరి, గవాక్ష, హరిరంభ, సుషేణ, గజ, గవయులతో గూడుకొన్నవాడై, రామచంద్రుండు, లంకాపట్టణమును, జాడవలెనను వుద్దేశముతో, పూర్వద్వారమున, మొదట కోట.—

శ్లో॥ శతయోజనవిస్తీర్ణం త్రింశద్యోజనమాయతం।
అష్టద్వారంపురీంలంకాం॥

అనునట్టి విస్తీర్ణముగల యిట్టి లంకాపట్టణముయొక్క మొదటి కోట పూర్వద్వారమును, ప్రవేశించిన వాడుకాగా, పూర్వద్వారముననే రావణాసురుడు, పౌర్ణమియందు పండువెన్నెలలో, సురకామినులతో, సురతదేల్చు వజ్ర, వైడూర్య, మాణిక్య, గోమేధికంబులచే, చెక్కబడియుండు, పుష్యరాగశిలనుజూచి, శ్రీరామచంద్రుండు, తనమనస్సున నిట్లని దలంచె, "యహాహా" ఇదియంతరమ్యంబు, దీని చూచినమాత్రమునసే, జాలువాభొమ్మవలే నామనస్సు దీనియందు ఆవరింపబడియున్నది, పూర్వద్వారమునసే, యిట్టి రమ్యమగు వస్తువునుజూచి తినియికలంకయంతయూ జూచిన పట్టణమును విడిచిపోవ బుద్ధిపుట్టుచున్నదో, లేదో, యీపుష్యరాగ శిలను దీసించుకొనిపోయి అ

యోధ్యాపట్టణ పూర్వద్వారమందుంచిన, యంతశోభాయమానముగా నుండునని దలంచుచుండగా చిరంజీవియయి బహుకాలమువాడగు జాంబవంతుండు. శ్రీరాములు మనస్సున దలంచినది. తెలుసుకొన్నవాడై, వేగిర, శ్రీరాములను సమీపించి, శ్రీరాముల యెదుటనిలచి, చేతులు జోడించుకొని, యిట్లనుచున్నాడు. శ్రీరామచంద్రా, తాము యీలాగు యోచనచేయుట యుక్తమా.

శ్లో॥ ఇంద్రందద్వ్యాత్ మమంథ పూర్వజలధింపంచాననంపద్మజం।
శైలాన్పక్షయుతాన్ హయానపితథాన్ లక్ష్మీపతింపింగళం।
వార్ధింశుద్ధజలం శివంశితిగళం కామంచసద్విగ్రహం।
జానేసర్వమిదం రఘూద్వహపతే దత్తాపహారంవినా॥

ఇంద్రునకు రెండ్లుకండ్లు వుండగా జూచియుంటిని యిప్పుడు వెయ్యికండ్లు కలవాడుగానున్నాడు. బ్రహ్మకు అయిదు ముఖములుండగా చూచియుంటిని, యిప్పుడు నాల్గుముఖములై సముద్రమును దరువక ముందు జూచియుంటిని, సముద్రమును దరచియున్నారు, కొండలకు, గుట్టములకు రెక్కలువుండగా చూచియుంటిని, యిప్పుడు లేవు, లక్ష్మీపతియగు నీవు పచ్చనైన వన్నెగా నుండినప్పుడు చూచియుంటిని, యిప్పుడు నల్లనైన శరీరము గలవాడుగానున్నావు. సముద్రమందుదకము మంచినీళ్లుగానుండ జూచియుంటిని, యిప్పుడు క్షారోదకముగా నున్నది. పరమేశ్వరుని కంఠము తెల్లగానుండ చూచియుంటిని, యిప్పుడు నల్లగానున్నది, మన్మథుడు మనుష్యునివలనే, సద్విగ్రహముగా నుండడము చూచియుంటిని, యిప్పుడు మన్మథుడు ఆకార రహితుడైనాడు రామచంద్రా, యివన్నియు నేను చూచినాను. యిచ్చిన దానిని వెనక్కితీసుకొను వటువంటివానిని, మాటయిచ్చి లేదు అనువానిని, నేనుగానను మహాత్మా, తాము సముద్రంగట్టునప్పుడే, విభీషణునికి. లంకారాజ్యము పట్టాభిషేకముచేసి, లంకను విభీషున కొసంగియున్నారు.

అతనికి తాము దారబోసినట్టుగా లేదా లంకలోనున్న వన్నియు, అతని విగావా, తాము పునహా వెనుకకుతీసుకోవలెనని యోచించడము. మంచిదిగాదు రవరవాది నరకములకు కారణముగదా, తాము యీలాగు యోచించకూడదని చెప్పగా శ్రీరాములవారు లంకాపట్టణములో ప్రవేశము జాయకనే, వెనక్కువెళ్ళిరని, మనగ్రంథములలో జెప్పియున్నది, గాన యిచ్చిన దానిని వెనక్కుతీసుకోక ఆడినమాట తప్పక, సజ్జన సహవాసముజేయుచు, దుర్మార్గులతో సహవాసముచేయక యుండవలెను సజ్జనులగు మిత్రులు మంచిసమయమునకు బనికివచ్చు చుందురు.

మిత్రత్వము.

శ్లో॥ వాగ్వాదశ్చార్థసంబంధః పరోక్షే దారభాషణం ।
యత్ర మిత్రత్వ మిచ్ఛంతి తత్ర త్రీణి నకారయేత్ ॥

మిత్రత్వముండుచోట మూడు విషయములు, విడవవలయునని జెప్పియున్నది. వాగ్వాదము చేయరాదనియు, లావాదేవి చేయరాదనియు, మిత్రులులేని సమయమందు, మిత్రునిభార్యతో, మాటలాడుచుండరాదనియు, జెప్పియున్నది "హేసోదరులార" మిత్రత్వ ముండుచోట, యీ మూడుజాబులు విడిచిపెట్టుడి. యిది విడువక మిత్రుల యొక్క భార్యలతో సహవాసముజేయుట యంతక్రూరకార్యమో. యన్నిపాపములకు మూలమో యోచించుడి, అయితే యీవిషయము. కొందరు స్త్రీలు గమనించరు, నాభర్తకు యితడు మిత్రుడే, నేను యితనిని మోహించితే, వారిద్దరికి ఉవ్వాళాములుబుట్టునే, అనియోచించరు. మీరైనను యీవిషయమును గ్రహించి, వర్తించుడి. యిదియునుగాక, కొందరి పద్ధతులును జెప్పుచున్నాను, వొకడు దరిద్రుడు, వానికి మంచిరూపవంతురాలగు భార్యగలదు. వానికి అందరు మిత్రులే, అందరు సహాయము చేయువారలే.

శ్లో॥ శూరాశ్చ కృతావిద్యాశ్చ రూపవత్యశ్చ యోషితః।
యత్రయత్ర గమిష్యంతి తత్రతత్రకృతాదరాః॥

శూరులైనవారలు, విద్యనేర్చినవారలు రూపవంతులగు స్త్రీలు యచ్చటికి బోయినను సన్మానింపబడుదురు రూపవంతురాలగు, అతని భార్యకొరకై, అతికామముచే, అధిస్నేహితఘుగా నుందురు.

శ్లో॥ అతిదానాద్ధతఃకర్ణః అతిలోభాత్సుయోధనః।
అతికామాశద్దగ్రీవః అతి సర్వత్రవర్జయేత్॥

అతియగు దానముచే, కర్ణుడుచనిపోయెను, అతిలోభముచే, దుర్యోధనుడు నాశమొందెను. అతికామముచే రావణుడు మృతినొందెను. కాబట్టి, యీలాగు తెలియక, అతిగా అతనితో స్నేహితము. ఆమెయందు అతికామము కలిగి, కన్నుమున్ను తెలియక స్నేహితము జేయుచున్నారు. అట్టిసమయములో, యావనితపతివ్రత భావమువహించి యుండవలశినది ముఖ్యాంశము.

స్త్రీ ధైర్యము.

శ్లో॥ అశక్తస్తస్కరస్సాధుః కురుపాచేత్ పతివ్రతా।
రోగీచదేవతాభక్తోవృద్ధావేశ్యాతపస్వినీ॥

శక్తిలేని దొంగ యోగ్యుడు, కురూపత్వముగల స్త్రీ పతివ్రత రోగముగలవాడు దైవభక్తుడు, ముసలిభోగముది తపశ్శాలిగా నుందురు. రూపువంతురాలగు స్త్రీ పతివ్రతగానుండడము ముఖ్యముకదా, "లజ్జాస్త్రీభూషణం" యామె సిగ్గుఅనే భూషణముచే, అలంకరింపబడినదై మొగునికి స్నేహితులైనవారితో మాట్లాడక, మాట్లాడినను ఎంతయో, అంతియే అట్లుఉండక విశేషముగా మాట్లాడుటచే, యీకామపురుషుడు, అనుకొనుచున్నాడు, నాయందు చాలాఅనురాగము కలిగియున్నది, నాతో బాగమాట్లాడుచున్నది, అనుకొనుచు మరింత మాటి మాటికి ఇంటికి రావడమున్ను, యామెను తను పైగమొదలు

గాగల సైగలు చేయడమున్ను, యీలాగు వర్తించుచుంటున్నారు. అప్పటిలో యీపతివ్రత యీవిషయములు మనస్సునకు వచ్చినదై, చాలా వ్యసనపడుటకు కారణమాయె, చూచితిరా పేతల్లులారా పేస్త్రీ రీమణులారా, మీరు పాతివ్రతలక్షణములను తెలిసికొని, పతిని యెల్లప్పుడు, మనస్సున ధ్యానించుచు యుండుడి, పరపురుషుడు యెవడైనా, నీపతి ఉన్నాడా అని ఏకవచనముగా, అడిగిన, ఉన్నాడప్పా, లేడప్పా అని చెప్పండి. అప్పుడు, దురుద్దేశముతో వాడు వచ్చినను, గర్వభంగమగుచున్నది లేక మీరుసహా అట్లనే మాట్లాడిన, వానికి మరింత ప్రోత్సాహము యిచ్చినట్లగుచున్నది. వాడు పోకిరి మాటలేకాని కనుసైగలేకాని, చేసిన యింకాచూతాము అని ఉంచవద్దండి తక్షణమే ముఖముమీద కొట్టండి, అప్పుడే ముఖముమీదగొట్టి నట్లయిన పురుషునకి ధైర్యముచెడును. లేక చూతామని ఉంచిన రాగా రాగా.

చ॥ ముదితనుచూచి మోహమున మోమున మోముబుగూర్పనెంచుచున్ ।
కదసినవేళ కౌగిటను కంతునిరంతుల దేల్చనెంచుచున్ ।
పదితరనీలవేణులకు తన్మృదులీలలు పన్యసించుచున్ ।
మదవతిపై నిరంతరము మానని ప్రేమము దాల్చునంతిలన్ ॥

యిట్లుమోహము మిక్కుటమయి పురుషునికి ధైర్యముజాస్తీ అగును ధైర్యముజాస్తీ అయినపిమ్మట. మీరు ముఖముమీద గొట్టినను వాడు యేమికూశినా కూయుచున్నాడు. మగవాండ్లు వదిజనము ఉండుచోటికి బోకండి, శృంగారనాటకములు చూచుటకు బోకండి, శృంగారగ్రంధములను జదువక పతివ్రత చరిత్రలే, జదువుచు ప్రతిదినమును తులశిపూజను జేయుచు, మీసొమ్మును మీపతి అపహరించి, పాడుచేశినను. మిమ్ము గొట్టిదిట్టినను యెట్టి కురూపవంతుడైనను, యెంత బుద్ధిహీనుడైనను. అతనిని దిరస్కరించక అతని కనుగుణ్యముగా నడచుకొనుము. వచ్చిన అతిథి అభ్యాగతులను ఆదరించి అన్నముబెట్టుచు

పతి అనుజ్ఞనుమీరక పతికి యిష్టురాలయి పతిసేవజేయుచు, పతివ్రతలై వర్తించవలెను "సోదరీమణులారా" మీకు మరియొకవిషయమును భోధించుచున్నాను, మీపతి ఉండినను లేకుండినను, మధ్యాహ్నకాలమునకు ఆకలిచే, పీడింపబడుచు యెవరువచ్చినను, మాయింటిలో అయ్యేదిలేదని, జెప్పవద్దండి. ఒకవేళ మీపతి, యింటియందుండి, వచ్చినవారిని కొసరువేసి అయ్యేదిలేదు అని అతడు చెప్పినా పతికి మంచి మాటలచే, భోధించి, వచ్చినవారిని సత్కరించండి (యీవిషయమై మీపతికి ఎదురాడినట్లు కానేరదు) వడ్డించు సమయములో ఒక పిడికెడన్నము పాత్రలోదెచ్చి "వేతునావద్దా, వేతునావద్ద" అని క్రేష్టలు చేయకా భోజనము చేయువారి భావనచూచుకొని, కడుపు నిండునట్లుగా వడ్డించండి, లోకమునందు యింకా నొకటి జేయుచున్నారు. యితరులు, తనవారు ఒకపంక్తిలో కూర్చొని యుండగ, తనవారికి వడ్డించు విధమేవేరు, యితరులుకు వడ్డించువిధమె వేరు, చూచితిరా యెంతక్రూరకార్యమునకు పాల్పడుచున్నారు. ఈలాగు కడుపు నిండువరకు వడ్డించక యుండినను. పంక్తిలో ఒకరికి ఒకరీతి, ఒకరికి ఒకరీతి, పంక్తిభేదము చేసినను, పురుషుడేకాని, యువతియేకాని, తాను మంచిమంచి పదార్థములను దినుచు, యితరులుకు కదాన్నము ఇడినట్లయిన, మహారౌరవవాది నరకప్రాప్తియనియూ యింకా విశేషపాపమును జెప్పుచున్నారు.

("నరకప్రాప్తి విషయ మట్లుండని.")

మీరు పంక్తిలో కూర్చొనియుండగా మీకు యితరులు ఆలాగు కడుపు నిండకుండునట్లు వడ్డించిన, మీపరమాత్మకు యెంత సంకటము కలుగుచున్నదో సూచించుడు. తల్లులారా పంక్తిభేదముచేయకా, యెవ్వరు వచ్చినను మాయింటిలో భోజనానకు వసతిలేదని జెప్పక వచ్చినవారల ఆదరించుచు పతివ్రతలై వర్తించండి. నేనిదివరా ముందుజెప్పిన విషయములు యిప్పుడు జెప్పువిషయములు ముందు

చెప్పబోయ్యేవిషయములు మీారు దెలుసుకొని, పతివ్రతలై వర్తించు విషయములే, చెప్పితిని, యికముందు నహాచెప్పెదను, మీారు వినకుండిన.

శ్లో॥ కింకరిష్యతివక్తారః శ్రోతాయత్రనవిద్యతే ।
నగ్నక్షపణకేదేశే రజకఃకింకరిష్యతి ॥

వినువాడు లేనప్పటిలో, చెప్పువారు యేమిజేయుచున్నారు. మానము మర్యాదలు విడనాడి, బట్టలు లేకనే పారాడుదేశములో, చాకలవాడు యేమిచేయుచున్నాడు నేను చెప్పినవిషయములు, మీారు చక్కగా గ్రాహ్యముచేసుకొని, వర్తించుచు, కీర్తిని వహించి, అపకీర్తి పాలుగాక, స్వర్గమును, బొందండి, కడకు మీారు రెండు మూడు మాటలు; పురుషుని జక్కగా ద్రిష్టించి జూచిన, పురుషుని మనస్సు వికల్పమగుచున్నది. మీారు ధైర్యమిచ్చిన, పరపురుషుని ప్రయత్నము సాగుచున్నది. మీారు ధైర్యమీాకున్న రాజాధిరాజైనను, మిమ్ము నేమి చేయజాలడు. మీారు పురుషులకు కొంచం మనశిచ్చినట్టుగా దోచిన కార్యముజెడును మీారు మనస్సుయీాకున్న, యట్టి బలవంతుడైనను, యట్టిధనవంతుడైనను, దిగులుబడి, మీారోమమైనను గదలించలేడు, ఇది నిశ్చయము. ఇది ప్రమాణము. పురుషులు బలాత్కారముచే, స్త్రీని చెరచనని లోకములో వాడుక కలదు యిది అనృతము ఇది అప్రమాణము.

శ్లో॥ నబంధుర్యోహితేషుస్యాత్ నపితాయస్తు పోషకః ।
ననభార్యాయత్రవిస్వాన స్సాభార్యా యత్రనిర్వృతిః ॥

యవడు హితకార్యములయందు దముకివచ్చునో, వాడు బంధువు. యవ్వడు పోషించునో అతడు తండ్రి. యవనియందు నమ్మకముండునో, అతడేమిత్రుడు యేస్త్రీయందు సౌఖ్యముండునో అదియే భార్యయని చెప్పియున్నది గాన మీారు మీాపతికు భీష్టమునకు బదులుచెప్పక మిక్కిలి కనికరముతో ;అదరించిన, మీాపతి వేరేనతితో,

పొందు యందుకు జేయుచున్నాడు. జాయదు " సాధ్యమయినంతమట్టుకు జాయదు ". నేను ముందు జెప్పినరీతిగా, వర్తించుచు, సాధ్యమైనంతలో విటపురుషులు జేయుచర్యలు, మీపతితో జెప్పకండి. జెప్పిన మహా ప్రమాదములు జరుగబోవును. యక్కడికి సాధ్యముగాక మిక్కుటమైన, మీపతులతో జెప్పవచ్చును. ప్రమాదములకు కారణమయ్యేటట్టుగా జెప్పకండి అట్లు జెప్పిన, మీపతి యేమి జేయవలయునంటే, ఇంత మిమిత్రులగా యుండినవారిని యేలాగు విడువవలయును.

శ్లో॥ తస్కరస్యవధోదండో దాసీదండస్తుముండనం ।
భార్యాదండ పృథక్శయ్యా మిత్రదండమభాషణం ॥

అనునట్టుగా అంత విశ్వాసముగా నుండిన మిత్రునితో, మాట్లాడక యుండుటయే, దండన యనబడుచున్నది. కొట్టుట తిట్టుటచే, ప్రయోజనంబులేదు, అట్టిమిత్రునితో మాట్లాడకుండిన, యింటికివచ్చుట విడచిపెట్టును. ముందుగనే మీరు తెలివి గ్రహించియుండుట మంచిది కాదా, యిదిగాక మీరు మంచి మనస్సువిడనాడి, చెడ్డమనస్సు జేసుకొన్న మీపతి కనిపెట్టునా, కనిపెట్టజాలడు. యితరులు యేమిచేయజాలరు. మీరు మంచిబుద్ధి కలిగియుండిన కైవల్యపదవిని మీరు పొందుదురు. యితరులకు మీరు దిగులుపడి యుండజాలరు. యితరులకు దిగులుపడి ఉండక మీమీస్వభావములతో, మీపతికి కీర్తియే కాని పతియంతవరవకు కాచుకొని ఉంటున్నాము, మీమనస్సంపూర్తిగా పరపురుషసాంగత్యం చేయరాదన్న అగుసేకాని, యితరులకు భయపడియు, పతికిభయపడియు మీరు వుండజాలరు ఇదినిశ్చయము, ఇంతమాత్రము, పురుషులకు సాధ్యముగాకుండినప్పటిలో, పురుషుడుయెంతబలాత్కరించినను వాని ప్రయత్నమేమిజరుగును. దానికిదృష్టాంతములుజెప్పుచున్నాను వినండి (లోకకంటకుడైన రావణాసురుడు సీతను యెత్తుకొనిపోయి, పతివ్రతాలపుత్రమ్మని యంతబాధించినాడు, సీతాదేవి పతివ్రతాలా

యనా ద్రౌపతిని, కీచకుడు, సైంధవుడు, యంతవేధించినారు. వశ్యురా లాయనా లోపాముద్రను, యూశ్వరుడు యంత మోసగించినాడు, వశ్యు రాలాయనా, దమయంతిని కలియగు బోయవాడు, యంతవేధించినాడు వశ్యురాలాయనా, శచీదేవి వృత్రాసురునికి వశ్యురాలాయనా సప్తరుషు ల భార్యలలో, అరుంధతిఖేనహా మిగత ఆర్గురు, అగ్నిచేత యంత వ్యా మోహింపబడినారు. ఇదిమీకు దెలుసునుగదా, యిట్టి వీర్లను తొంద రచేసిన వారిగతియేమాయెను మీరు నరకరే యేకాంతస్థలమందు, దిక్కు లేక యున్నప్పుడు, పరపురుషుడు. బలాత్కరించగా, మీరు ధైర్యము నవలంబించిన, వారేమగును, యిందులో మీకు.

శ్లో॥ స్త్రీణాంద్విగుణమాహారం బుద్ధిశ్చాపిచతుర్గుణాణాం।
సాహసంషడ్గుణంచైవ కామోష్టగుణముచ్యతే॥

పురుషునికన్నను భోజనము రెండుపాళ్లు, బుద్ధి నాల్గుపాళ్లు, సా హసము ఆరుపాళ్లు, కామము ఎనిమిదపాళ్లు, యని జెప్పియున్నది.

శ్లో। స్త్రీయశ్చరిత్రంపురుషస్యభాగ్యం। దేవోనజానాతికుతోమనుష్యః

స్త్రీలయొక్క చరిత్రమును పురుషులయొక్క భాగ్యమును, దేవ తులెయరుగరు. మనుష్యులెట్లు తెలియుదురు. అని జెప్పియున్నది మీచేతనే, విశేషమైన భారముగల, యీభూమిని ఆదిశేషుడు మోసి యుండుట, సూర్యుడు తడబడలేక తిరుగుచుండుట, చంద్రుడు క్షీణించి నను పునహా పూర్ణమగుట భూమియు. ఆకాశము లోకములు నుండుట ప్రజావృద్ధియగుట యివన్నియు దెలసి పతివ్రతలై వర్తించండి మిమ్మును దేవుడ సన్మానించుచున్నాడు, లక్ష్మీదేవి పరిచర్య జాయవచ్చును, పతి భక్తి కలిగిన అనసూయకు లక్ష్మి పార్వతి సరస్వతి సేవజేసినారు. సావిత్రి తనపతిని బ్రతుకించుకొనినది. కబీరుదాసు భార్యయు జనాబాయి, మీరాబాయి, సక్కుబాయి మొదలుగాగలవిర, యీకాలము "పతి

వ్రతల చరిత్రలు" విన్నారుగదా, పతివ్రతలకు సాధ్యముకానివనులెవ్వి, పతివ్రత సూర్యుడు బుట్టకూడదనగా పుట్టక నిలుచు వాయువు వీచకూడదనగా వీచక నిల్చును, అగ్ని చల్లగా గావలెననగా చల్లగానగును. లంకా పట్టణమందు ఆంజనేయుని తోకకు, రాక్షసులు అగ్గి అంటించినవారు కాగా యీసంగతి పతివ్రతయగు సీతకు దెలిసి.

శ్లో॥ ఉపతస్థేవిశాలాక్షీ ప్రయతాహవ్యవాహనం యద్యస్తిపతిశుశ్రూషా।
యద్యస్తిచరితంతవ యదిచాస్త్యేకపత్నీత్వం సీతోభవహనూమతః॥

నేను పతిభక్తిగల దాననైతినేని శ్రీరామచంద్రుడు ఏకపత్నీవ్రతుడాయనేని హేఅగ్నివా ఆంజనేయుని బాధించక చల్లగానుండుము అని సీతప్రార్థనచేసుకోగా, అగ్ని చల్లనై ఆంజనేయుని బాధించక యుండలేదా, సీత, దండకారణ్యంబున నొంటిగానుండగ, రావణుడు, పదితలలు ఇరువదిచేతులతో సీతకు కనబడి, దుర్మార్గపుమాటలు ఆడగా, సీత యిట్లనలేదా.

శ్లో॥ యదంతరం వాయసవైనతేయయో।
ర్యదంతరం మద్గుమయూరయోరపి।
యదంతరం సారసగృధ్రయోర్వనే।
తదంతరం దాశరథేస్తవైవచ॥

కాకికిని గరుత్మంతునకును, నీరుకాకికిని, నెమలికిని, గద్దకును, హంసకును. యంత హెచ్చుతక్కువకలదో, రావణా నీకును, రామునకును, అంతభేదముకలదు. మహాత్మా అవతలపొమ్మని, అరణ్యంబున వక్కతెయున్న సీత భయములేక యారావణుని తుచ్ఛముగా మాట్లాడలేదా, మీరుకూడా, ముందుచెప్పిన సమయములు తటస్థించిన, ధైర్యమునవలంబించి, వీడు తుచ్ఛముగా చూచిన వాడు యంత మోహముచే, కన్నుమిన్ను దెలియకవచ్చినను ధైర్యముచెడును యిద్దినిజము,

యితర పురుషులను నమ్మక వర్తించండి పురుషులు మంచివారనియు అటువంటివారు కాదనియు, నమ్మవద్దండి, యీవిషయమందు పురుషులు యెంత మంచివారైనను, యెంతనిబ్బరశాలులైనను, ఏకపత్నీవ్రతులైనను నమ్మవద్దండి యీ విషయములో పురుషులు నిష్కళంకమైన బుద్ధిగలవారుగాను, పరనారీ సోదరులుగానూ, ప్రమాణముగా లేరని నేనుచెప్పుచున్నాను. స్త్రీలు యీ విషయములను చక్కగా గమనించి ప్రవర్తించవలెను, మనమత్యరాష్ట్రమందు, కొందరిస్త్రీల చరిత్రలువిన్నాను. జూచియున్నాను నేను చూచినదానిలో, లోకమాతలతో సమానమగు జగదభిమానదేవతలను పతిసేవయందును, అన్నదానములోను, (ఆత్మవత్సర్వభూతాని,) అను వాక్యము రీతిగా తమవలెనె అన్నిప్రాణములని, సమస్తప్రాణులయందు దయకలిగి, యెట్టికష్టములు తటస్థించినను వ్యార్థుకలిగియుండు పతివ్రతలు మన భరతఖండమున నేనుచూచినంతలో కొందరుకలరు. వారెవరన మ॥రా॥రాశ్రీ, పావగడతాలూకు మురాద్రాయన పల్లిలో సుఖవసతిగానుండు, బ్రాహ్మణ, బడగనాడు, వెంకటరామప్పగారి భార్య సౌ॥ కుం॥ శోభితురాలైన హనుమక్కగారు.

కం. చిత్తేశుడన్యవనితా యత్తుండై యున్నన ప్రియంబులునుప।
త్త్యుత్తర బల్కక యప్పటి చిత్తములో భక్తికలిగి సేవలు జేయుఁ॥

హిందూపురం తాలూకా కల్లూరు గ్రామంమే॥మ॥రా॥రాశ్రీ, వెంకట్రామప్పగారి భార్య సౌ॥ కుం॥ రాలగుభీమక్కగారు.

హిందూపురం తాలూకా కగ్గల్లు రెడ్డిమిరాశీదార్ రామప్ప భార్య సౌ॥ కుం॥ గుండమ్మగారు. వీరు పతిభక్తిన్ని, పశులకు కష్టములు తటస్థించినప్పుడు కనికరముచే తోడ్పడి వుపకారమును చేయగలవారలు.

పావగడ తాలూకా గుమ్మగట్టలోనుండు స్కూల్ మాష్టర్ మ-రా-రాశ్రీ, పావగడ శ్యామరావుగారి, భార్య, సౌభాగ్యవతి, కుం॥ శోభితురాలగు కామాక్షమ్మగారు.

యిదేతాలూకు గుమ్మగట్టు పంచాగం. బ్రహ్మశ్రీ, నరసప్పగారి, భార్య, సౌభాగ్యవతి, కుంకుమ, శోభితరాలగు పార్వతమ్మగారు. నేను చూచినంతవరకువీరలే మహాతల్లిగారు.

ఉ॥ రామవిశాల వైఖరుల రంభయనన్ దగినాథుకార్యమం।
దేమరకిష్టమంత్రి తెరగేర్పడ భోజనవేళమాత్రమే।
భామహితంబు చెన్నునగుచున్ రతితంత్రము వారకామినీ।
శ్రీమెరయంగ దాల్చిపతి సేవనగుంధతిబోలు భామినుల్॥

కం॥ గౌరీవ్రతంబులక్ష్మీ చాగముఖవ్రతము సారసప్రభుచంద్రా।
చారువ్రతిములునోములు వారకసల్పిన సరోజవదనలువీరల్॥

వీరలవలనే, మిగతవారందరు నడచుకొని, కీర్తినహింతురని నా యభిప్రాయము.

పైకనుపరచియుండు మిత్రత్వవిషయము, స్త్రీధైర్యములో చెప్పియుండు సందర్భములు దరిద్రులకేకాక, ధనవంతులకునహా, అదియే యభిప్రాయముగా యోచించవలెను.

హేస్నేహితులారా, స్నేహితులయిుండ్లయందు, పరస్త్రీలను గోరక; స్నేహితులయందు నమ్మకము చెసుచుకోక, వర్తించండి, అయితే పరస్త్రీలను గోరినవారియొక్క తాపమును పరస్త్రీసుఖమును, జార పురుషచర్య జారస్త్రీచర్యను, యిచ్చట కొంచముముచ్చటించుచున్నాను.

జారపురుష జారస్త్రీ చర్య.

చం॥ తలపకులాంగనా రతిసుఖప్రదమేమి సుఖంబుపోక్యతో।
గలయుట ద్రవ్యహానికిని గారణమింతియె సంకగొందుయిం।
తులయదబొంకులన్న నతిదూష్యమగున్ బహుయత్నలభ్యతన్।
దలకొనునన్యభామల దనాంబెరతంబు జగన్నుతంబుగన్॥

చం॥ గరగరికైనదై నెనరుగల్గినదై నెరనీటుకత్తెయై ।
పరువపునిండుజవ్వనపు బాగరినాగరికంపు ప్రోదయై ।
మురువగునవ్వుమోముదయి ముద్దలగుల్కుయి ముచ్చటైనదై ।
సురతకళాప్రవీణయగు సుందరియందరికిన్ లభించునే ॥

యిట్టిస్త్రీ లభించిన కొన్నిదినములు ఒకస్థలమందు ఐక మత్యముచే, హెచ్చైన మమత కలవారలైయుండగా, వియోగము ఉభయులకు సంభవించిన అప్పటిలో, స్త్రీ, వియోగదుఃఖము బట్టజాలక.

సీ॥ కొండపై బడినట్లు కొంతసేపేమియు ననలేక యున్న కన్గొనుచునుండు ।
మిడుకుల వెక్కసమైన మీనాంకుశిఖిపొగల్ వెలికిదాల్చినరీతి వెచ్చ
నూర్చు । విరహంపుపెనుమేటి వెల్లువ కెదురీదినట్లుగా చేతులట్టిట్టు
వైచు । ధనముగోల్పోయినదారిగా పుష్పాదిమేనంటవిరిపాన్పుమీద
బొరలు । కొలుకులను జారుకన్నీరు గోటమీటు । తోడరియడలె
డు నిట్టూర్పుల తోడ మాటు । చింత చేజేర్చు చెక్కిట చెయ్యిమర్చు ।
వలనువిలుకానిపటుధాటి నవ్వధూటి ॥

గీ॥ యింతకమ్మన్నమాటలచందమన్న ।
సదిగొనెలవంక లెంతచెప్పాయనిన ।
రాజభోగంబులిన్నె నారాజవదన ।
రమణుపెరనిమదినెంచి భ్రమవహించు ॥

సీ॥ విభుడుమాటాడుచో వెనకతప్పులబట్టు పొలయల్కయవల మో
ముగబరుండు । గొనగోటగ్రిబియుదు చెక్కుచురక్కునజీర యిది
యేమిసరసమంచీసడించు । ముచ్చటైనాథుండు మోవిపల్లనునొక్క
వలయాలనాయించువీడనాడు । తమకానధవుడు కందర్పకేళిబె
నంగ నెంతసేపనితీవరించసాగు । యక్కడమువంబటన్నను చిక్కురు
మను । యాలనేకోపమనిన నేమేమొగొణగు । మేనుపతిచెంత మాన
స్థుయారిరుని చెంత । నిలిపియాశేమ విరహంబు నెలుగురోన ॥

సీ॥ పతిపిల్వబిల్వదా పలుకక వెడవెడ బనులచేగాలయాపనమొనర్చు।
మాటిమాటికి మగనితో మిండఁడొడ్డి చలపాదితనమున నలిగియుండు।
మమతతో నాథుండు మాట్లాడియించుక యటుమొగంబైనవో
వెంటికవిరుచు । రతిగాంచదపుడు చీరచరంగుమాసె నంచవ్వల
కేగు నిరాశగాఁగ । నెల్లగృహకృత్యములయందు పేక్షసేయు । సకల
భోగంబులను వ్యర్థమనుచురోయు । జారవిభుమీఁది మోహంబుసారి
కంటి । కాపురముసెల్లఁగుండు నాకలుసాకంతి ॥

ఉ॥ భామలజాలిచేష్టితవిభావములెల్ల నెఱుంగుకామసం।
గ్రామకిరీటియైనవిటరాయుఁడు మోహనమూర్తియంతయుఁ।
నామదిచల్లఁజేయుఁబ్రియనాథుఁడు సన్నడఁబాసినయ్యయో।
యీమగఁడేలయీసరస మేటికి తక్కినవేమియేటికిఁ॥

ఉ॥ కోరికెకొన్నినాళ్లుమదికొంక దొరంగకకొన్నినాళ్లుచే।
కోరకకొన్నినాళ్లుజనకూర్మి విటుండొకడబ్బెనబ్బినఁ।
వారకపేరులేనిప్రతిబంధము పెన్నిటినంచువచ్చినా।
దారకపోరిబాపెనకటా మగనాలయిపుట్టఁజల్లున॥

సీ॥ అలయించునొకవేళపాలయల్కచిక్కుల నులయించునొకవేళసొగసు
వగల । కరగించునొకవేళ కళలయింపువలంట మురగించునొకవేళమె
రగుమోవి । పలికించునొకవేళపావురపల్కులు కులకించునొకవేళకొ
సరినవ్వి । యానించునొకవేళనరిదిమోమున మోముపూనించునొక
వేళపురుషరతికి । చిగురువిలుకానినైన నాసొగసుకాని । యొప్పలేద
న్నమదిమది దప్పినట్టి । యీమగండేడ నేనేడయేడకేడ । నేటికీపో
రువీని పొందవతెకోరు ॥

ఉ॥ ఆసికలైననేమిమగడా రడిబెట్టిననేమిచుట్టముల్।
వాడకయున్ననేమి పరివారలునవ్విననేమికాపురం।

ఖూడిననేమినాదగుప్రియుండెడ వాసిచనంగనేనుసున్ ।
తోడనెపోవనై తిమదిదోచక పోయెనికేమిసేయుదున్॥

గీ॥ యేకరణినైనవానితో నెనయుటొకటి। కానిచో మేనిపైయాసనుమా
నుటొకటి । యింతయేకాకమగడంచుని తనిమొగము । చూచిపైరిం
పలేను త్రికరణశుద్ధిగాను ॥

చ॥ అనియనిశంబునెంచు మదనాశుగమందిరాసకుందనంబునన్ ।
ఘనమగుమూర్ఛగాంచుచుగ కానివగల్ గణియించుకైజపున్ ।
బెనిమిటినీసడించుమదిపెక్కుత లంపులనించువాడువ ।
చ్చెననితలంచునెచ్చటను! చీమచిటుక్కనినన్ జలింపుచున్॥

అని యీలాగు యాస్త్రీ విరహవేదన సహింపజాలక తనకిష్ట
మగు నొక సన్నాహకత్తెను బిలచి యిట్లనుచున్నది.

చ॥ ఏవంకన్ జనెనోమదీయ దయితుండెచ్చోటనున్నాడో నే ।
నేవెంటన్ బ్రియమోముగాంతు యికనేనెవ్వారితో దెల్పుదు ।
న్నీసవ్యాజపరోపకారవృగదేనెమ్మిన్ ననున్ బ్రోవవె ।
పోవేవానికినావ్యథల్ దెలుపవేపుణ్యంబునీకయ్యెడిన్ ॥

అని యాతేమసన్నాహకత్తెను విటునివద్దకు బంపిన యిచ్చట
విటుండుతన ప్రియురాలియందు విరహంబు తాళజాలక నొక్కచోదిక్కు
తోచకకూచుండెను.

చ॥ భ్రమగొనినట్లుమిన్విరిగిపైబడినట్లుగ్రహంబుసోకిన ।
ట్లమితధనంబుగోల్పడినయట్లు ప్రపంచముగ్రుంకినట్లుచి ।
త్తమువికలత్వమొందమది దాలిమిడిందగమేనుకందగా ।
భ్రమగొనియంతరంగమున దానిదలంచిదలంచియిట్లనున్॥
ఉ॥ చక్కదనాలకేమిరుచిసంపదచిత్రము బొమ్మయున్ గదున్ ।
జక్కనగాదెయింతనెర జాణతసంతొకచోటగానగా ।

మక్కువలోకమందెనహి మాటలపోడిమిదానికేతగుఁ ।
దక్కనఖామినీమణులుదాని శతాంశముబోలనేర్తురే ॥

సీ॥ నునుపంటనావావి నొక్కిచక్కనిసామి నొచ్చెనోయనుచు నాను
చునునొక్కు । సమరివంతగబల్కు మనుచుచెక్కిలగొట్టి కందె
నోయనుచు చన్గవనుజేర్చు । సందీకకౌగిటయందుచేర్చిచె మర్చె
నోయనిపయటచేనొనరవిసరు।తీవ్రగాపడకిచ్చిబడలితివోయంచు
నయముగాపైకొని బయలులాగు । నట్టిచెలిబాశితలపోసి వెలసిఘా
సి । దాల్మినెడచేసివెడడాసి తనువురోసి । తల్లడింపగనా మోహాదై
వమాయ । పదిగతిశేరవిరహాగ్ని కేదిమేర ॥

సీ॥ బటువుగుబ్బలనొత్తిపక్కకుహత్తి నావసనచెల్లించినయందకత్తె ।
కొనగోరునాటించికూర్మిపాటించిన తమకంబుకెరలించుతలిరుబోణి ।
వాతెరపాలించివగలదేలించిన వలపులీడేర్చినవన్నెలాడి । పావురావు
గబల్కి పట్టుకొనిచెక్కునాముచ్చటల్సమకూర్చుఁ ముద్దుగుమ్మ ।
మక్కువనొసంగి కోరికనమరపొసంగి । గారవించినకొమ్మ బంగారు
బొమ్మ । సనవిల్తులకునొజ్జ నాముపజ్జ । నెన్నడాకచోటజేసునా నంత
లెపుడుదీసు ॥

చ॥ యొసగినయయ్యపుర్ఁగినుక నెంతయు మోసముసుంగుబెట్టియా ।
కుసుమసుగంధియున్నపుడు కొంకుచునేచెయిదాచనిద్రచే।
గనరియట్లుమక్కరము గబ్బిచనుంగవపైకిదాల్చిమయి ।
నుసులుచునీవిజార్చిన మనోహరలీలలనెన్నశక్యమె ॥

చ॥ వకతొడసందిటన్బొనిపి యొక్కతొడన్వలిజేసియొక్కచే ।
రకమగుగుబ్బచన్నుకరకంబున వెన్నిరికొప్పుబట్టిత ।
త్తరతరతాళమానములదారిగ గూడెమునన్నుజూచుచున్ ।
బకపకనవ్వునావలపులంగనుబొమ్మను జూచుటెన్నడో ।

సీ॥ వెనుదియ్యకుమటంచు వెడవిల్తుఁడాడించు జంత్రపోలికకీలు జడనటిం
ప। స్మరసంగరంబున గురియుపువ్వులవాన క్రమమునసరులముత్య
ములురాల। మరుఁడనుజగజెట్టిబిరుదు దక్కెయుచూట్కి గళరవం
బులుఘుణత్కారమెసఁగ। చిత్రంబురాజ్యాభిషేకాంబువులభంగిదొ
డరినచెమట బిందువులుచెలఁగ। మదనపరదేవతాధ్యాన మహితని
ష్ఠ। బోలి యరమోడ్పుకనుదోయి పలుకుమిగుల। మగసొగసు
జాణయాయింత్రిమకునిదంత్రి। పగడసాలనుగెల్చిన పంతమునను॥

శా॥ ఏమాటాటిన జాళువాకు నమృతంబేయం గమిూటించినా।
హేమంపుందళుకుల్ తళుక్కను బలౌ యేదిక్కుముద్దాడినా।
నేమోచక్కరలప్పలంటినటులౌ లెచ్చోట చైజాచినా।
ప్రేమంబెన్నిధి యబ్బినట్లగుసయారేయామోయ్యారేతగు॥

సీ॥ దళుకుబంగరుఛాయగా జలల్లనమ్రోయుగులకిపక్కుహత్తికొంతసేపు
తనివిచాలకపేర్చి తన్పైకినదాచ్చి వంతుగానమరతి కొంతసేపు।
వదిచాలకెమరెక్కయనురాగమునమ్రొక్కి వింతహత్తింపులకొంతసేపు
గసిదీరకటులేచి గ్రక్కున తమరేచి కుంచగోరింతల కొంతసేపు।
గొనముకోకిలరవముల గొంతసేపు।
గొనునువగగుల్కుఫల్కుల కొంతసేపు।
కరిగికరిగించు వలపులకలిశి మెలశి।
సొలశిసొలయించు నాతినేజూపనైతి।

చ॥ కలిగినకొప్పుతో జటిలుగంధముతో విసబడ్డగైకతో।
తలములవిల్తుపాళిమొక తట్టుతళుక్కను కట్టుకొంగుతో।
సొలపులకన్నులన్ నిదురసొక్కులతో విరిపాన్పుడిగ్గినీ।
చెలమినివచ్చుటీవి మదినెన్నఁడునోమదహంసగామినీ॥

ఉ॥ పంతమిదేలనే పెదవిపానకమానకతాళజాలనే।
యంతటిదిట్టవే కసరకిప్పుడు నాకొకముద్దుపెట్టవే।

కుంతలపై చొకేమురుదివాణము జూతునటన్న దాదకే ।
అంతులరేని, యింతచలమేటికి చీటికిమాటికి మాటిమాటికిన్ ॥

చ॥ అరిదికడాణిబొమ్మ మనముందవుటద్దపుటింటిలోపులన్ ।
సరసతమీరపెందొడల నంటులపొందుల మోవివింటులన్ ।
కెరిమెచలంగిగూడి ప్రతిబింబిములన్. గనుపట్టినట్టియా ।
గుబుతులు వేట్కనొండొరులకున్ గనుపించ గనుంగుచున్నదో॥

సీ॥ ఆకాంత నాచెంతరాకున్న నక్కటాయీకంతు తాపంబు లెట్టులడగు।
యామందయానయనామంద నిలకున్న ఈమందమారుతంబెట్టులడగు ।
యాలేమయాభామ నాసీమరాకున్న యీకామతాపంబుయెట్టులడగు।
యాతారసమనారి నాతావురాకున్న యీతారతాపంబు లెట్టులడగు
కలికితాయడ లేకున్న కలతజెంద। కేయపునుగులతాపంబుమాయునెట్లు
తాపకారణమైన యాతన్విరాక ।
మానధరియించి ప్రాణంబు బూనుటెట్లు ॥

శ్లో॥ కదాకాంతాగారే పరిమళమిళితత్పుష్పశయనేశయానః ।
శ్యామాయాఃకుచయుగభరం, మరుసివహాన్ ।
అహొస్నిగ్ధముగ్ధచటులనయనే చంద్రవదనే।
ప్రసీదేతిక్రోశన్నిమిషమివనేష్యామిదివసాన్ ॥

వకమనోహరమగు పడకటింటిలో మంచివాసనలు ఘుమాఘుమాయించు పూలపాన్పుమీద బరుండి నిండు జవ్వనియగు కాంతయొక్క స్తనద్వంద్వమును నారొమ్ముమీద నొత్తుకొని నాసెయ్యంపుచలియా, నాముద్దులగుమ్మ నాచంచలాక్షి నాచంద్రవదనానామనువంపుములకా, నన్ను కౌగిటజేర్చి, నీయధరసుధారసంబానవిచ్చి మరుసంగరంబులనేలవేశ్యామానినీమణి, పిపలపులసరణీ, ఓపచ్చికస్తురివీణావా

నెరజాణాయని నిత్యాదుల ననునయించుచు నాదినంబులెల్ల సౌకర్యాతి ప్రాయంబుగా నొప్పుచు గడుపుమనూ.

అని యీప్రకారంబుగా విటపురుషుడు, విటస్త్రీ, విరహవేద నను సహింపజాలక విలపించుచున్నారు లోకములో పరస్త్రీసాంగత్య ముకన్నను హెచ్చగుసుఖము లేదనియు అట్టిస్త్రీ అనురాగవతియైన అదియే అమృతమనియు పూర్వీకులు గ్రంథములయందు పొగడి యున్నారు నా యభిప్రాయము సహా అదియే.

పరస్త్రీసాంగత్యముచే చెడుపు.

పరస్త్రీసాంగత్యమే సుఖమనిచెప్పినకులస్త్రీ సాంగత్యము సుఖ మునివ్వదా పెద్దలు చెప్పియుండునది వెర్రితనము పరస్త్రీసాంగత్యము "యేమిసుఖమనిన" అన్నహారములులేక అవమానము నెత్తికట్టి లోక నిందకు లోబడి ద్రవ్యనాశనము చేసుకొని బంధువుల తల్లితండ్రుల విడ నాడి అపకీర్తిపాలై దేహము కృశించి రోగాద్యుపద్రవములుకలుగ జేసుకొనుటయే సుఖముగాని మరేమియు సుఖములేదు దీని అనుభవ శాలులకేయిది తెలుసునుగాని దీని అనుభవములేనివారికి తెలియదు పరస్త్రీసాంగత్యము, సుఖములేదనియు చాలాకష్టములు తటస్థించున నియూ నా అభిప్రాయము "హేసోదరులారా పరస్త్రీని గోరిన స్వతం త్రములేక అతంత్రమగు కూడుగుడుచుచున్నాము, చాలాకష్టనష్టములు తటస్థించును చాలాధన వ్యయమగును, చాలా అవమానమ్ములు కలు గును, అపకీర్తి పాలగుదుము.

శ్లో॥ స్వల్పస్నాయువసావశేష మలినంనిర్మాంసమప్యస్థిగా ।
శ్వాలబ్ధ్వాపరితోషమేతిన చత్తస్యక్షుధాశాంత్తయే ।
సింహోజంబుకమంకమాగ తమపిత్యక్త్వానిహంత్తిద్విపం ।
సర్వఃకృచ్ఛ్రగతోపి వాంఛతి జనస్సత్వానురూపంఫలమ్ ।

కుక్క స్వల్పమగు నరములతోడను; మేదస్సుతోడను కూడుకొనియుండు మలినమైన యెముకనుపొంది మిక్కిలిగా సంతోషమును పొందుచున్నది. ఆయెముక ఆజంతువుయొక్క ఆకలిని దీర్చజాలదు, మరియు సింహము, సమీపముననున్న లేక సమీపమునకువచ్చిన నక్కనువదలి దూరమందున్న యేనుగనుచంపును కావున లోకములోని జనులందరును, నీచమైన పరస్త్రీని కోరక తమతమ భార్యలతో సుఖించుడి.

శ్లో॥ రమ్యంకులస్త్రీరతం ॥

కులస్త్రీరతియే సౌఖ్యము, యిదిగాక పరస్త్రీని గోరుటచే.

శ్లో॥ సుఖంబిందుమాత్రేణదుఃఖంపర్వతమేవచ ॥

అన్నట్లు సుఖముబిందు మాత్రము కష్టములు చూడగా కొండలకొద్ది.

శ్లో॥ స్వప్నేప్యన్యవధూకథామ్ ॥

స్వప్నమునందైనను పరస్త్రీని గోరవద్దండి, యిన్నియు జెప్పనేల "అనుభవముపైననే దెలుసును" యేమో వ్రాసినావని శాస్త్రారంభాయనవద్దండి ఇవన్నియు అనుభవ విషయములుగాన వ్రాసినాను. పరస్త్రీ సాంగత్యము చేయక సజ్జన సాంగత్యము జేయుచు, సజ్జనసాంగత్యముచే.

సత్సాంగత్యము.

శ్లో॥ జాడ్యంధియోహరతిసించతివాచిసత్యం ।
మానోన్నతిందిశతి పాపమపాకరోతి ।
చేతఃప్రసాద యతిదిక్షుతనోతికీర్తిం ।
సత్సంగతిఃకథయకిం నకరోతిపుంసాం ॥

సజ్జనసాంగత్యమువలన మూఢత్వము పోవుచున్నది సత్యమగు మాటలాడుట సంభవించుచున్నది, బహుమానాతిశయముగు గలుగజేయుచున్నది, పాపమును తొలగించుచున్నది, చిత్తము నిర్మలముగా

జేయుచున్నది, దిక్కులయందు కీర్తిని గలుగజేయుచున్నది కావున సజ్జనసాంగత్యముచే యేమి తానేకలుగదు.

శ్లో॥ ఆరంభగుర్వీక్షయిణీక్రమేణ లఘ్వీపురావృద్ధిముపైతిపశ్చాత్ ।
దినస్యపూర్వార్ధపరార్ధభిన్నా ఛాయేవమైత్రీఖలుసజ్జనానాం ॥

దుర్జనులస్నేహము ప్రొద్దుటిపూటనీడ వలెపొడుగానుండి క్రమక్రమముగా క్షీణించిపోవును. సజ్జనులస్నేహము మొదటకొంచమై రాగారాగా వృద్ధికాబోవును సాయంత్రినీడవలె అధికమగును గాన సజ్జనసహవాసము జేయుచు స్నేహితులను మోసబుచ్చక నమ్మినవారిని చెరపక, (అనగా) స్త్రీలునమ్మినను చెరచవద్దండి, పురుషులునమ్మినను చెరచవద్దండి నమ్మినవారిని చెరచిన మహాపాపమందును తానుచెడినను చెడవచ్చునుగాని మరియొకరిని చెరపరాదు నమ్మినవారిని విడువగూడదు (యట్టివారు నమ్మినను విడువగూడదు. వుత్తమస్నేహితులు సమయమున ప్రాణమునను ఇత్తురు, (ఇందుకు దృష్టాంతము.)

సుబుద్ధి, దుర్బుద్ధి, యని ఇద్దరు ధనవంతులుగలరు, ఇద్దరూవడ్డీవ్యాపారము జేయుచుండిరి. సుబుద్ధియనువాడు భూతదయ పశ్చాత్తాపము కలిగినవాడు, దుర్బుద్ధియనువాడు, మహాదుర్మార్గుడు కఠినచిత్తుడు, యిట్లుండగా సర్వజనులు సుబుద్ధివద్దనే లేవాదేవి విశేషముజేయుచు దుర్బుద్ధి దగ్గరకు జనులు పోవడమేలేక పోయెను, లేవాదేవి యెప్పుడు విలచను నానాటికి వాని ధనమునకు క్షీణగతి ప్రాప్తించె, ఇట్లు తనధనము వృద్ధిలేనిది జనులు తనవద్దకురాక మానుకొన్నది దుర్బుద్ధి దెలుసుకొని సుబుద్ధియందు ద్వేషమును పెంపుచేసి సుబుద్ధిని చంపదలంచియుండె, ఇట్లుండగా, సుబుద్ధికి సుమతియను నొక అత్యంత మిత్రుడొకడు కలడు. అట్టిమిత్రునికి వివాహముగువేళ సమీపించను, సుమతియను మిత్రునికి వివాహమగు చున్నది 100000 వరహలకు ద్రవ్యముకలది,

సుశీలయని నామెపేరు, సుమతిపట్టణమునకు యామె పట్టణమునకు 400
మైళ్ళదూరము యామె తలిదండ్రులకు పుత్రసంతానములేదు. ఇట్టి
చిన్నదానిని వివాహమాడువేళ సమీపించినది కాగా సుమతియను
మిత్రుడు సుబుద్ధి దగ్గరకువచ్చి, మిత్రుడా నాకు వివాహవేళ సమీపించి
నది నాచేత ద్రవ్యములేదు నీవు యిప్పుడు 10000 పదివేలు రూప్యము
లిచ్చిన నాకు లగ్నమగుచున్నది పదిలక్షల ద్రవ్యముసహా లభించుచు
న్నది యని ప్రస్తాపముజేసెను సుబుద్ధి దగ్గర అప్పటిలో ధనములేనందు
వల్ల చింతాక్రాంతుడై మిత్రుడా నీవుచింతిల్లవలదు లగ్నముచేసుకొని,
నీవు భార్యతో సుఖముగానుంటే చాలును నాప్రాణమైనను ఇచ్చి పది
వేలుద్రవ్యమును దెచ్చియిచ్చెదను అని తనపట్టణమంతయు విచారిం
చెను పదివేలురూప్యములు ఇచ్చువారు లేకపోయిరి. అప్పుడు సుమతి,
అయ్యో నామిత్రునికి లగ్నమువేళ సమీపించినది యిదిగాక పదిలక్షల
ద్రవ్యము సహాదొరుకుచున్నది యిట్టిసమయము విడచిన నామిత్రునికి
లగ్నము కావడము కష్టసాధ్యముయని యోచించి తనయందు ద్వేషము
పూని చంపదలంచి యుండినట్టి దుర్బుద్ధిదగ్గరకుపోయి, ధనవంతుడా నీవు
నాకు యీసమయమున పదివేలు రూప్యములిమ్ము నీకు బాండువ్రాశి
యివ్వగలను అనిచెప్పగా అప్పుడు దుర్బుద్ధి నాకోర్కెయీడేరెను యీ
విషయమును గురించియే వీనిని జంపవలెనని యోచించి అయ్యా సు
బుద్ధీ నీవు అడిగినట్టుగా ధనమిచ్చెదను పది దినములలోపుల నాధన
మును యివ్వకుండిన నీడొక్కయందు 2 శేర్లు మాంసం నేనుకోసుకొన
వచ్చునా, అట్లు ఇచ్చుబుద్ధియుండిన కరారు వ్రాశియిమ్మని అడుగ
సుబుద్ధి, నాప్రియమిత్రునికి లగ్నమయితే చాలును నాప్రాణముపోయి
నను చింతలేదు నామిత్రుడుసు ఖముగానుంటున్నాడు గదా అనిదలంచి
యాకరారుకు వప్పుకొనెను, యిట్టికరారునకు సుబుద్ధి వప్పుకొన్నసంగతి
సుమతికి తెలిసినదై తటాలునవచ్చి సుబుద్ధినిచూచి, సుబుద్ధీయట్టి వెర్రి

వని జేసెదవు నాకు లగ్నములేకున్నను చింతలేదు ఇట్టి కరారునకు తప్పకొనకూడదని యన్నివిధములగా ప్రార్థించినను సుమతికి మంచి మాటలుజెప్పి పది దినములలోపల ద్రవ్యమీకుంటిన నాదేహ-యందు 2 శేర్లు మాంసం నీవు తీసుకొనవచ్చునని కరారు వ్రాశియిచ్చెను. అట్లు వ్రాశియిచ్చి మిత్రునిచేతికి ధనమునొసంగెను మిత్రుడు యాధనమును దీసుకొనిపోయి వివాహము జేసుకొనెను యిట్లు యాకన్యను వివాహమాడి సుశీల, సుమతి, యిద్దరు నొకకేళీ గృహమునందు సంతోష భరితస్వాంతులై యుండగా అక్కడికి సుబుద్ధి వ్రాశియిచ్చిన వాయిదా మీరివచ్చెను. అప్పటిలో సుబుద్ధి, వకకాయితమునుదీసుకొని మిత్రుడా సుమతి నీవు లగ్నముచేసుకొని భార్యతో సంతోషముగా నుందువు గదా దీనినితలంచి నామనస్సున మిక్కిలి సంతసమొందుచున్నాను నేను వ్రాశియిచ్చిన కరారు వాయిదామీరినది అతడు సివిల్‌కోర్టున దాఖల్‌చేశియున్నాడు యీ నెల 12 తేది వాయిదా ఆతేది నాదేహమున అతనికి 2 శేర్లు మాంసమిచ్చుటకు సంతసముచేనున్నాను యిక నన్ను నీవుజూడవు మిత్రుడా నీ భార్యతోటి సంతోషముగానుండుము. అని జాబువ్రాశిపంపెను సుమతి సుశీలకేళీ గృహంబున క్రీడలు సల్పు సమయమునకు యాజాబువచ్చిచేరెను సుమతి యాజాబునుచూచి దుఃఖాబ్ధియందు మునింగి కన్నులనీళ్ళుగార్చుచు భార్యనుజూచి నీకోసరమై నామిత్రుని జంపుకొంటిని. నాకు యీజన్మమేల నామిత్రుని కష్ట వేళకు నేను బోవుచున్నానని విశేషముగా సంకటపడ అప్పుడు సుశీల, నాథా దిగులొందకు, నాదేహము, నాద్రవ్యము అంతయు నీదే గదా,! నీకు కావలశినంత ద్రవ్యము దీసుకొనిపోయి నీమిత్రుని బ్రతికించుకొని వేగిరరమ్ము యిదిగో యీవుంగరముదీసికొమ్ము నాయందు నీకు నమ్మికమైన ప్రేమవుంటెను యీవుంగరమును యవ్వరికి యివ్వవలదు. బోయిరమ్మనిజెప్పగా సుమతి కావలశినంత ద్రవ్యము దీసుకొని తనపట్ట

గామునకువచ్చి మిత్రునిచూచి దిగులుపడవలదని జెప్పి పదివేలురూప్యము లిచ్చి Barrister, నుంచి వ్యవహారమాడుచుండగా, వాది ప్రతివాదులు ఉభయులు Barristersను వుంచి వ్యవహారమాడుచున్నారను వర్తమానము యిచ్చుట సుశీల దెలుకొన్నదై తాను రహస్యముగా ప్రతివాదిపరం బ్యారీష్టరుకు యిట్లని కాకితంవ్రాసెను.

To

Ramachendra Banerjee, Esq.,

Barrister-at-Law,

MADRAS.

SIR,

May I request you to lend me your dress for ap- pearing as your substitute on behalf of your client in Suit No. 146 on the file of Madras High Court Sessions, in re- compensation thereof, I promise to pay you Rs. 10,000 in addition to the Rs. 10,000 your client has agreed to pay you. All that I request you is to intimate to your client that, as you have too many engagements there, you are sending a substitute and to request the Court to post your case on the 25th of this month. Meanwhile please call over here so that we may talk over the matter personally.

Yours faithfully,

RAJA SUSELAMMA,

Conjeeveram.

మ-రా-శ్రీ, బ్యాలిష్టరు రామచంద్ర బెనర్జీగారికి

కాంచీపురం రాజాసుశీలమ్మ నమస్కారములు చేశి వ్రాసుకొన్నది

146 నెంబరు ప్రతివాదిపరం మద్రాసు సెక్షన్ కోర్టు.

అయ్యా,

యీనెంబరు సంమ్మంధము ప్రతివాది తమకుయిచ్చు పదివేలు రూప్యములుకాక నేను పదివేలు రూప్యములు నేను యిచ్చుచున్నాను, తమ ఫ్రస్సుఅంతయు నాకు తక్షణం పంపవలశినది. తాము బదిలీగా యింకొకరిని పంపుచున్నానని చెప్పి యీనెల 25 తేది వాయిదా వేశే ట్టు జడ్జీగారిని ప్రార్థించి తాము తక్షణం యిచ్చటకివచ్చి దర్శనమిచ్చి నాతో మాటాడి వెళ్ళవలశినది.

తమవిధేయురాలు,

రా జా సు శీ ల మ్మ

కాంచీపురము.

అని యీలాగుజాబువ్రాశి అతని ముకువులన్నియు తెప్పించు కొని బ్యాలిష్టరుగారితో నంబరు విషయములు తెలుసుకొన్నదై యీ తేదికి సరీఘాబయలు దేరి ప్రతివాదినిచూచి దిగులు చెందకుమని ధైర్యమునుచెప్పి, జడ్జీగారి యదట పురుషరూపముతో కూర్చొని యుండగా యీమాయాపురుషుని తేజస్సునకు రూపమునకు జ్ఞానము నకు వాగ్ధోరణకు వాదిపరంబ్యాలిష్టరు, వాది, జడ్జీ, సభవారందరు, అచ్చెరువొందుచుండగా ప్రతివాదినిచూచి, అయ్యాసుబుద్ధి నీ కరారు ప్రకారం నీడొక్కయందు 2 శేర్లు మాంసమును వాదియగు దుర్బుద్ధి

కోసుకొనునట్లు జెప్పుము నీవు వ్యవహారమాడుటచే ప్రయోజనము లేదని చెప్పగా, దుర్బుద్ధి సంతసించెను, సుబుద్ధి స్నేహితుడు వెక్కి-వెక్కి యేడ్చుచు, ముందువచ్చిన బ్యాలీష్టరువుండిన మామిత్రుని బ్రతుకించు నేమోయనుచు, అయ్యా బ్యాలీష్టరుగారు, జడ్జిగారు (Judgement) జడ్జిమెంటు చెప్పకమునుపే మామిత్రుని ప్రాణమునుదీయు టకుపక్రమించితిరని వొకమూలకూర్చొని యేడ్చుచుండగా, సుశీలయగు మాయాబ్యాలీష్టరు, దుర్బుద్ధినిచూచి అయ్యావాది యికె యెందుకు నిదానము యీతక్షణమున ప్రతివాదిడొక్కయందు రెండు శేర్లు మాంసం కోసికొనవచ్చు అని చెప్ప దుర్బుద్ధి నాకోర్కె యీడేరెనని సుబుద్ధి దగ్గరకునచ్చెను. అప్పుడు బ్యాలీష్టరు సుబుద్ధిని పరుండుమని చెప్పెను, పరుండిన సుబుద్దిడొక్క శీల్చుటకు దుర్బుద్ధి మంచికత్తినిచే బూనగా సుశీలయను బ్యాలీష్టరు అయ్యా దుర్బుద్ధికత్తి పదునుగాలేదు కత్తిని బాగానుద్దుకరమ్ము అనిచెప్పెను అప్పుడు దుర్బుద్ధి కత్తిని బాగానూరి సుబుద్ధి డొక్కశీల్చుట కుపక్రమించెను. అప్పుడు సుశీలయను బ్యాలీష్టరు, డాక్టరును దగ్గరవుంచుకొని అయ్యా దుర్బుద్ధి నీకవారు ప్రకారం 2 శేర్లు మాంసమునకు యెక్కువ తక్కువకాక కోసుకొనవలెను రక్తంవకబొట్టుమైనను యివతల రాకూడదు మాంసంమాత్రం కోసుకొనవలశినది అట్లుకాకరక్తము బయిట వచ్చినను మాంసము హెచ్చుకమ్మి కోసినను సుబుద్ధి ప్రాణముపోయినను నీవే జవాబు చెప్పవలశినది రెండు శేర్లు మాంసమునకెంతో అంతయే నీకు అధికారమని చెప్ప, దుర్బుద్ధి యీవిషయములకు దిగులుపడి నా పదివేలు రూప్యములు నాకుయిస్తేచాలును, నాకు మాంసం అక్కరలేదనెను. అప్పుడు బ్యాలీష్టరు, ఓహో అట్లకాదు. నీకరారు ప్రకారంవాయిదా మీరినది మాంసమునకే నీకు అధికారము రూపాయలుకు అధికారములేదనిచెప్ప దుర్బుద్ధి ఖిన్నుడై వెళ్ళిపోయెను అప్పుడు సుబుద్ధి,

సుమతి, జడ్జీ, సభ వారందరు సంతసించిరి. సుబుద్ధి సుమతి సుశీలయను బ్యాలీష్టరునుచూచి మీకు కావలశినది యిచ్చెదమని చెప్పగా, సుశీల యను మాయా బ్యాలీష్టరు అయ్యా మీరు లక్షయిచ్చినను నాకవస్య కములేదు యీసుమతి దగ్గరనుండు వుంగరమును యివ్వమని అడుగగా అప్పుడు సుమతి యోచించెను. ఆహా నాభార్య యీ వుంగరమును యవ్వరికి యివ్వవలదని యనేకవిధములుగా నాకు జెప్పియున్నది. నామీద ప్రేమవుండినట్లయిన యవ్వరికి యివ్వవలదన్నది యితడా మి త్రుని ప్రాణము గాపాడినాడు, నాభార్య నాయందు విసుకుజెందినను చింతలేదు నామిత్రుని బ్రతికించిన యీతడు సంతోషబడి తేచాలును యని యావుంగరమును యామాయా బ్యాలీష్టరుకు యిచ్చెను అప్పు డు సుబుద్ధి సహా సంతసించెను. బ్యాలిష్టరు గ్రామమునకు బోయను పిమ్మట కొన్నిదినములకు సుమతి, సుశీల గ్రామమునకు బోయను అప్పు డు సుశీల నాథా యుంగరమేదియన యీవిషయమంతయు జెప్పెను అప్పటిలో యామెనవ్వి తానుచేశిన సాహసమునుదెల్పి యుంగరమును జూపించి నాథా భార్యకన్నను మిత్రుడే యెక్కువ, బంధువులు తల్లి తండ్రి అన్నదమ్ములు భార్య వీరెవ్వరికి వొకానొక సమయమందు కనికరమురాదు మిత్రునికి కనికరము కల్గును మిత్రునితో సమానమగు వస్తువయీా వృద్వియందు లేదని జెప్పెను కాబట్టి వుత్తముల సాంగత్యము ప్రాణమును గాపాడును.

శ్లో॥ విరహేపిసంగమఃఖలు పరస్పరసంగతంమనోయేషాం।
హృదయమపివిఘట్టితం చేత్సంగోవిరహంవిశేషయతి॥

లోకములో ఏ స్త్రీ పురుషులయొక్క మనస్సు వరస్పరాను రా గముతో గూడుకొనియుండునో, అట్టివారు వొకరినివొకరు విడచినను. దూరదేశమందున్నప్పటికి కూడా, సమీపమునందున్నట్టు సంగమును గో రుచున్నారేగాని దూరమందున్న మాత్రముననె వియోగముగాదు. ఏ

స్త్రీపురుషులయొక్క మనస్సు పరస్పరానురాగము లేనిదియగునో, అటువంటివారు ఒక గ్రామమందుండినను వియోగమునే కలుగజేయును ఒకరినొకరు వదలుకొనుట కష్టముగానుండును. సమీపమునందున్ననువి యోగమే కలుగునుగాన యిట్టి స్త్రీలు నమ్మినపుడువారిని విడనాడుట కౌ రచుట చాలా అన్యాయము.

శ్లో॥ స్నేహాహివరమఘటితో నపరంసంజాతవిఘటితస్నేహః ।
హృతనయనోహివిషాదీన విషాదీభవతిసఖలుజాత్యంధః॥

స్నేహము చేయకుండుటయే ఉత్తమము స్నేహముచేసి మరల దానిని విడపింపజేసుకొనుట ఉత్తమముకాదు. కన్నులు కొన్నిదినములు బాగుగా గనుబడుచుండి పిమ్మట నశిపోయినవారికి దుఃఖముగాని పుట్టుగ్రుడ్డునకు దుఃఖము కలుగనేకలుగదు గదా.

పరోపకారార్థము యీదేహముగాన పతిస్త్రీలు మిమ్మునునమ్మినపుడు చెరచెక వర్తించుడి.

శ్లో॥ పరోపకారాయఫలంతివృక్షాః పరోపకారాయచరంతిగావః ।
పరోపకారాయవహంతినద్యః పరోపకారార్థమిదంశరీరం ॥

వృక్షములు పరోపకారార్థము ఫలించుచున్నవి గోవులు పరోపకారార్థము బిడుకుచున్నవి. నదులు పరోపకారార్థము ప్రవహించుచున్నవిగాన పరోపకారార్థమై పాటుపడి దేహమును సార్థకత నొందించుడి, పరోపకారార్థము పాటుబడుచుండు వారియొక్క విషయమును గురించి, వ్రాయుచున్నాను.

(పరోపకారార్థమై పాటుపడువారలు)

దేశమందంతటనూ, నేనుచూచినంతలో, పరోపకారార్థమై త్రికరణశుద్ధిగా పాటుపడువారలు, కొందరుకలరు, వారెవ్వరన బ్రం॥ శ్రీ॥ మద్దగిరాలూరు దేశతూగ గ్రామం, పంచాగం కృష్ణశాస్త్రిలవారు,

వీరు అపద్ధము పలుకనివారు, నిర్మలమైన మనస్సుకలవారు, సమస్తప్రాణులయందు దయకలవారు, కోపము నుత్యజించినవారలు, పరోపకారార్థమై తనదేహమునైనను యిచ్చుయిచ్ఛ గలవారలు.

కం॥ లోకాపవాదమునకిత డాకంపమునొందడోరులయందుగుణంబుల్।
జేకొనిసంతోషించును ప్రాకటగురుభక్తిగలుగుభవ్యుండితడె ॥

మడకశిరాతాలూకా అనంతపురం గ్రామములోనుండు సుఖవసతి, బ్రాంహ్మణ, బ్రం॥ శ్రీ॥ అప్పావధానులవారి కుమారులు రామాశాస్త్రులవారు, వీరు పరులకు, నుపకారములు చేయుటయందును సమస్త ప్రాణులయందు దయయుకలవారలు.

హిందూపురం తాలూకు, హిందూపురములోనుండు, వైద్యం, బ్రం॥ శ్రీ॥ ఛత్రం నానెప్పగారు, వీరలు పరోపకారార్థమై హిందూపురం రైల్వేష్టేషనువద్ద, అన్నచత్రమునుగట్టించి వచ్చినవారల నాదరించుచు చక్కగా అన్నదానముచేయుచు సమస్తప్రాణులను, వారివలనెజూచుచు, నేటివుడాక్టరు అనుబిరుదును వహించి, లోకమందంతటను, కీర్తివహించియుందు, వీరు మహాత్ములు.

పెనగొండతాలూకు తలమర్ల గ్రామనివాసులగు, వెంకట రమణాచార్లువారి కొమారులు, మ॥రా॥రా॥ శ్రీ॥ హనుమంతరావుగారు. వీరు కోపములేనివారు, ఆశాపాశమును కోశివేశినవారు, సమస్త సందర్భములను దెలశినవారలు, పస్వులకు. మంచినీతిమార్గము నుపదేశించువారు.

పెనగొండతాలూకా నారశింపల్లి గ్రామనివాసులగు, మ॥రా॥ రా॥ శ్రీ॥ నారాయణరెడ్డిగారువీరు సమస్త జాతివారియందు, అనురాగము కలిగి, మంచిహృదయముచె, పరోపకారమును జేయుచు దేహమును సార్థికతత, నొందించువారు.

పెనగొండతాలూకా, కొత్తచెరువులోనుండు, దేవాంగం అగసర నారెప్పగారు, వీరు మంచి, నెనరైనహృదయము కలవారలు, తమ్మును

యెవ్వరైనను నమ్మిన చక్కగా పరోపకారార్థమై పాటుపడువారలు, మంచి తెంపుగలిగి దానముచేయగలవారలు, ధర్మవరం డాక్టర్, విజయగంగం మొదలియారు, వీరుమంచిమనస్సు, సర్వప్రాణులయందు దయపరోపకారము వీట్లయందు పాటుపడువారలు, కడపవైశ్య, యాదాళినాగమ్మగారు వీరు అన్నదానమునందునను, పరోపకారవిషయమునను ప్రతిలేని దానము, చేయుచులోకమునందు మిక్కిలి ఘనతనువహించి దేహసార్థక్యతను, బొందించు యీమెవిషయమై, యెంతచెప్పినను జెప్పవచ్చును. హిందూపురంతాలూకా ముల్లుమోదుగపల్లెరా, రాశ్రీ॥ శనివారం తిమ్మరెడ్డిగారు వీరు దానమిచ్చుటలో తెంపుకలిగి దానముచేయువారలు అన్నదానము చేయువారిలు పరోపకారమందు మిక్కిలి శ్రద్ధగాపాటుపడువారలు. హిందూపురం తాలూకా కొట్నూరు, గ్రామంనివాసులగు, మ-రా-రా-శ్రీ, రెడ్డికరియణ్ణగారి, తిమ్మారెడ్డిగారు వీరు మహారసికులు, వకరికి దానముచేయుటలో, తెంపుగలిగి, దానముచేయుచు పరోపకారార్థమై, చక్కగా పాటుబడువారలు, హిందూపురంతాలూకు పరిగి నరసాపురం గ్రామము, పంచాంగం, బ్రం॥శ్రీ. శివరామశాస్త్రిలవారు వీరు పరోపకారమందు, అన్నదానమందు, చాలా, యిచ్చగలవారలు. యిదేతాలూకు, పరిగి కొత్తపల్లి గ్రామమునందు, మ॥రా॥రా॥శ్రీ, వైశ్యసుబ్బశెట్టిగారు, వీరు సమస్తప్రాణులను, (ఆత్మవత్సర్వభూతానీ) అను న్యాయశాస్త్రరీత్యా సమస్తప్రాణులను తనవలనె, జూచువారలు, అపద్ధమును బలుకనివారలు, సమస్త జాతులవారికి, అన్నదానమును విశేషముగా జేయువారలు. దానమిచ్చుటలో, వకరి ప్రోత్సాహమునకు లోబడియివ్వక, జన్యగుణముగా, శ్రీకృష్ణులప్రీతిగా దానమునొసంగువారలు వీరి యొక్క గుణమును యింతనివర్ణించి చెప్పనలవికాదు, ముఖ్యములో పరోపకారార్థమై చక్కగా, పాటుపడువారు, వీరివిషయము యెంతచెప్పినను చెప్పవచ్చును.

కం॥ పరులేమనినసహించును పరులయధర్మంబులెత్తిపలుకడితండూ।
పరదూషణవిననొల్లడు పరదూషణసేయనట్టిపావనుడితడే।

పావగడతాలూకా కనకాపురం గ్రామంమేజిస్ట్రేట్, మహారాజశ్రీ, వాసుదేవరావుగారు, వీరు అన్నదానమునందును దేవతాభక్తియందును బ్రాంహ్మణ పూజయందును సమస్తప్రాణులయందు దయకలిగి చక్కగా పాటుపడువారలు, యిదేగ్రామమందున, మహారాజశ్రీ, మాసరాజనపల్లి, వెంకట రమణయ్యశెట్టిగారు, వీరలు దేవబ్రాంహణ భక్తియూ పరోపకారార్థమై చక్కగా, దేహమునుకష్టించి, పాటుపడువారలు. మడకశిరాతాల్లూ కల్లుమరిగ్రామం కరణం మహారాజశ్రీ, భాస్కరరావ్‌గారు, వీరలు, సమస్తప్రాణులయందు దయకలవారలు, దేవతాభక్తి బ్రాంహ్మణసేవ పరోపకారార్థమై పాటుపడడము మొదలుగా కల సత్కార్యములయందు ఆశకలవారలు, యిదేగ్రామం గ్రామంమేజిస్ట్రేట్, మహారాజశ్రీ, దానెగౌండ్లువారు, వీరు పరోపకారార్థమై, తెంపుకలిగియు, సమస్త ప్రాణులయందు దయకలగియు, ఇచ్చుటయందు మితిలేని బుద్ధికలవారలై యుండువారు, హిందూపురంతాలూకా కమ్మవారపల్లె రామప్పగారు వీరు అన్నదానమున నందును. పరోపకారము నందునను చక్కగా పాటుపడువారు, వీరు ప్రతిసంవత్సరమునందునను చైత్రమాసంబున రామజయంతిని జేయుచు బహుజనులకు అన్నదానమునుచేయుచున్నారు. వీరియొక్క బుద్ధి అతిశ్లాఘనీయము, గోరీబిదనూరు తాలూకు హొసూరు వెలనాడు జ్వాలంభట్లువారు వీరు మహాసత్పురుషులు పరోపకారమందు చాలాశ్రద్ధకలవారు సమస్తప్రాణుల వుపకారార్థమై ఆగ్రామ సమీపంబుననే పదివేలురూపాయలు వరుసకు ఖర్చుచేసి భారీచెరువును కట్టించినారు. ఛత్రముకట్టించినారు, తోపువేయించినారు, ప్రతిసంవత్సరంబున నృశింహజయింతిని జేయుచు బహుజనులకు అన్నదానమును చేయుచున్నారు, వీరు దైవమునందు బ్రాహ్మణు

లయందు చాలాభక్తిగలవారు. మడకశిరాతాలూకా, కేతెపల్లి మరా రాశ్రీ, యీరెగౌండ్లువారు వీరు చాలాసందర్భములు తెలిసినవారు పరోపకారమందున భూతదయయందున అన్నదానమందున చాలానమ్మిక కలిగినమనస్సు కలవారలు. హిందూపురంతాలూకా దిన్నమీద కొడిగిపల్లిగ్రామం, పం॥ బ్రహ్మశ్రీ॥ వే॥ వెంకటరామప్పగారు, వీరు అన్నదానమందును భూతదయ స్నేహితమునందును పరోపకారమందును బాగుగా పాటుపడువారలు మడకశిరాతాలూకు రేకులకుంట వైశ్యయల్లప్పగారు వీరు ప్రతివత్సరకార్తీక శు1౫ దినంబున కృత్తికోత్సవమును చేయించుచున్నారు, బ్రాహ్మణులకు బ్రాహ్మణేతరులకు విశేషముగా అన్నదానముచేయుచున్నారు. వీరు 50-60 ధర్మోపనయనములు చేసియున్నారు 2-3 ధర్మవివాహములు జేసియున్నారు. వీరు పరోపకారము కొరకు చక్కగా పాటుపడువారలు.

మడకశిరాతాలూకు రాయాపురం నరశెగౌండ్లుగారు. వీరుమంచి రశిశిభామణులు తెంపుకలిగి దానముచేయువారలు పరోపకారము కొరకు చక్కగా పాటుపడువారలు.

పెనుగొండతాలూకా పాముదుర్తి బయపరెడ్డిగారు, కదిరితాలూకా దొరిగిల్లు వెంకటరెడ్డిగారు వీరుఉభయులియందు మును చెప్పియుండు వారివిషయములన్నియు వీరియందు జగత్ప్రసిద్ధముగా అవరించియున్నవి విశేషముగా చెప్పనేల మధుగిరితాలూకా పెద్దదాళీవట్టం మ-రా-రా-శ్రీ, కరణం హనుమంతరావ్ గారు, వీరుసకల విద్యాప్రవిణులు దేవతావిషయమై పరోపకారవిషయమై చక్కగా పాటుపడు వారలు. మద్రాసు, గంగాబాయమ్మగారు యీమెకంచియందు అన్నసత్రము శాశ్వతముగానుండునట్లు స్థాపించియున్నది కంచియందు ఇంకను చత్రములున్నను యీమెచత్రమందు రాత్రిపగలు 5-6 వేలు బ్రాహ్మణులకు అన్నదానము జరుగును, అతిశ్లాఘనీయము.

మ-రా-శ్రీ॥ మడకశిరాబండె నాజప్పగారు వీరు తెంపుకలిగి దాన ముచేయువారలు మంచిమనస్సుచే పరులకు వుపకారముచేయువారలు.

మ-రా-శ్రీ॥ గుత్తికరణం వెంకోబరావుగారు, వీరు సమస్తప్రాణుల యందు దయకలవారలు సమస్తసందర్భములను దెలిసినవారలు పరోప కారార్థమై ఆగ్రామముపైకి మంచిబుద్ధికలిగి, పాటుపడువారలు, మ-రా శ్రీ, పద్యహ మడక శిరాతాలూకులోనుండు, తహశీల్ దార్ హెూసూరు రామస్వామిగారు వీరు సకలప్రాణులయందు దయ, దేవతాభక్తియు, కవి తా చమత్కారము, వేదాంతజ్ఞానము న్యాయాన్యాయ విచారణ, సత్యవాదిత్వము, మొదలుగాగలిగిన సద్గుణములుకలిగి పరోపకారార్థ మై పాటుపడు మహానుభావులు వీరివిషయమందు, సద్గుణములను యన్ని తెప్పినను జెప్పవచ్చును పాపగడతాలూకు మాసరాజనపల్లి కర ణం, మ-రా-రా-శ్రీ, వెంకట్రావుగారు వీరు అన్నదానమందు జగత్ప్రి ఖ్యాతి వహించినారు స్వదేశీమెడికల్ హాల్, ఆయుర్వేద యూనాని శా స్త్రివైద్యులు, ఎస్. సి. నంబిగారు, 22 రెడ్డిరామన్నవీధి, మదరాసు, వీరు పసిబాలుర సంరక్షణార్థమై ధర్మార్థముగా ఒక ఆస్పత్రిని ఏర్పాటుచే సియున్నారు. వీరివద్ద మంచిమందులు సరసముగా దొరకును వలయు వారు వీరి కేట్లాకును తెప్పించుకొని చూడవచ్చును.

పరోపకారార్థమై, పాటుపడువారలలో నాకునమ్మికగా తెలియుం డువారలు వీరు లోకమందంతటను, పరోపకారార్థమై పాటుబడి పుణ్య మును సంపాదించి కీర్తి వహించుదురని, భరతఖండనివాసులగు భ్రాత లను, మిక్కిలి వేడుచున్నాను. వివేకముకలిగి యిందలి వివరించియుండు విషయములన్నియు గ్రహించి సదాచారసంపన్నులై, యుండవలసినది.

(వివేకముపోవు మార్గము)

శ్లో॥ తావదేవకృతినామవిస్ఫుర త్యేషనిర్మలవివేకదీపకః ।
యావదేవనకురంగచక్షుషాం తాడ్యతేచటులలోచనాంచలైః ॥

లోకమునందు పండితులుకూడా. యంతకాలమువరకు మృగనే త్రముల వంటి నేత్రములుగల స్త్రీలకడకంటి చూపుచేత, చూడబడరో అంతవరకు పండితులకు స్వచ్ఛమైనట్టి వివేకముగల దీపము ప్రకాశించు చుండునుకాని, స్త్రీలయొక్క చూపునకులోబడిన వివేక ముండనేరదు. కాబట్టి వేదాంతశాస్త్రము, సంపూర్ణముగ నభ్యసించిన పండితులవా క్కుచేత, మాత్రము, స్త్రీసంగమము నుద్దేశించి, విడువవలయునని చెప్పుచుందురేకాని, వాస్తవముగా విడువజాలరు. యత్రని మునులచేత చక్కబడిన మొలనూలనియెడు. నాభరణములచేత ప్రకాశించుచున్న స్త్రీలయొక్క, జఘనప్రదేశములను. యవ్వరు విడువగలరు, యవ్వరు విడువజాలరు. విడువనివానికి వివేకముండజాలదు, యంతశాస్త్రము జదివినను. యంతవివేకము గలవాడైనను, సంసారమందు తగులు యుండిన. సద్గతి దొరకుటదుర్లభము. పై విషయములలో యంత చెప్పి నను చెప్పవచ్చును. ప్రయత్నముచేయుడు. ప్రారబ్ధానుసారముగా యేయే విధముగావలయునో. ఆయావిధముగా జరుగునుగాని. కాకమానదు.

విరక్తి మార్గము

శ్లో॥ యోనహృష్యతి నద్వేష్టి నశోచతి నకాంక్షతి ।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్యస్సమే ప్రియః
గతార్థాన్నానుశోచంతి నార్థయంతే మనోరథాన్ ।
వర్తమానేనవర్తంతే తేనమే ంచి మమప్రియాః

యవడు సంతోషింపడో, యవ్వనికి ద్వేషముండదో, యవ్వడు దుఃఖింపడో, యవడు శుభాశుభములను వదలుకొని, భగవంతుడగు నాయందు భక్తికలవాడై, యుండునో, వాడు నాకిష్టమైనవాడు. పాండవులు గతించిన యర్థమును గురించి. దుఃఖింపరు, రానిదానిని గోరరు యేవి లభించియున్నవో, దానిలో తృప్తినొందియుందురు, కావున

పాండవులు నాకు ప్రియమైనవారలు, అని భగవంతుడగు, శ్రీకృష్ణుల వారు, అర్జునులవారికి జెప్పిన వాక్యములను గ్రహించి, గతించి పోయి నదానిని, స్మరింపకయు, రాబోవుదానిని గురించి యాలోచింపకయు, అనాలోచనగా దొరకినదానిని అనుభవించుచు, ఈదేహము అనిత్యమనియు, లోకమునందు శాశ్వతమైనది. యావది లేదనియు, దైవమాయలో జిక్కియున్నామని తలంచి, పురుషుడు చేయుప్రయత్నములలో పుణ్యము సంపాదించు ప్రయత్నమె ముఖ్యముగాజేయుచు సమస్తపాపములకు కష్టములకు ఆధారభూతమయిన, యీసంసారము, భార్య, పిల్లలు, తల్లి, తండ్రి, సోదరులు, బంధువులు మొదలుగాగల లోకమును, మిథ్యయని దలంచుచు.

శ్లో॥ కృష్ణత్వదీయ పదపంకజ పంజరంతః।
మద్యైవమేవిశతు మానసరాజహంసః।
ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః।
కంఠావరోధనవిధౌ స్మరణంకుతస్తె।

హే కృష్ణా, నీయొక్కపాదములనే. పంజరములో మానసరాజహంసమైన నన్ను యిప్పుడే చేయుము, ప్రాణము పోవునమయమందు కఫముచే కంఠముకట్టినప్పుడే, నిన్ను స్మరణజేయుట అవునోగాదో, యని దేవాదిదేవుని. స్మరణజేయుచు. ఉండవలెను.

శ్లో॥ అర్థాగృహే నివర్తంతే స్మశానేమిత్రబాంధవాః।
సుకృతం దుష్కృతంచైవ గచ్ఛంతమనుగచ్ఛతి॥

మనము సంపాదించియుండు ద్రవ్యము పరమాత్మ పంచభూతాత్మకమైన శరీరమునుండి వెళ్లునప్పుడు, యింటియందుండును, మిత్రబాంధవులు, భార్య పిల్లలు మొదలగువారు పంచభూతాత్మకమైన శరీరము వెంబడి స్మశానమువరకు వస్తారు. శాశ్వతమైన పరమాత్మ వెంబడి

రారు, తానుచేసిన పుణ్యము. పాపము, పరమాత్మ వెంబడివచ్చునే కాని, మరెవ్వరురారు అ శాశ్వతమైన యీదేహమును, సంసారాంబుధిలో పడద్రోయక విరక్తిమార్గము నవలంబించి, వేదాంతమార్గము నభ్యసించి. స్వయంజ్యోతిని. తన్నుతాను దెలుసుకొన్నవాడై, భగవంతుని సాన్నిధ్యము చేరుకునని ముఖ్యాంశము.

శ్లో॥ భోగేరోగభయం కులేచ్యుతిభయం విత్తేనృపాలాద్భయం।
మానేదైన్యభయం గుణేఖలభయం రూపేజరాయాభయం।
శాస్త్రేవాదిభయంబలేరిపుభయం కాయేకృతాంతాద్భయం।
సర్వంవస్తుభయాన్వితం భువిన్నృణాం వైరాగ్యమేవాభయం

భోగేచ్ఛగలవారికి రోగభయము, సత్కులమువారికి కులమున నెరిసుకలుగునను భయము, ధనవంతులకు, రాజభయము మానవంతులకు దీనత్వము సంభవించునను భయము గుణవంతులకు దుర్మార్గుల భయము. శాస్త్రజ్ఞానులకు వాదిభయము రూపవంతులకు ముసలితనము ప్రాప్తించు ననుభయము బలవంతులకు శత్రువులభయము శరీరమునకు, యమునిభయము, లోకమునందుండు సమస్త విషయములకు, భయము కలదు, వైరాగ్యమునకు, భయమేమికలదు. గాన వైరాగ్యముతో సమానమైన పదార్థములేదని, యీపదార్థమునుగైకొని కృతార్థులగుటకు ప్రయత్నముచేయువలయును.

వేదాంత మార్గము.

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం।
విశ్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం।
యేకంనిత్యం విమలమచలం సర్వదాసాక్షిభూతం।
భావాతీతం త్రిగుణరహితం సద్గురుంతన్నమామి॥

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవ మహేశ్వరః ।
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మైశ్రీగురవేనమః ॥

శ్లో॥ గురవేసర్వలోకానాం భిషజేభవరోగిణాం ।
నిధయేసర్వవిద్యానాం దక్షిణామూర్తయేనమః ॥

శ్లో॥ వ్యాసశంకరరూపాయ ప్రణవార్థస్వరూపిణే ।
సూత్రభాష్య కృతేతస్మయిగురవే కరవేనమః ॥

వేదాంత ప్రకరణం

మిత్రులారా, నశ్వరమైన ప్రపంచము స్థిరమని యెంచదగినదే, మాయయనబడును, యీలాటిమాయాంధకారమును బోగొట్టుటకొరకు చతుర్వేదములు, షట్శాస్త్రములు, అష్టాదశపురాణములు, ఉక్తిచరిత్ర మొదలగునవి. విచారమునకు అధారములైననూ, అనాది శిద్ధమయిన ఈ మాయనులొలిగించుటకు అసాధ్యమై మహనీయులైనవసిష్ఠ, విశ్వామిత్ర, జమదగ్ని, కస్యప, భరద్వాజ, వాలఖిల్య, మైత్రేయ, కణ్వ, కాత్యాయన, యాజ్ఞ్యవల్క్య, మొదలైన మహనీయులు, తొమ్మిది ముక్తిపథములబట్టిపోయిననూ మాయయొక్కలోతు తెలియక దివ్య సంవత్సరములు తపోనిష్ఠులై, ఉండినను ముక్తిద్వారము తెలియక మాయాగృహమందు సంచరించి, యీనవయోగ సిద్ధివల్ల జ్ఞానోదయమై ఆత్మవిచారమువల్ల కలిగిన, అజ్ఞానాంధకారమైన, మాయానివృత్తి, ఆ సంప్రాప్తిమైన, నిజముక్తిని స్వస్వరూప అనుసంధానమువల్ల, తన్ను తాను తెలిసినవారలై, జీవన్ముక్తులై నారని, సమస్త పురాణేతి హాస ములయందు, మనము వింటున్నాముగదా ? ఇప్పటికాలమందు అల్పమతులైన మనము, చిత్తస్థయిర్యత ఉంచుటకొరకు, మహనీయ్యులుచూపి నతొమ్మిది మార్గములుబట్టి బోయినయడల, పదియవమార్గమైన, జ్ఞాన యోగమనెడు, వెలుతురులోపడి, సుప్రకాశమైన తమయొక్క, స్వస్వ

రూప జ్ఞానవెలుతురులో, అజ్ఞాన నివృత్తినిజేసి, పరమానందమును బొంది, దేహాదిప్రపంచమును, దగ్ధపట న్యాయముగానెంచి, నిజముక్తులగుదురనుట. నిజమైన వేదాంతమార్గము గదా హేమిత్రులారా మొదటి సోపానమైన, మంత్రయోగము నవలంబించి, వాక్శుద్ధి పొందుటయే, మంత్రయోగమని చెప్పబడును. యీసప్తకోటి మహామంత్రములకు శిరోరత్నమైన, ఆత్మస్వరూపమైన, గాయత్రి మహామంత్రమే సర్వశ్రేష్టమని, వేదోదితముగా నున్నదిగాన, యీలాటి మహామంత్రయోగమును. గౌతమ సూత్రప్రకారము. మంత్రాంగ సహితముగా, మహాగాయత్రి స్వరూపమును. వాచ్యార్థ, లక్ష్యార్థములయందును, మంత్రాధిదేవత స్వస్వరూపమును ధ్యానించి, నిధిధ్యాసముల యందుండినయెడల సంశయములేక వాక్శుద్ధికలుగును. (వాక్ అనగా) సమస్త విధములకు, ఆధారభూతమైన వాణియనబడును. యీయొక్క వాణినిజ యుండిన యెడల. అన్యవిద్యలను జయించి. పరవిద్యను సాధించవచ్చును, యీలాటి మంత్రయోగమునకు, క్రమమయిన, అంగములుండవలయు యీ అంగములవల్ల, మంత్రము సజీవమనబడును, అంగరహితముగా నుండిన యెడల నిర్జీవమంత్ర మనబడును. అంగసహితమైన సజీవ మంత్రమును అనుష్టించవలయును. అంగము తెల్పియనగా, భూశుద్ధి, భూతశుద్ధి, అంతర్మాతృక బహిర్మాతృక, ప్రాణాయామ, దిగ్బంధన. రక్షాయంత్రము. జననచక్రోద్ధారము. ఫలచక్రము. మహామ్నాయమూలం. పరస్పర సాంప్రదాయరహస్యము, ఋషి, దేవతా, ఛందస్సు, బీజం, ఆకృతి. మంత్రపల్లవం, మంత్రసంస్కారం, మంత్రదీక్షా, ఖడ్గ, మాలా. కవచ. తంత్రబలి, స్వభావ, మైత్రి, గళా, ప్రసవ, ప్రకృతి, వికృతి, ప్రియ, అనాస. యీలాటి అంగన్యాస, కరన్యాసయుక్తముగా, అనుష్ఠించినయెడల, సమస్తకారణములకు మూలకారణమైన, యీ గాయత్రియను పరదేవతను స్వాధీనము పరచుకొనునదే. మంత్రయోగ మనబడును. యీలాటిమం

త్ర యోగమును, కారణగురువులవల్ల, మంత్రోపదేశము పొంది, యీ ప్రథమ సోపానమునుదాటి ద్వితీయసోపానమైన హఠయోగము నవలంబించి, సాధనచతుష్టయ సంపన్నుడైన ముముక్షువుయమ నియమ, ఆసన ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణధ్యాన, సమాధిస్థితియందు, నిష్ఠాగరిష్ఠుడైన తపస్వియే, అణిమాద్యష్ట సిద్ధులనుపొందునని, పాతంజలిమహాపురుషులయొక్క మతము, యీలాటి యోగమువల్లనే, సమస్త పురుషులు, దేవదానవులు, యక్ష, కిన్నర, కింపురుషులు, సిద్ధసాధ్య, పన్నగులు, మొదలయినవారలు, అణిమాద్యష్ట సిద్ధులనుపొంది, సమస్తలోకములయందు, ఇచ్ఛామాత్రముగా సంచరించి, ఆయునిర్ణయము లేక, బ్రహ్మలిఖితమును జయించి, ఇచ్ఛాసుఖమును పొందిరని, పూర్వకథాసార సంగ్రహమువల్ల, మనము యిల్లప్పుడు వింటున్నాముగదా ఆలాటి హఠయోగము నవలంబించి, మంత్రయోగమువల్ల చిత్తశుద్ధినిగలిగి, సాధనచతుష్టయ సంపన్నుడైన, ముముక్షువుయము మనెడు దశఅంగములను నిగ్రహించి, నియమమనె, దశఅంగములను పరిగ్రహించి, యనభై నాలుగు ఆసనములను నభ్యసించి, రేచక పూరక కుంభకమనెడు, ప్రాణాయామమునుజేసి, మలినమైన పాపపురుషుని దగ్ధముచేసి, నిర్మలమైన మనస్సుచేత, ప్రత్యాహారమువల్ల, అంతరేంద్రియ బాహ్యేంద్రియనిగ్రహమునుజేసి, చిత్తవృత్తిని, అస్తి, భాతి, ప్రియస్వరూపమగు, సచ్చిదానంద స్వరూపమయిన దివ్యతేజస్సుయందు, చిత్తవృత్తిని భ్రూమధ్యమందుంచు, అపురపీఠమందునిచి, ఈ ధారణబలముచేత, ధ్యానముచలించక, పూర్ణసుఖమైన సమాధిస్థితియందు ఉండుటే హఠయోగమనబడును, ఈలాటియోగమునకు ముఖ్యకారణమైనది, (ప్రాణాయామము (ప్రాణాయామమనగా) ఈప్రాణాయామము త్రివిధములుగా నున్నది, ముముక్షువుయనువాడు, పద్మాసనారూఢుడై నాసికాగ్రమును మధ్య అనామికాంగుష్ఠములలో బట్టి వామనాసాపుటముచే పదహారు మాత్రకలు

పూరించి అరనై నాలుగుమాత్రకలు కుంభకముచేసి (కుంభకమనగా) వాయువునిలపి, మూలమంత్రమును పఠించి, ధ్యేయవస్తువును జూచుచు, ముప్పై రెండు మాత్రుకలు, దక్షిణనాసాపుటముచేత, రేచకము (అనగా) వాయువ్వువిడచి, పునహ అదేనాశిక ద్వారమువల్ల, మొదటచెప్పినప్రకారం పూరించి కుంభకమువల్ల రేచించవలెను, ప్రాణాయామమనబడును, ఈలాటి ప్రాణాయామమువల్ల, కాయశిద్ధినిబొంది, మూలాధారస్వాధిష్ఠ మణిపూరక, అనాహత, విశుద్ధ ఆజ్ఞేయ, శింశుమార, ధృవ, సహస్రార చక్రములయందుండు, రహస్యమునుదెలిసి ముక్తిస్థానమందుండు సాక్షాత్పరమాత్ముని, దివ్యస్వరూపమును ధ్యానించి ముక్తులగుటయే రెండవ సోపానమయిన, హఠయోగమనబడును, మూడవ సోపానమయిన, లయయోగము నభ్యసించవలయును, పృథ్విని అప్పుయందు అప్పును, అగ్నియందు అగ్నినివాయువునందు వాయువును ఆకాశమందు ఆకాశమును అవకాశమైనమహత్తత్వమందు, అవకాశమును మహత్తత్వమందు, మహత్తత్వమును చిత్తమందు చిత్తమును మనస్సునందు, మనస్సునుబుద్ధియందు, బుద్ధిని జ్ఞానమందు, జ్ఞానమును ఆత్మస్వరూపమైన, నిజసుఖమందులయించుటయే, లయయోగమనబడును. యీమూడవ సోపానమును దాటినయెడల, తాక రాజము, అమనస్కయోగమనెడు రెండుసోపానములుదాటి, భక్తియోగంబనెడుసోపానములనెక్కి త్రివిధములగుబాహ్యా అనన్యా, అంతరములైన భక్తిమార్గయత్రయములవల్లను సత్వ, రజస్తమోగుణద్ధులైన, వారనుష్ఠించవలసిన పథమేమనగా, (బాహ్యాభక్తి) "అనగా" దివ్యలోకమైన, వైకుంఠ, కైలాస, సత్యలోకములనెడు, త్రిలోకములలోనుండు, నిత్యసత్యస్వరూపులైన, బ్రంహవిష్ణు మహేశ్వరుల, సగుణరూపమైన, దివ్యవిగ్రహములనుబట్టి, నిత్యనైమిత్తిక కర్మాదులనుదీర్చి వేదోక్తప్రకారముచేత, సాలంకృతమైన, చతుర్భుజయుక్తమైన, సాయూజ్యమగు విగ్రహాదులను, నవవిధములైన, భక్తిమార్గము

లచే, షోడశోపచారములయిన, పూజలొనర్చుటయే బాహ్యభక్తి అనబడును. నాశరహితములైన, కైలాస వైకుంఠములందుండు నిజ మూర్తులను అనన్యభావముచాత, నిజహృస్థలమందు, పరిశుద్ధాత్ముడై నిర్మలమైన మనస్సుచేత సుఖాసనమునునుండి, అంతర్లక్ష్యయుతుడై, చతుర్భుజయుక్తులైన, సాలంకారమూర్తులయందు చిత్తవృత్తినిలిపి యడతెగని మనోదార్ఢ్యమువల్ల దివ్యసుందర విగ్రహములను నవరత్నఖచితమైన దివ్యసింహాసనమునందు ఆవాహనచేసి, సమీచీనమైన వస్త్రాభరణములచేతఅలంకరించి, చంద్రసూర్యాగ్నికళలను, మూర్తులందు నిలిపి, సంపూర్ణకళ యుక్తమగు దివ్యసుందర తేజోధిష్ఠితములగు, మూర్తులను, మనోభావముచేత, మానసపూజలొనరించి, మృదుమధురమైన మాటలచేత. మూర్తులను స్తోత్రముచేసి, శుద్ధసాత్విక మనసు, కర్పూరమును జ్ఞానాగ్నివల్ల, ప్రజ్వలించి, నిజమూర్తి స్వస్వరూప పరిపూర్ణానందమనెడు. సాగరములో మునుంగుటయే, అనన్యభావమనబడును, యిదియే, అంబరీష, అక్రూర, ముచికుంద, ప్రహ్లాద, పరాశర, నారద, శుక, శౌనక, బకదాల్భ్య, భీష్మ, పుండరీక, వ్యాస, రుక్మాంగద, అర్జున, హనుమంత, వసిష్ట, బలి, ఇంద్రాదులే మొదలైన వారలు యీఅనన్య భావముచేత, ఆత్మారామస్థితియందు, మూర్తిధ్యానమువల్ల, దేహాదిప్రపంచమును, లయించి, సాలోక్య సుఖమునుపొందిరని, మహాభాగవతాదిగ్రంథములయందు, చెప్పబడియున్నది గదా. ఈలాటి మూర్తులను,బహుకాలము ధ్యానించుటచే కలిగినపరిపూర్ణానందమువల్ల, ధ్యానధ్యేయవస్తువుయేకమని నిర్వికల్ప, సమాధిస్థితియందు పరిపూర్ణానందమై ఏకమైనిత్యమై, విమలమైఅచలమై సర్వదా సాక్షీభూతమై సుఖదుఃఖరహితమై, భావాతీతమై వాఙ్మనస్సుక గోచరమై ఉండుటయే, అంతర్భావమనియు, నిజసుఖమనియు, యీత్రివిధమైన, భక్తిమార్గములనెడు సోపానములుగల దివ్యజ్ఞానమును కలిగి, ఆత్మ అనాత్మ విచారపరుడై వివేక వైరాగ్య

శమాదిషట్కము ముముక్షుత్వమనెడు సాధనచతుష్టయ సంపన్నుడైనవా డేముముక్షువుయనబడును. (అనగా) "మోక్షాధికారి" (వివేకమనగా) ఆత్మ "అనాత్మవిచారం" వైరాగ్యమనగా ఆత్మవినహా అన్యపదార్థ ములయందు యిచ్ఛలేకయుండుట" (శమాదిషట్కమనగా) శమ, దమ, తితిక్ష, ఉపరతి, శ్రద్ధ, సమాధానా, యివియే సాధన చతుష్టయములన బడును యివి అభ్యసించినవాడే ముముక్షువు "మోక్షాధికారి" అధి కారియైన మనుజుడు, సద్గురువుల నాశ్రయించి వారి అనుగ్రహములకు పాత్రుడై, మనోవాక్కాయ కర్మలచే, శుశ్రూషచేయుచు వేదాంత తత్వ రహస్యమును దెలియవలెను. యీప్రకారము దెలిసినవాడై, ఆత్మ వినహా వేరేపదార్థమును లేదనియు మాయాభాసమైన, ప్రపంచము మి థ్యమనియు, ఆత్మనే, సత్యమనియు, నిశ్చయించి నిశ్చయజ్ఞానము కలు గుట "జ్ఞానమనిపేరు" అఖండల, ఏకరస, అద్వైత, సత్యజ్ఞానానంద, నిత్యనిర్మల, స్వయంప్రకాశ, పరిపూర్ణ వస్తువైనా, జాతి, ప్రియరూప మైన, సచ్చిదానంద స్వరూపమైన, అద్వితీయమైన, పరబ్రంహమందు, మిథ్యాస్వరూపమైన, ఇచ్ఛాయను మాయకలిగి, ఆమాయవల్ల, అవకా శముకలిగి, అవకాశమే ఆకాశమై, ఆకాశమందు వాయువుకలిగి, వా యువునందు అగ్ని, అగ్నియందు అప్పు, అప్పుయిందు పృథ్వి, పృథ్వి యందు ఔషదములు, ఔషధమువల్ల అన్నము, అన్నమువల్ల, శోణి తము, శోణితమువల్ల మాంసము, మాంసమువల్ల మేదస్సు, మేదస్సు వల్ల అస్తి, అస్తివల్ల ఇంద్రియము, ఇంద్రియమువల్ల పిండోత్పత్తి, యీ పిండమె పృథ్వి, అప్పు తేజస్సు, వాయువు, ఆకాశములనెడు, పంచభూ తములయందును పంచపంచ అంశములనుపొంది, పంచవింశంత్యాంశములై ఘటమాయెను. యీఘటమె, స్థూలశరీరమనబడును, యీశరీరమునకు జ్ఞానేంద్రియములైనవు, (అనగా) శ్రోత్ర, త్వక్, చక్షు, జిహ్వా, ఘ్రాణము లనునవి, ఘ్రాణేంద్రియములు, వాక్కు, పాద, పాణి, ఉపస్థ, వాయువు

లనెను, యివియే, ఐదు కర్మేంద్రియములు, ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన, యివియే పంచప్రాణములు, మనస్సు, బుద్ధి, సహా, చేరిన, 17 సప్తదశ కలాత్మకమైన సూక్ష్మ దేహమనబడును, దీనికి ప్రాజ్ఞుడే అధిదేవతా, కారణదేహమనెను, సప్తావరణముచేత జేరిన మాయా స్వరూపమైన, అజ్ఞానకారణ దేహమనబడును. యీలాటి దేహాది ప్రపంచమె, తానని భ్రాంతిజెంది, మాయాంధకార కుహరములో జిక్కి భావనాత్రయమువల్ల, జాగ్రత్స్వప్న, సుషుప్తులనెడి, అజ్ఞానప్రపంచమును, సత్యమని యెంచుటయే, అజ్ఞానమనబడును, యీలాటి అజ్ఞానమును పోగొట్టుటయే, సుజ్ఞానమనబడును, ఈలాటి సుజ్ఞానియైనవాడు, స్థూలదేహము నేనుకాదనియు, స్థూలదేహముపంచకము, పృథ్వీసంబం

శ్లో॥ అస్థిమాంసత్వచోనాడీ రోమాంచైవాదిపంచకం।
పృథ్వీపంచగుణంచైవ తదంశాని ప్రకీర్తితాః

అస్థి, మాంసము. త్వక్కు, నాడి, రోమము. పృథ్వీసంబంధము, యీఐదంశములు నేనుకాదనియు.

శ్లో॥ శ్లేష్మమూత్రంచ తథాస్వేద, శుక్లశోణితమేవచ।
జలపంచగుణంచైవ తదంశాని ప్రకీర్తితాః।

శుక్లము, శోణితము, లాలము, మూత్రము, స్వేదము, జలసంబంధమైన, ఈ ఐదంశములు నేనుకాదనియు.

శ్లో॥ క్షుధాతృష్ణాతథానిద్రా ఆలస్యం సంగమేవచ।
అగ్నిపంచగుణంచైవ తదంశాని ప్రకీర్తితాః।

క్షుధ, తృష్ణ, ఆలస్య, నిద్ర, సంగమం, అగ్నిసంబంధమైన, ఐదుగుణములు నేనుకాదనియు.

శ్లో॥ చలసంధావనంచైవ ఆకుంచననిరోధనం ।
విరోగశ్చేతి విజ్ఞేయ వాయుఃపంచగుణాస్మృతాః ॥

వాయుసంబంధమైన, చలన, ధావన, ప్రసరణ, అకుంచన, నిరోధన మొదలైన వస్తువు నేనుకాదనియు.

శ్లో॥ రాగద్వేషభయాలజ్జా మోహశ్చాపయథాతథా ।
నభోపంచగుణాఃప్రోక్తంతదంశాని ప్రకీర్తితాః ॥

రాగము, ద్వేషము, భయము, లజ్జా, మోహము, అను ఆకాశ సంబంధమైన, ఈఅయిదు గుణములు నేను కాదనియు. ఈయిరువైయైదు గుణములుచేరిన, స్థూలదేహమునకు సాక్షియైయున్నానని, సూక్ష్మదేహమును విచారించుచును, సూక్ష్మదేహమైన, జ్ఞానేంద్రియములు నేను కాదనియు. కర్మేంద్రియములు నేను కాదనియు, పంచప్రాణములు, మనస్సు, బుద్ధి, నేనుకాదనియు, యెంచుటయే, సూక్ష్మదేహ నిరసనముఖమును, కారణదేహమైన, మిథ్యాస్వరూపమయిన, మాయయనెడు, అజ్ఞానము, నేనుకాదనియు. జాగ్రత్స్వప్న, సుషుప్త్యవస్థాత్రయములకు, దేహత్రయములకు. నేను సాక్షివున్నాననియెంచి, దేహాదిప్రపంచమేలేదనుచు, సాక్షిలేనట్టు, నేనే వున్నానని, నాకు పరిమాణములేదని సర్వమూనేనై నేనేసర్వమై సుఖదుఃఖరహితమై, భావాతీతమై, పరమానందస్వరూపమై, అఖండల, ఏకరస, అద్వైత, సత్య, జ్ఞానానంద, నిత్యనిర్మల, స్వయంప్రకాశ స్వరూపమై, ఉండుటయె, నిజవస్తువనియు, పరమాత్మయనియు, పరబ్రంహమనియు, సచ్చిదానంద స్వరూపమనియు, ఎంచి, స్వస్వరూపమైన, ఆత్మపంచలక్షణమనస్కుడై, ఉండుటయే జ్ఞానయోగమనబడును, ఈలాటి జ్ఞానయోగమువల్ల, అజ్ఞాననివృత్తియై, పరమానంద ప్రాప్తియగునని, శృతిస్మృతి, పురాణేతిహాసముల

యందు, జెప్పబడియున్నదిగదా, "మిత్రులారా" యీవిషయమును, అభ్యసించుట, దీనియందు ప్రవేశించి, కైవల్యపదముగనుట అసాధ్యమనియు, ముఖ్యము నేను జెప్పియుండువన్నియు గ్రహించక దైవేచ్ఛవలనె కలుగుచున్నదిగాని మనప్రయత్నమేమియు సాగదనియు యంచవలదు.

శ్లో. ఉత్సాహం సాహసంధైర్యం బుద్ధిశ్శక్తిపరాక్రమం।
షడ్భిర్మనుష్యయత్నానాం సప్తమందైవచింతనం॥

ఉత్సాహము, సాహసము, ధైర్యము, బుద్ధి, శక్తి, పరాక్రమము యివి ఆరుకలిపితే, మనుష్యుడుచేసిన యేయావకార్యములకేగాని దైవసహాయము నూరుపాలుమాత్రమె, భ్రాతలారా, సర్వకార్యములకు, తప్పక ప్రయత్నముజేయుచు, కీర్తినపొంది మనభరతఖండమును దేశాభిమానముచే వృద్ధికి తెత్తురని మిక్కిలి వినయముగా ప్రార్థించుచున్నాను. ఈప్రబంధమునందలి విషయములు శ్లోకములు, పద్యములు, మొదలగునవి, కొన్నిగ్రంథముల సహాయముచే యిందు, కనపరచియున్నాను. యిందులో కొన్నిచోట్ల గ్రంథబాహుళ్యముచె శ్లోకార్థములు పూరాచేయలేక ముఖ్యమైన అంశములు వేశియున్నాను.

ఈప్రబంధమునందు యెన్ని నేరములున్నను యెన్ని అపశబ్దములున్నను. యెన్ని అపార్థములున్నను వక్రవక్రముగా తెలియబడని మాటలు తమబిడ్డ లాడుచుండగా తలితండ్రులు ఆమాటలనే, కిన్నరులుజేయు వీణా మృదంగాది మొదలైన వాద్యములవలనే చిలుకపలుకులవలెనె ఆలకించివిని యేలాగు సంతసించి ముద్దిడుచున్నారో ఆలాగున ఈగ్రంథమునందు యెన్ని నేరములున్నను, వాటిని యెంచక గొప్ప విద్వాంసుని ప్రార్థన ప్రాజ్ఞులైనవారలు దోషమును దీసివేసి గుణమున్నే ప్రధానముగా జేతురు. గాన నాయందు యెన్నిదప్పులున్నను దూషించక

ఈప్రబంధమును గౌరవింతురని భరతఖండ నివాసులగు భ్రాతలను గూర్చి ప్రార్థన జేయుచున్నాడు.

సంపూర్ణము.



నిర్ణయసింధౌతృతీయ పరిచ్ఛేదే శ్రాద్ధనిర్ణయః పేజీ. 344.

"శూద్రదృష్టాన్నగ్రాహ్యః పరాశరః"

శ్లో॥ తద్విష్ణోరితిమంత్రేణ గాయత్ర్యాచప్రయత్నతః।
ప్రోక్షయేదన్నజాతంతు శూద్రదృష్ట్యాదిశుద్ధయె॥

శూద్రుడన్నము చూచుటవలన కలిగిన పాపనివృత్తికొరకు తద్విష్ణోః పరమంపదం అనుమంత్రముచేతను గాయత్రీ మంత్రముచేతను అన్నమును ప్రోక్షించిన శుద్ధినొందును.

మద్యమాంసాది నిషేధః.

వృద్ధహారీతసంహితాయాం షష్ఠోధ్యాయః.

శ్లో॥ సురాయాః ప్రతిషేధస్తు ద్విజానాం సమవకీర్తితః।
విశిష్టస్యాపిశూద్రస్య పాతిత్యమనుర్బ్రవత్।

బ్రహ్మక్షత్రియ వైశ్యులకే సురాపానము నిషేధమని చెప్పుట కాదు శూద్రునకుకూడా నిషేధమే అనృతము, మద్యమాంసము, పరస్త్రీసంగమము, పరద్రవ్యాపహారణము, శూద్రునకుకూడా విశేషనరకప్రాప్తియని మనువు వచించియున్నాడు.

"కస్యపస్మృతిః" "కన్యావిక్రయప్రశంస"

శ్లో॥ శుల్కేన యేప్రయచ్ఛంతి స్వసుతాంలోభమోహితాః।
తేయాంతినరకేఘోరే యావదాభూతసంప్లవం।
గమనాగమనాద్యోగా దేవంశుల్కవిక్రియ్యతే।
యేవంజ్ఞాత్వాచయుక్తింతాం కన్యాంవిందేతసత్కులం॥
నస్యాద్దివేచపిత్రేచ దాసీస్యాదధసేవితా।
క్రయక్రీతాతుసాదాస నసాపత్నీవిక్రియ్యతే॥
అగ్నిష్టోమాతిరాత్రాణాం శతంశతగుణాకృతం।
ప్రాప్నోతిపుసషోదత్వా హిరాణ్యసంత్రేరలంకృతం॥

యస్తు సత్యేన ధర్మేణ పితాచాప్యయతే సుతాం ।
సుప్రీత్యలభతేస్థానం యథా దక్షః ప్రజాపతిః ।

యవ్వాడు లోభమోహముచే యుక్తుడై తనపుత్రికను క్రయముగకు విక్రయించుచున్నాడో, వాడు మహాప్రళయపరి యంతరము ఘోరమైన నరకమును పొందగలడు.

(నరకమగా)

సీ। కరుకుపగ్గములను కంఠమూలము గట్టికుయ్యోగ నీడ్తురెకొంతసేపు ।
జల్లునరక్తముల్ వెళ్ళంగ బల్లెల గొనరిగుమ్ము చుకొకకొంతిసేపు ।
కడకాలుబట్టి వెక్కసముగా నేలపై గూలవేయుచుకొకకొంతసేపు ।
మిట్టనెక్కించిబల్మిగనూకి పల్లాలకుప్పాడ ద్రోతురుకొంతసేపు ।
విద్యావికన్యకావిక్రయార్తుల । కంచలబిధాన చెందు మగ్రాగిపోపు
కాచిపోయు మనీసంబుకనలేక । కోయుచుందు రుకోడవండ్ల క్రూరమతుల ॥

ఈలాగు విక్రయించుటవలన గలిగినదోషము తెలుసుకొని కన్య సత్కులమందు బుట్టిన వరుణ్ణిపొందవలయును ఈలాగు విక్రయించిన కన్యకకు, యజ్ఞములయందు, శ్రాద్ధాదులయందు, అధికారము లేదు పురుషునిచే సేవింపబడు దానిగా జెప్పబడుచున్నది యిట్టివనిత దాసిగాని ధర్మపత్నియనబడదు, వివాహమంత్రముచె సంస్కరింపబడిన కన్యను యెవడు వరునికొరకు అర్పణజేయుచున్నాడో, అతడు నూరుమాసలు చేయబడిన అగ్నిష్టోమాది క్రతుఫలమును బొందుచున్నాడు తండ్రియైన యేపురుషుడు సత్యమైన ధర్మమార్గముచే వరునికర్పణజేయుచున్నాడో, ఆపురుషుడు దక్షప్రజాపతివలెను సర్వోత్తమమైన పుణ్యలోకమును పొందుచున్నాడు.

వాశిష్ఠధర్మశాస్త్రే తృతీయోధ్యాయః॥ స్మృతిః॥ అశ్రోత్రియాననువాకా, అనగ్నయః శూద్రధర్మేణభవన్తి, నాసౌబ్రాహ్మణోభవతి, మానవంచాత్రముదాహరన్తి ॥ యోనధీత్యద్విజో వేదమన్యత్ర కురుతే శ్రమం సజీవన్నేవశూద్రత్వ మాశుగచ్ఛతిసాన్వయః॥

బ్రహ్మనిష్ఠులుగాక అగ్నిహోత్రములులేక, వేదము జదువక నుంటున్నారో యట్టిబ్రాహ్మణులు శూద్రప్రాయులగుచున్నారు, యిందుకు మనువుచెప్పబడిన శ్లోకముదాహరించబడును, యేవిప్రుడు వేదమునుజదువక నితరవిద్యలయందు పరిశ్రమజేయునో వాడుబ్రతికియూ సవంశముతోగూడ శీఘ్రముగ శూద్రత్వమును జెందుచున్నాడు. నేను జూచినంతటిలో మద్దగిరి తాలూకా కసబాలోనుండు వేల్నాడు కొండావధాన్లువారున్ను మడకశిరాతాలూకా రేకులకుంట అనంతపురం లోనుండు ములికినాడు శేషాద్రిశాస్త్రిలవారు వకరున్నూ వేదమును జక్కగాజదివి యున్నవారలు.

"దేవీభాగవతేనవమస్కంధే అష్టమోధ్యాయః"

శ్లో॥ అన్నానాంనియమోనాస్తి యోనీనాంచవిశేషతః।
ఆశ్రమాణాంజ్ఞానానాంచసర్వే మేచ్ఛాఃకలాయుగే॥

ఇంక సర్వజనులు కలియుగమందు విశేషముగ అన్ననియమము యోనినియమము ఆశ్రమనియమము లేక మ్లేచ్ఛులగుచున్నారు.

(యిందుకు దృష్టాంతము) 1914 సంవత్సరమున చెన్నపట్టణమందు చాతుర్వర్ణములవారు 400 మంది మహాసభగాజేరి అందులో బ్రాహ్మణులు వైశ్యక్షత్రియ శూద్ర స్త్రీలను వివాహము జేసుకొనవచ్చుననియు క్షత్రియులు వైశ్యశూద్ర స్త్రీలను వివాహము జేసుకొనవచ్చుననియు వైశ్యులు శూద్రస్త్రీని వివాహము జేసుకొనవచ్చుననియు శూద్రుడు శూద్రస్త్రీని మాత్రము వివాహము జేసుకొనవలెనని

యు పెద్దమనుష్యులుచేరి మీటింగు చేసినారు, యిందుకు చాలామంది తృప్తిలేక యీసభను పునహాయేర్పాటు జేయబోవుచున్నారు.

ఆత్మలాభసుఖంయావత్తపోధ్యానమునీరితం।
శ్రుతిస్మృత్యాదికంధర్మం తద్విరుద్ధంనచాచరేత్ ॥

స్వలాభసౌఖ్యముకొరకు తపోధ్యానములు విషయములు వచింపబడినను (అందులో ఇచ్ఛానుసరణివచింప బడినవి) అయినను శ్రుతి స్మృత్యాది ప్రతిపాదిత ధర్మములనే చేయవలయును గాని తద్విరుద్ధ ధర్మముల నాచరింపగూడదు.

మావద్ద సరసముగా దొరకు ఔషధముల జాబితా.

మాత్రలు	రు.అ.పై.	భస్మములు.	రు.అ.పై.
జ్వరాంకుశం 30మా, గల సీసా 1కి.	0-8-0	శతపుటాభ్రకభస్మం తులం 1కి	5-0-0
జ్వరఘ్నీగరుడం ...	0-8-0	తామ్రభస్మం ...	15-0-0
మహాజ్వరాంకుశం ...	1-0-0	వంగభస్మం ...	3-0-0
ఆనందభైరవి ...	0-8-0	ప్రవాళభస్మం ...	8-0-0
సన్నిపాతభైరవి ...	0-8-0	పటికారభస్మం ...	1-0-0
చిత్తానందభైరవి ...	0-8-0	స్వర్ణభస్మం ...	30-0-0
రసానందభైరవి ...	0-8-0	రజితభస్మం ...	15-0-0
అర్ధనారీశ్వరం ...	1-0-0	త్రివంగభస్మం ...	8-0-0
కోడాసుడి ...	1-0-0	నాగభస్మం ...	8-0-0
గోరోజనమాత్రలు ...	1-0-0	మైలుతుత్తభస్మం ...	1-0-0
కస్తూరిమాత్రలు ...	1-0-0	రసభస్మం ...	10-0-0
రేలాదిమాత్రలు ...	0-8-0	గంధకభస్మం ...	5-0-0
హింగుళాదిమాత్రలు ...	0-8-0	శంఖభస్మం ...	3-0-0
రసకర్పూరమాత్రలు ...	0-8-0	మనశిలభస్మం ...	1-0-0
పుష్పమణిమాత్రలు ...	0-8-0	శిలాజిత్తుభస్మం ...	8-0-0
కాలాగ్నిరుద్రభైరవం ...	[illegible]-0-0	గరుడగంధకభస్మం ...	5-0-0
బ్రహ్మాస్త్రరసం ...	2-0-0	వెలిగారభస్మం ...	1-0-0
పాశుపతాస్త్రరసం ...	2-0-0	తుత్తునాగభస్మం ...	8-0-0
అగ్నికుమారకం ...	1-0-0	పంచలోహభస్మం ...	8-0-0
తాంబూలమాత్ర	0-4-0		

	రు.అ.పై.
కూలకుఠారభస్మం	. 5-0-0
మేహకుఠారభస్మం	. 5-0-0
సిందూరములు.	
తామ్రసిందూరం తులం 1కి	...15-0-0
రససిందూరం ...	...10-0-0
అన్నభేదిసిందూరం	... 3-0-0
ఇంగ్లీకశిందూరం	... 3-0-0
కుక్కుటాండశిందూరం	...10-0-0
స్వర్ణశిందూరం	...30-0-0
రసకర్పూరమాత్ర 6పలంశీసా 1కి.	1-0-0
శంఖద్రావకం 3 పలం సీసా 1కి	1-0-0
మరీచిద్రావకం ...	... 1-0-0
సోమద్రావకం	... 1-0-0
కల్లుప్పుద్రావకం	... 1-0-0
పెట్లుప్పుద్రావకం	... 1-0-0

	రు.అ.పై.
కర్పూరద్రావకం వీనినే కర్పూరాద్యరిష్టమందురు	... 1-0-0
పుష్పద్రావకం	... 2-0-0
లేహ్యములు	
మరీచిలేహ్యం శేరు 1కి	... 5-0-0
శొంఠిలేహ్యం ...	... 5-0-0
పిప్పల్యాదిలేహ్యం	... 5-0-0
ద్రాక్షాదిలేహ్యం	... 5-0-0
ఖర్జూరాదిలేహ్యం	... 5-0-0
మహాబిల్వాదిలేహ్యం	... 5-0-0
సౌభాగ్యశొంఠి	... 5-0-0
సమస్తమేహములకు లేహ్యం	... 8-0-0
చల్దిలేహ్యం	... 8-0-0
వీర్యవృద్ధికిలేహ్యం	...10-0-0
రతిసమయమందు వీర్యము నిల్పుటకు లేహ్యం	.12-0-0

స్త్రీలకురుతుకాల మెలసరి అంటుబడకుండుట పుండ్లుపొక్కులు మొదలగు చల్ది వ్యాధులకు యింకా సమస్తమైన రోగములకు మాత్రలు చూర్ణములు రసములు భస్మములు సిందూరములు ద్రావకములు పుష్పాలు నూనెలు లేహ్యములు మొదలగునవి మావద్ద సరసముగాదొరకును రోగి వయస్సు, స్త్రీ, లేక పురుషుడు, ఏకాతుల, పేరు, గ్రామం, పోష్టు విడిఅక్షరములతో వ్యాధియెన్ని దినములుగావుండినది, వ్యాధిగుణములు దెలుపుతూ ఇందుకై 4-లో 1 భాగము అడ్వాన్సుగా మొత్తము పంపవలసినది అట్లు పంపినమందులు పంపబడును పోష్టిఖర్చువారె భరించవలయును.

అర్డరుపంపి తెప్పించుకొన్న మందు వాపసుపంపిన వెనుకకు తీసుకోబడదు.

వలయువారు యీక్రిందివిలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ఇతర పుస్తకములు ఔషధములు వలయువారు అర్థణా బిళ్లను పంపిన మాకేట్లాగును పంపబడును.

ఫిడ్లు, తబలా, వైద్యం, జ్యోతిషము, హరికథ, యీవిద్యల నభ్యసించవలెనని యిచ్ఛయుండువారలు, మావద్దకువచ్చి నేర్చుకొనవచ్చును మాయింటియందు అన్నముపెట్టి ధర్మాముగా విద్య నేర్పించబడును వ్యాధిగ్రస్తులకు ధర్మార్థముగా వ్యాధిని గుణముచేసి పంప

దయూను తమతమ గ్రామములనుండి ఔషధములు తెప్పించుకొనువారికి మాత్రము దుడ్డు తీసుకొని పంపడమూనుగాని మావద్దనేవచ్చి కొన్నిరోజులు నిలిచి ఔషధములు తీసుకొనువారికి మాత్రము ధర్మార్థముగా చికిత్స చేయడమూను.

ఇట్లు,

పి. వెంకటాద్రిశాస్త్రి,

నేటీవుడాక్టర్,

మలుగూరు,

పోస్టు హిందూపూర్.



సర్వమంగళా.

47 పేజి శేషము. పతిని చూచినపుడే సంతోషించును. పతి చూచినప్పుడు తల వంచుకొనును. ఇవతలవతల చూచువ్యాజంబున పతినిచూచును. పతికాలంబునకుపాదద్వయముమములను వెల్లడిచేయును. ప్రయత్నపూర్వకముగ మదన సదనమును సిగ్గుచే మూసుకొనును, పతితో నాలింగనచుంబనాది సౌఖ్యములననుభవించును. పతితో యథార్థముగ మాటలాడుచుండును, పతికి శక్యములగు ద్రవ్యముల నేయడుగును, పతిస్వల్పముగనిచ్చినను మిక్కిలి సంతోషమునుపొందును, పతి పంపిన వస్తువుల నత్యాదరముతో గ్రహించును పతి ఆలింగనముచేసినప్పుడు అమృతమును పూసికొన్న ట్లెంచును, మగడు నిద్రించినపిదప తాను నిద్రించును, మగడు లేవకమునుపు తానులేచును, పిదప మగనిని తొడతాకినిద్ర లేపును, ఇట్లు చేయునది పతివ్రత యనబడును, కావున స్త్రీ లిట్టి గుణములుగలిగి పతుల యందను రాగముతో వర్తించవలయు.

సకృదపికులటాభి ర్నాగినీ భిక్షుకీభి స్నటవిటఘటితాభి స్సంస్పృ శే నైవనార్యా । సుచిరసుఖదమస్మై పథ్యమేవంసవేతి ప్రతిదినమపిభర్తుర్భోజనేచ్ఛాం ప్రసిద్ధ్యాత్ ।

వ్యభిచారి స్త్రీలతోడను, మంత్రవాదినులతోడను, బిచ్చపువాండ్రతోడను, నటవిటులతో జేరియుండు స్త్రీలతోడను సహవాస సంభాషణాదుల జేయుదగదు ప్రతిదినమును తనభర్తయొక్క అభిప్రాయమెరింగి సుచికర పదార్థముల వండవలయు.

క్వచిదపి నిభృతే వా ద్వారి నా నైవతిష్ఠే చ్చిరమథగిరమస్మై విప్రయాం ప్రయచ్ఛేత్ । సవిరళజనదేశే మంత్రయేన్నిష్కుటే నా పురుషమపిపతిశ్చేన్మంత్రపెత్తుంవినా వ ।

పతివ్రతయగు స్త్రీ, నిర్జన ప్రదేశమందుగాని తలవాకిటగాని యెక్కప్పుడైనను నిలువగూడదు, భర్తకిష్టముగాని మాటలనెప్పుడును బలుకగూడదు, జనములేనిచోటగాని ఇంటి పెరటి తోటలయందుగాని అన్య పురుషులతో సంభాషింపగూడదు, ఒక ఆలోచనలేనిది స్వపురుషునితోగూడ పలుమారు మాటలాడుట పలుమారు చూచుట కూడదు.

అనుమతిముపలభ్యాధీష్టి తాస్యత్రయాయాచ్ఛయసమనువిదధ్యాద్భర్తుసర్థానమగ్రే । గతపతిరయితేతుక్వాపి మాంగల్య మాత్రాణ్యుపచితగురువిప్రాధారయేన్మండనాని ॥

పతివ్రతయైన స్త్రీవివాహాయజ్ఞ గోష్ఠి దేవోత్సవాదుల కచ్చటికైనపోవలసినప్పుడు మగని యాజ్ఞనుపొంది వదినెలు మొదలగు పతిబాంధవులతో గూడినదై పోవలయు,

మగడు శయనించిన పిదప తానుశయనించి మగనికంటె ముందుగ తాను లేవవలయును, భర్తదేశాంతరమునకు బోయియున్నపుడు మాంగల్యముతప్ప తక్కిన యాభరణముల ధరించక గురువులు బ్రాహ్మణులు వీరియందు భక్తిగలిగియుండవలయు. 17 పేజీ శేషము.

చతుర్థేహ్ని తతస్స్నాత్వా శుక్లమాల్యాంబరాశుచిః । ఇచ్ఛంతీ భర్తృసదృశం పుత్రంపశ్యేత్పురఃపతిం ॥ పూర్వంపశ్యేద్యతుస్నాతాయాదృశం నరమంగనా । తాదృశంజన యేత్పుత్రం భర్తారందర్శయేదతః ॥

పిమ్మట నాలుగవ దినమున స్నానముచేసి తెల్లని వస్త్రములను పుష్పములను ధరించి శుచిర్భూతురాలై పతి సమానునకు పుత్రుని గోరుచున్నదై ముందుగ భర్తను చూడవలయు, ఏలననగా స్నానము చేసినతోడనే ముందుగ నెట్టి పురుషుని జూచునో వాని వంటి పుత్రుని కనును కాబట్టి ముందుగా పతినే చూచునది.

ఋతుస్షోడశనిశాః పూర్వాస్తిస్రశ్చనిందితాః । ఏకాదశీచ యుగ్మాసు స్యాత్పుత్రోన్యాసు కన్యకా ॥

స్త్రీలకు ఋతువయినది మొదలు ౧౬ దినములవరకు ఆర్తవము కనపడుచుండుట వలన నది ఋతుకాలమనబడును వానిలో మొదటి మూడుదినములు. ఏకాదశి ఇవి నిందితములు, సరిదినముల యందు గూడిన పుత్రుడును బేసి దినములయందు గూడిన కన్యకయు జనించును.

ఊనద్వాదశవర్షాయాం మప్రాప్తః పంచవింశతిం । యద్యాధత్తే పుమాన్గర్భంకుక్షిస్థస్సవిపద్యతే ॥ జాతోవాసచిరంజీవేజ్జీవేద్వాదుర్బలేంద్రియః॥తస్మాదత్యంతబాలాయాంగర్భాధానంనకారయేత్ ।

౧౨ ఏండ్లకు లోబడిన స్త్రీయందు ౨౫ సంవత్సరములకులోబడిన పురుషుడు గర్భాధానముచేసిన యాగర్భము కుక్షియందే అపదపొంది స్రవించును, ఒకవేళ గర్భము నిలిచి శిశువు జనించినను బహుకాలము జీవించదు, జీవించినను ఇంద్రియపటుత్వ శేషుండును, కావున మిక్కిలి బాల్యముగల స్త్రీయందు గర్భాధానము చేయగూడదు.

సాంత్వయిత్వా తతోన్యోన్యం సంవిశేతాం ముదాన్వితౌ । ఉత్తానాతన్నారోపి తిష్ఠేదంగైస్ససంస్థితైః । తథాహి బీజంగృహ్ణాతి దోషైస్సస్థానమాస్థితైః ॥

స్త్రీ పురుషులు లోకరిఒకరు ప్రియవాక్యములచే నూరడించుకొని సంతోషయుక్తులై పరుండవలయు స్త్రీ భర్తయందే మనస్సుగలదై బాగుగ నుంచబడిన

గలదై వెల్లికిల బరుండవలయును, అట్లగుటచే స్వస్థాన స్థితవాతాదిదోషములచే బీజమును గ్రహించును కావున స్త్రీ రతి కాలమునందు కామాతిరేకముచేనుపరతి మొదలగు క్రీడా భేదములతోను పురుషాయిత బంధములతోను రమించుట సత్సంతానము గోరువారికి దగదు.

యోభార్యాయాం ఋతౌ మోహాదంగనేవ ప్రవర్తతే తతః స్త్రీ
చేష్టితాకారో జాయతే షండ సంజ్ఞికః ॥ ఋతౌ పురుషవద్యాపి ప్రవర్తేతాం
గనాయది । తత్రకన్యాయదిభవేత్ సాభవేన్నరచేష్టితా ॥

పురుషుడు తనభార్యయందు ఋతుకాలమున మోహావిష్టుడై యుపరతియొనర్చిన స్త్రీయొక్క చేష్టలు ఆకారముగల వీర్యరహితుడగు పుత్రుడుకలుగును, వీడు షండుడన బడును స్త్రీ తనపురుషునితో ఋతుకాలమందు నుపరతిని సల్పుటచే కన్యకజనించిన పురుషచేష్టలు కలిగియుండును, అనగా పురుషునివలె స్వతంత్రముగ వ్యవహరించునది యు కామకాంతినొందక చర్మమయలింగ ధారిణులగు స్త్రీలతో సంభోగముచేయునది యు ననియెరుంగవలయు, ఇందుకు నిదర్శనముగా జ్యోతిశ్శాస్త్రమునందు జన్మకాలగ్రహ సంప్రాప్తినిబట్టి స్త్రీలకిట్టి స్వభావము గలుగునని చెప్పబడియున్నది ॥ శ్లో॥ శుక్రాసితా యది పరస్పరభాగసంస్థౌ శుక్రేచ దృష్టిపథగా వుదయే ఘటాంశః । స్త్రీణామతీవ మదనాగ్ని మథప్రవృద్ధి స్త్రీభిస్సమంచ పురుషాకృతి భీరమేచ్చ ॥

స్త్రీ పురుషులు కలసినప్పుడు ముందుగా పురుషుడు శుక్రమునువిడచిన కూరుడును బలవంతుడను ధైర్యవంతుడునగు కొమరుడుగలుగును, ముందుగా స్త్రీ ఆర్తవముతో విడచిన రూపవతియగు కొమార్తెయొకలుగును, కావుననే కొన్ని పురుషగర్భములు తల్లిపోలిక గలవిగను కొన్ని స్త్రీగర్భములు తండ్రిపోలిక గలవిగనుండును.

బాలుని బెదరించినను అకస్మాత్తుగ నిద్రలేపినను భయపడును ఉటాలున లేవనెత్తినను మీదికెగరవేసినను శిశువునకు వాతాది దోషములుచేయును కూర్చుంపబెట్టినయెడల మరుగుజ్జుతనముకలుగును కావున నిట్టిపనులను బాలునిమేలు గోరువారు చేయకూడదు,

ప్రసవించిన స్త్రీకి చనుబాలు కొరత అయినయెడల రోగములేనిది మసలితనము బాల్యము లేక మధ్య యవ్వనముగలది మిక్కిలి పొడుగు పొట్టి లావు సన్నముగాక సమానముగనుండునది మంచిగుణములుగలది ఆశలేనిది బిడ్డలుకలది ప్రేలాడు పెదవులులేనిది ప్రేలాడక పూర్ధ్వగతములుగాక సమానముగ నుండెడి చన్నులుగలది వికృతాంగములు వ్యసనములేనిది ప్రేమకలదియునగు, దాదిని బాలుని ఆరోగ్యముకొరకు యేర్పరచవలయు, అదాది ఊర్ధ్వస్తని అయినయెడల బాలునిముఖమునకు వక్రతకలుగును ప్రేలాడు కుచములు

అయినయెడల బిడ్డయొక్క ముక్కు మొగము కప్పబడి శ్వాసనిరోధముకలిగి తన్మూలము గ శిశు ప్రాణాపాయమునకు హేతువగును గాన సమానస్త్రీతో శిశువునకు పాలు యిప్పింపవలయు.

శిశువునకు ఏయంగమునందు బాధయుండునో ఆయంగమును మాటిమాటికి తాకుచు యితరులాయంగమును దాకిన నేడ్చును శిరమునందు రోగము కలిగినయడల కన్నులు మూసుకొనును తలవంచుకొనును పొత్తికడుపునందు గలిగిన మూత్రమురాక బాధకలుగును మరియు దప్పిమూర్ఛకలుగును లోకడుపునందు బాధకలిగినయెడల మలమూత్రములు రాకుండును దేహకాంతిచెడును వాంతి కడుపుపొంగు పేగులు అరచుటయు కలుగును, విశేషముగ నేడ్చుచుండిన శరీరమంతట బాధయని తెలుసుకొనునది.

నేను చెప్పియుండు విషయములన్నియు స్త్రీలు, పురుషులు, గమనించి ప్రవర్తించవలెను అట్లు ప్రవర్తించిన యిహపరసాధకంబగుననుటకు యింతమాత్రము సందియంబులేదు.

మంగళమహా శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీంకేయును

సంపూర్ణము.

